# ఆధ్యాత్మిక అభివృద్ధి
# మరియు
# శిష్యరికము

## ఆధ్యాత్మికముగా ఎదుగుట ఎట్లు ?
## మరియు ఇతరుల ఎదుగుటకు ఎలా
## సహాయము చేయగలము ?

మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి, 2 పేతురు 3:18.

కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి : తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు.........................మత్త 28:19

**– రెవ. డా. జెర్రీ స్మోయర్**

**అనువాదం**

**డా॥ రెవ. ప్రసన్న కుమార్ పసుల**

**ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము**
**రెవ. డా॥ జెర్రీ స్కోయర్**
అనువాదం : రెవ. ప్రసన్న కుమార్ పసుల

ముద్రణ :
స్ఫూర్తి డిజిటల్స్ గ్రాఫిక్స్
హైదరాబాద్, ఇండియా.

ప్రతులకు సంప్రదించవలసిన చిరునామా :

**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**

**ఇ.నెం. 8-3-293/129, రోడ్డు నెం. 14, వెంకటేశ్వర నగర్,**
**బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034.**
**ఫోన్ : 9866543468**

# విషయసూచిక

ముందు మాట

పీఠిక

ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము

పరిచయము

| | | |
|---|---|---|
| 1. | ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము అనగానేమి ? | 11 |
| 2. | మనము ఎదిగి ఇతరులు ఎదుగుటకు సహాయం చేయుట ఎట్లు ? | 13 |
| 3. | నూతన జీవితం ఆరంభమాయెను (నేనెలా క్రైస్తవుడను కాగలను?) | 22 |
| 4. | నూతన జీవితపు గురుతులు (నేను క్రైస్తవుడననుటకు నిశ్చయత ఏమి?) | 30 |
| 5. | భుజించుటకు నేర్చుకొనుట (ఎక్కడ నేను ఆధ్యాత్మిక పోషణను పొందుకోగలను?) | 36 |
| 6. | మాటలాడుట నేర్చుకొనుట (దేవునితో నేనెలా సంభాషించగలను?) | 43 |
| 7. | నడుచుటకు నేర్చుకొనుట (జీవితములో క్రైస్తవుడనుగా ముందుకు సాగుటకై నేనెలా (నేర్చుకోగలను?) | 51 |
| 8. | తొట్రిల్లకుండా నడుచుట (జీవితములో నేను పడిపోకుండా నడుచుట ఎట్లు?) | 60 |
| 9. | శుద్ధి మరియు క్రమశిక్షణ (నేను పాపము చేసినపుడు ఏమి జరుగును?) | 70 |

10. గాయాల కాపాడుకొనుట 78
(సాతాను దాడుల నుండి నన్ను నేను కాపాడుకొనుట ఎట్లు?)
11. తండ్రితో సమయం గుడుపుట
నేను దేవున్ని బాగుగా తెలుసుకొనుట ఎట్లు?) 95
12. దేవుని నడిపిపును వెంబడించుట
(దేవుడు నన్నేమి చేయవలెనని కోరుతున్నాడో
తెలుసుకొనుట ఎట్లు ?) 99
13. కుటుంబము నందు నీ వంతు బాధ్యతను నిర్వర్తించుట
(కుటుంబములో ఇతరులకు నేనెలా సహాయం చేయగలను?) 107
14. నీ ఉమ్మడి కుటుంబమును తెలుసుకొన ప్రయత్నించుట
(నా సంఘము విశ్వసించునది మరియు అభ్యసించునది ఏమి?) 127
15. ఇతరులకు నూతన జీవితమును తెచ్చుట
(ఇతరులు రక్షణను అర్ధము చేసుకొనుటకు నేనెలా సహాయము 131
చేయగలను?)
16. ఆధ్యాత్మిక సంరక్షణ 134
(రక్షణానంతరము ఇతరులు ఎదుగుటకై నేనెలా సహాయము
చేయగలను?)

ముగింపు 136

# ముందుమాట



ప్రియ చదువరీ, క్రీస్తునందలి మన జీవితాలలో ఎల్లపుడు నేర్చుకొనుచు ఎదుగుట ఎంతో మంచిది. రెవ. డా. స్మోయర్ గారు 'ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికమను' అంశమును గూర్చి ఈ పుస్తకమందు ఎంతో స్పష్టంగా వివరముగా వ్రాసారు. ఒక విశ్వాసి ఆధ్యాత్మికముగా ఎదిగి ఇతరులను ఎలా యేసు శిష్యులనుగా చేయగలడో నేర్చుకొనే ఉద్ధేశముతో ఈ పుస్తకము వ్రాయబడినది.

మనము పిసిపిల్లలమై యుండక (ఎఫె 4:14) యేసువలె ఎదుగుట మన యెడల దేవుని చిత్తమైయున్నది. మనము ఆధ్యాత్మికముగా ఎదుగుటయే గాక నూతన క్రైస్తవులు కూడా శిష్యులుగా ఎదిగి వారి విశ్వాసమందు పరిణతి చెందుటకు సహాయము చేయవలెనని ఆజ్ఞాపించబడ్డాము. యేసు అపొస్తలులను ఆజ్ఞాపించాడు (మత్త 28:18-20). ఆది సంఘము దీనిని జరిగించినది గనుక మనమును తప్పక జరిగించాలి.

గనుక మీరందరూ ఈ పుస్తకము చదివి ఆధ్యాత్మకముగా ఎదిగి ఇతరులను యేసుక్రీస్తునకు శిష్యులుగా ఎదుగునట్లు సహాయం చేయగలరని మనవి.

ప్రభువు మిమ్మును దీవించును గాక!

రెవ. పి. కరుణాకర్ మోజెస్
సంఘ కాపరి, బేతేలు ప్రార్థనా సహవాసం,
బంజారాహిల్స్, హైదరాబాదు.

# పీఠిక



సత్యవాక్యమును, అనగా రక్షణ సువార్తను విని, క్రీస్తు యేసునందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడిన వారందరు ఇకపై ఏలాగు నడుచుకొని దేవుని సంతోషపరచగలరో నేర్చుకొనవలసినవారైయున్నారు. అందుకుగాను రెవ. డా. జెర్రీ స్కోమియర్ గారు రచించిన ఈ పుస్తకము, "ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము" ఎంతగానో దోహదపడుతుంది. క్రైస్తవ విశ్వాస జీవితమునందు ఒకడు ఎదిగి ప్రభువుతో నడుచుచుండగా ఇతరులను కూడా ఇట్టి విశ్వాసమందు సుశిక్షుతులనుగా చేయుట కొరకు ఈ పుస్తకము మన చేతిలో ఒక పనిముట్టుగా ఉండగలదు. ఒకడు ప్రభువైన యేసుతో కలిగియున్న సంబంధములో దినదినము మరింత ఎక్కువగా పరిణతి చెందే క్రమమునే రెవ. డా. జెర్రీ స్కోమియర్ గారు ఆధ్యాత్మిక అభివృద్ధి అని పిలుస్తున్నారు. మనమందరము క్రీస్తుయేసువలె జీవించుటయే దీని గురి. యేసుక్రీస్తు యొక్కజీవన విధానం మరియు బోధనలను అనుసరిస్తూ ఆయనను వెంబడించినపుడే మనము ఆయనకు శిష్యులమై యుందుము. ఇది జీవితాంతపు ప్రక్రియ. దీనికి ఒకడు విశ్వాస సంబంధమైన సుబోధలో అనగా లేఖన సత్యాలయందు నాటబడినవాడై యున్నపుడే శిష్యుడిగా ఫలించగలడు. ప్రభువైన యేసు సహితము ఇలా అన్నాడు, "సిద్ధుడైన ప్రతివాడును తన బోధకుని వలె ఉండును" (లూకా 6:40). గనుక విశ్వాసులందరు అంతకంతకు ఎదిగి యేసుక్రీస్తునకు శిష్యులనుగా తీర్చబడవలెననిన ఒకడు ఈ పుస్తకములో వ్రాయబడిన పాఠాలను చదువుట


ఎంతైనా అవసరమని నేను తలస్తున్నాను.
డా॥ స్కోయర్ గారు ఈ పుస్తకమందు శిష్యరికమునకు కావలసిన మౌళిక పాఠాలను వ్రాసారు. ఆయన అనుభవజ్ఞులై కేవలం తరగతి గదిలోని పాఠాల రూపముననే గాక ఈ పుస్తకాన్ని చదువు ప్రతి ఒక్కరు తను ప్రభువైనా యేసుక్రీస్తునందు శిష్యుడుగా ఎదుగుతున్నాడనుటకు కనబడు సూచనల ద్వారా తన పిలుపును రూఢీపరచుకొనుటకు ఎన్నో ఆచరణీయమైన సంగతులను వివరించాడు.

ఇంకా మన ఆధ్యాత్మిక పోరాటములో అపవాదితో చేయుచున్న యుద్ధమందు విజయాన్ని ఎలా పొందుకోగలమో, సంఘమందు సభ్యులమై పరిశుద్ధులకు సేవచేయుటకై ఒకడు తన ఆత్మవరములను ఏలా వాడగలడోయను పలు భిన్నాభిప్రాయాలను వాక్యపు వెలుగులో ఆయన తేటపరుస్తూ, వేదాంత సత్యాలను బోధించారు.

రెవ. డా. జెర్రీ స్కోయర్ గారు రచించిన ఈ పుస్తకము తెలుగు ప్రజలందరు ప్రభువైన యేసుక్రీస్తు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి చెందుతుండగా ఆయనకు శిష్యులై ఫలించునట్లు తీర్చిదిద్ది, ఇతరులను కూడా యేసునకు శిష్యులనుగా ఎలా చేయగలరో నేర్పించగలదని నేను ప్రగాఢంగా నమ్ముతున్నాను.

**రెవ. ప్రసన్నకుమార్ పసుల**
**రహబత్ బైబిల్ చర్చ్,**
**హైదరాబాదు**

## ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము



60 సంవత్సరముల క్రితం నేను క్రైస్తవుడనై నాటి నుండి ఆత్మీయముగా ఎదుగుటకై ఎంతో ఆశ కలిగియున్నాను. నా వ్యక్తిగత అధ్యయనము ద్వారా మరియు బైబిల్ కళాశాలలో బైబిల్‌ను గూర్చి నేను ఎంతో నేర్చుకున్నాను. అయిననూ, కేవలం నా తలలోని ప్రశ్నలకు జవాబులను వెదుకవలెననిగాక వాటిని నా జీవితమునకు అన్వయించుకొనుటకు కోరితిని. నేను ఎక్కువగా యేసువలె నుండుటకు కోరితిని. పౌలు వలె నేనునూ యేసును గూర్చియే కాకుండా యేసును యెరుగుటకే కోరితిని (ఫిలి 3:10-11). వ్యక్తిగతంగా యేసును మరియెక్కువగా, సన్నిహితంగా ఎరుగుటకే నేను కోరితిని. అది నేటికి నా జీవితంలో ప్రథమ గురి. ఇతరులు కూడా ఇలాగే ఎదుగవలెనని ఆశిస్తున్నాను.

భర్తగా, తండ్రిగా మరియు కాపరిగా ఇతరుల అభివృద్ధికై పాటుపడుటకు నాకు ఒక అవకాశము దొరికినది. కొన్నిసార్లు దీనిని ఒక బృందమునకు బోధించుట వలన, మరి కొన్ని సార్లు ఒకరితో ఒకరుగా హెచ్చరించుట (పరామర్శించుట) వలన మరియు వారికి మాదిరిగా ఉండుట వలన చేసితిని.

ఆధ్యాత్మికముగా ఎదుగుట యెట్లో మరియు ఇతరులును ఎదుగునట్లు సహాయం చేయుట ఎట్లో ఈ పుస్తకమునందు వ్రాయుట నా ధన్యతగా భావిస్తున్నాను. క్రైస్తవ విశ్వాస జీవితమునందు మీరు ఎదుగుతున్న తరుణంలో మరియు ప్రభువుతో నడుచునట్లు ఇతరులను కూడా సుశిక్షుతులనుగా చేయుటకు ఇది మీకు సహాయం చేయగలదని ఆశిస్తున్నాను.

రెవ.డా. జెర్రీ స్మోయర్

## పరిచయము

ఆక్వేరియం కొరకై పరదేశి చేపలను పట్టవలెనని సముద్రములోనకి దుమికిన ఒక యౌవనస్తుని గూర్చి నేను చాలా కాలం క్రితం చదివాను. ప్రసిద్ధమైన ఆక్వేరియం చేపలలో సొరచేప ఒకటని ఆయన చెప్పాడు. సొరచేప పిల్లనొకటిని పట్టి నిర్భందించినచో, ఆక్వేరియంలో పట్టగల పరిమాణంలోనే చిన్నగా ఉండి దానిలో ఈదుతూ ఉంటుందని ఆయన వివరించాడు. ఆరు అంగుళాల పొడవులోనే సొరచేప పరిణతి చెందినదిగా ఉండును. కాని వాటిని సముద్రములో వదలినచో, ఎనిమిదడుగుల సాధారణ పొడవునకు అవి పెరుగుతాయి.

కొంతమంది క్రైస్తవులకు ఈలాగే జరుగుతుంది. పరిణతి చెందిన క్రైస్తవులుగా వారు ఎన్నటికిని ఎదుగలేకున్నారు. పసిపిల్లలు చూడచక్కని వారైనా వారు ఎదగనిచో ఏదో లోపముందని అర్థం. గనుక క్రైస్తవులు వారి విశ్వాసమందు ఆధ్యాత్మికముగా ఎదుగవలెను. దురద ృష్టవశాత్తు రక్షణ నిమిత్తమై క్రీస్తు యొద్దకు వచ్చి నిత్యత్వాన్ని పరలోకమందు గడుపగలవారైననూ, ఈ జీవితమందు మాత్రం ఆధ్యాత్మికంగా ఎదుగలేకున్నారు. పౌలు దినాల్లోను ఇది వాస్తవ విషయం (1 కొరి 3:1, హెబ్రీ 5:12).

మనము అంతకంతకు యేసు వలె ఎదుగుటయే దేవుని చిత్తమైయున్నది. (హెబ్రీ 5:11, 6:1, 2 పేతు 3:18) వాస్తవానికి ఆయన దీనిని ఆజ్ఞాపించాడు (1 పేతు 2:2, 2 పేతు 3:18). పలువిధాలైన పాపములయందు పడిపోయే ప్రమాదమున్నందున మనము ఆధ్యాత్మికముగా పసిపిల్లలమై యుండకూడదని 'హెచ్చరించబడ్డాము (ఎఫె 4:14).

మనము ఆధ్యాత్మికముగా ఎదుగుట మాత్రమేగాక, ఇతరులును ఎదుగునట్లు సహాయం చేయవలెనని ఆజ్ఞాపించబడ్డాము. కాపరులు, నాయకులు, నిజానికి క్రైస్తవులందరు నూతన క్రైస్తవులను విశ్వాసంలో పరిణతి చెందునట్లు వారిని శిష్యులనుగా చేయవలెను. యేసు ఇలా చేయవలెననిఆ జ్ఞాపించాడు( మత్త2 8:19-20).ఆ దిస ంఘము అట్లు చేసెను (2 తిమో 2:2) గనుక మనము చేయవలసియున్నది.

ఈ పుస్తకం యొక్క ఉద్దేశ్యము రెండు విధాలుగా నున్నది: మొదటిగా, దీనిని చదువువారందరు ఆధ్యాత్మికముగా ఎదుగునట్లు సహాయం చేయుట రెండవదిగా, ఇతరులును ఎదుగుటకై సహాయం చేయుట ఎట్లో తెలుసుకొనుట. ఇలా రెండు విధాలుగా ఈ పుస్తకం సహాయం చేయగలదని ఆశిస్తున్నాను.

## 1. ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు శిష్యరికము అనగా నేమి ?

**ఎ. ఆధ్యాత్మిక అభివృద్ధి అనగా నేమి ?**

ఒకడు యేసుతో కలిగియున్న సంబంధములో దినదినము మరింత ఎక్కువగా పరిణతి చెందే క్రమమునే ఆధ్యాత్మిక అభివ ృద్ధి అందురు. నీ బుద్ధియందు ఎక్కువ జ్ఞానం కలిగియుండుటయే కాదు, దానిని నీ అనుదిన జీవితమునకు అన్వయించుకొనుట. అది దేవుని వాక్యమును యెరిగియుండుట వలన ప్రారంభమగును. ప్రార్థించి దేవునికి విధేయత చూపగల జీవితమును కభిగియుండుట ఎట్లు మరియు మన విశ్వాసమునుఇ తరులతోప ంచుకొనుటలోగ లద్ర పాముఖ్యత.అ యితే వీటిని తెలుసుకొనుటలోనే అది ముగించబడదు. ప్రతి దినము వాటిని అభ్యసించుట ఎట్లో తెలుసుకొనుటయే దాని అర్ధము.

క్రీస్తుయేసు వలె అంతకంతకు ఎదుగుటయే ఆధ్యాత్మిక అభివ ృద్ధికి చక్కని సారాంశమని తోచుచున్నది. ఆధ్యాత్మికముగా ఎదుగుచున్న వాడెవడైనా అంతకంతకు క్రీస్తువలె ఆలోచించుచూ జీవించును (1 కొరి 11:1). ఇది జీవితాంతము కొనసాగు ప్రక్రియ. ఒకడు క్రీస్తునందు విశ్వాసముంచిన క్షణం నుండి ప్రారంభమై ఈ జీవిత అంతమందు క్రీస్తు సన్నిధి చేరువరకు కొనసాగును.

**బి. శిష్యరికము అనగా నేమి?**

ఒకనాడు యేసు గలిలయ సముద్రపు ఒడ్డున నడుచుచుండెను. జాలరులైన పేతురు మరియు ఆంద్రెయలను చూచి తన్ను వెంబడించుమని వారిని

ఆహ్వానించెను. తన్ను వెంబడించినచో వారిని మనుష్యుల పట్టే జాలరులనుగా చేతునని ఆయన వాగ్ధానం చేసెను (మార్కు 1:16–18). ప్రాణమున్న చేపలను పట్టి చంపుటలో వారి జీవితములను వెచ్చించిరి. అయితే పాపము నందు చచ్చిన దానిని (మనుష్యులు) బ్రతికించుటకై అట్టి జీవితాన్ని వదిలి ఆయనను వెంబడించుమని సవాలు చేసెను. తరువాత ఆయన మత్తయిని కనుగొని ఆయనను వెంబడించవలెనని సవాలు చేసి జీవితంలో ఒక మార్పు చోటుచేసుకొనునట్లు తనని కూడా పిలిచెను (మార్కు 2:13–14). వారి జీవితాలు పూర్తిగా మార్చబడి, యేసునకు శిష్యులై ఆయన అనుచరులని పిలువబడిరి.

అహం కేంద్రీకృతముగానున్న మన జీవితాలను వదలి మన మాటలలోను క్రియలలోను ఆయనను వెంబడించవలెనని యేసు మనలను పిలుస్తు న్నాడు. రక్షణకు పైగా ఎదిగి అనుదిన జీవితంలో ఆయన కొరకు జీవించువారు ఆయనకు కావలెను. ఆయన మనలను తనకు శిష్యులనుగా పిలుస్తున్నాడు. మరొకరి నుండి నేర్చుకొనువాదే శిష్యుడనబడును. అట్టివారు తమ ఆలోచనలను మరియు క్రియలను యేసునకు తగినవిగా మార్చుకుంటారు. ఆ వ్యక్తి తన ఆలోచనలు, మాటలు మరియు క్రియలలోను అంతకంతకు యేసువలె నుండుటయే గురిగా జీవిస్తాడు. ఆధ్యాత్మికఅ భివృద్ధి,లేదాశి ష్యరికముజీ వితాంతపు ప్రక్రియ.దేవుని కృపయందు ఎదుగవలెనని మనము ఆజ్ఞాపించబడ్డాము (2 పేతు 3:18). ఈ జీవితమందు మనము ఎన్నటికిని పరిపూర్ణతను పొందలేము గాని మనము బ్రతికున్నంతకాలం ఎదుగుట మరియు పరిణతి చెందుటయే మన గురి.

# 2. మనము ఎదిగి ఇతరులు ఎదుగుటకు సహాయం చేయుట ఎట్లు ?

## ఎ. ఆధ్యాత్మికముగా ఎదుగుట ఎట్లు?

అధ్యాత్మికముగా జీవించుచున్నవారే ఆధ్యాత్మికముగా ఎదుగగలరు (1 యోహా 5:11-12, రోమా 6:7). నూతన జీవితమునకై తిరిగి జన్మించకుండా విశ్వాసములో ఎదుగలేము. రక్షణ నిమిత్తమై యేసువైపు తిరిగినపుడు, పరిశుద్ధాత్ముడు మనయందు వసియించగా నూతన జీవితం ఆరంభమై (2కొరి 5:17), క్రమముగా ఆధ్యాత్మిక ఎదుగుదల చోటుచేసుకొనును. మనము ఆయన నడిపింపునకు ఈడ్వబడి (ఎఫె 5:18) ఆయనకు విధేయులమై బ్రతికిన యెదల మనము యేసువలెనుండుటకు ఎదుగుదుము (గలతి 5:16-18, 24-26). మన ఆలోచన, మాట మరియు క్రియలయందు పరిశుద్ధాత్మ నడిపింపునకై విశ్వాసము ద్వారా ఆయనపై ఆనుకొని బ్రతుకవలెను (రోమా 6:11-14). పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు శక్తియే మనము ఆధ్యాత్మికముగా ఎదుగుటకు బలము ప్రసాదించును (2 పేతు 1:3, ఎఫె 3:20). మనము ఆయన శక్తిపై ఆనుకొని ఆయన బోధనలు అనుసరించిన యెడల, ఎంతో పరిణతిని పొందగలము.

మన అహం మరియు పాపము క్షీణించి ఆధ్మాత్మికముగా ఎదుగవలెననిన దేవుని వాక్య జ్ఞానములో అంతకంతకు ఎదుగవలసియున్నది (2 పేతు 1:5-8.) దీని అర్థం విశ్వాసములో బలపడి దేవునియందు నమ్మకముంచుట.

ఆధ్మాత్మికముగా అందరు ఎదుగుటకై ఏకైక మార్గమంటు ఏమీలేదు. ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు వేరైనవారుగా వేరు వేరు మార్గముల ద్వారా, వేరు వేరు స్థాయిలో ఎదుగుతారు. కొందరు త్వరగా మరికొందరు ఆలస్యంగా ఎదుగుతారు.

ఆధ్యాత్మికముగా ఎదుగుటకై నిన్ను హెచ్చరిస్తూ లేదా పరామర్శిస్తూ మరియు నీకు మార్గము చూపుటకై ఎక్కువ పరిణతి చెందిన ఒక వృద్ధ క్రైస్తవుని కనుగొనుట మంచిది (1 కొరి 11:1). స్థానిక సంఘములో సభ్యుడవై( 14అ ధ్యా)వ ురియుఆ త్మవరములనుఅ భ్యసించుట( 13 అధ్యా) చాలా ముఖ్యం (ఎఫె 4:11-16.

ఆధ్యాత్మికమైన ఎదుగుదల శరీరక ఎదుగుదలను పోలియున్నది. ఈ రెండును శిశుదశ నుండే ప్రారంభమై ఎదుగుటకు బలమైన పోషక ఆహారం అవసరమైనయున్నది. క్రైస్తవుడు ఆధ్యాత్మికముగా ఆరోగ్యవంతుడై ఎదుగుటకు దేవుని వాక్యం కావలసినంత పోషణని చ్చును. పసిపిల్లలు ముచ్చటించుటకై మాటలాడ నేర్చుకొందురు. అలాగే ప్రార్థనలో దేవునితో సంబంధము కలిగియుండుట వలన మనము విశ్వాసమందు ఎదుగుదుము. క్రైస్తవ జీవితములో త్రొట్టిల్లకుండా నడుచుటకై ఎంతో అభ్యాసమును మరియు ఎంతో సమయమును వెచ్చించుట వలన సాధ్యమగును. అలాగే పాపముపై విజయానికి కూడా ఎంతో సమయము సమర్పణ అవసరమైయున్నది. వీటిలోని సమాంతర పోలిక మరలా మరల ప్రస్తావించబడి పుస్తమంతటిలో ఈ అంశము అభివృద్ధి చేయబడినది.

క్రైస్తవుడిగా ఎదుగుట చాలా ముఖ్యమే గాని అది అంత సులువైనది మాత్రం కాదు. ఎల్లప్పుడు ఒక గొప్ప ఎదుగుదల ఒక గొప్ప శ్రమనుండి వచ్చు ఫలితమే. ఒత్తిడికి తాలుకొని ఎంతో శ్రమ మరియు ప్రయాసతో ఏలాగు శరీరక బలము కూడబెట్టబడునో అలాగే జీవితములోని శ్రమలగుండా ఆధ్యాత్మిక బలము వృద్ధిచెందుతుంది (యాకో 1:2-4). కాబట్టి, ఆయనతో నడుచుటలో ఎంతో స్థిరులమై యుండవలెనని దేవుడు మనలను ప్రోత్సహిస్తున్నాడు (2 థెస్స 3:13, గల 6:9). మన ఆలోచనలు, మాట మరియు క్రియల యందు ఎంతగా క్రీస్తును పోలియుండుటకు ప్రయాసపడుదుమో అంతగా ఆయన మన ఆశను నెరవేర్చి నెమ్మదిగా ఎదుగుటకు సహాయము నిశ్చయమనే తన వాగ్ధానము మనకున్నది (ఫిలి 1:6).

**ఐ. ఇతరులను శిష్యులనుగా చేయుట ఎట్లు**

ప్రతి క్రైస్తవుడు ఎదుగుటయే గాక ఇతరులు ఎదుగుటకు మనము సహాయం చేయవలెనని ఆజ్ఞాపించబడ్డాము. ఇది విశ్వాసులందరి, విశేషముగా కాపరులు సురియు నాయకుల కర్తవ్యం (1 కొరి 11:1). క్రీస్తు మన మాదిరి. పాపము వీషయమై పశ్చాత్తాపపడి ఆయనను అంగీకరించుట వలన కృపవలనైన తన ఉచిత రక్షణకు పాత్రులగునట్లు యేసు మనలను పిలిచెను. ఆయన పిలుపుకు స్పందించి తన్ను వెంబడించువారిని తనకు శిష్యులుగానుండవలెనని ఆయన సవాలు చేసాడు (మార్కు 1:17, 2:14). తమ కొరకైన వారి స్వంత ప్రణాళికలను వదలి ఆయనకు అన్నిటిలో ప్రథమ స్థానమిచ్చి తన్ను సేవిస్తూ ఆయన కొరకు జీవించవలెనని కోరెను. కొందరు తమ వృత్తియందే వారి

జీవనోపాధిని వెంబడించారు, మరికొందరు ఆయనను సేవించుటలో ఎక్కువ సమయము గడుపవలెనని అన్నిటిని వదలివేసారు. ఎక్కువ నేర్చుకొనుట వలన ఆధ్యాత్మికంగా ఎదుగగలమని తలంచిన వారిలో నుండి కొందరిని, పిదప ఆయన పండ్రెండు మందితో కూడిన తన అంతర్గత సన్నిహితుల బృందముగా ఏర్పరచుకొనెను. అయితే వారు రక్షణ యొద్దనే నిలిచిపోయేటట్లు గాక విశ్వాసమందు దినదినము ఎదిగి యేసు కొరకు జీవించునట్లు ఆయన వారిని సవాలు చేసెను. (2 పేతు 3:18).

దేవుని వాక్యమును బోధించి దానిని వారి జీవితాలకు ఎలా అన్వయించుకొనవలెనో ఆయన వారికి నేర్పించెను. వారి స్వచిత్తమునుగాక దేవుని చిత్తమును తెలుసుకొని దానిని జరిగించుట ఎంత ప్రాముఖ్యమో ఆయన వారికి చూపించెను. ఆయన వారికి మాట ద్వారాను మాదిరి (ప్రదర్శన) ద్వారాను బోధించి, దానిని వారు అనుభవపూర్వకముగా అభ్యసించునట్లు వారిని పంపెను (మార్కు 6:7). సువార్త ఎంతో ప్రాముఖ్యమైనట్టు, ఆధ్యాత్మికముగా ఎదిగి యేసుకొరకు జీవించుటకై విశ్వసించినవారిని సుశిక్షితులనుగా చేయుటయూ ముఖ్యమే. అట్లు వారు అనేకులను సువార్తీకరించుటకు తగినవారుగా మారుదురు. ఇతరులను సుశిక్షితులనుగా చేయుటకు ఆయన వారికి శిక్షణనిచ్చెను (2 తిమో 2:2). అట్లు వారు యేసు పునఃరుద్ధానము తరువాత ఆయన ప్రారంభించిన పనిని వారు కొనసాగించగలిగారు.

ఒకడు విశ్వాసంలో ఎదుగుటకై మంచిదని లేదా చెడ్డదని, ఇంకా దీనికంటే

మరొకటి శ్రేష్టమైన మార్గమనేదేమి లేదు. అభ్యసించుటకు ప్రత్యేక కార్యక్రమమని లేదా ప్రణాళికయని ఏమి లేదు, దేవుడు ప్రతి ఒక్కరి జీవితంలో భిన్నంగా పనిచేయును. యేసు తన శిష్యులతో సమయం గడిపాడు. వారు నేర్చుకుంటున్న వాటిని, వ్యక్తిగతముగా అన్వయించుకొనునట్లు అనేక అవకాశములను కలుగజేసి, ఆయన వారిని ప్రేమించి, ప్రోత్సహించి బోధించెను. యేసువలె మనము కూడా కొందరిని ఒక బృందముగా చేర్చి లేదా ఒకరితో ఒకరముగానైనా నేర్పిస్తూ వారిని శిష్యులనుగా చేయవచ్చును. మన జీవితాలను గమనించి వారు మనలను అనుకరించునట్లు చేయవచ్చును (1 కొరి 11:1). ఇతరులను శిష్యులనుగా చేయుట యెట్లో నేర్చుకొనుటకైన ఉత్తమమ మార్గమేమనగా యేసు మన వ్యక్తిగత జీవితములో చేసిన దానిని ఇతరులకు అన్వయింపజేయుటకై ఆయన జీవితమును బాగుగా అధ్యయనం చేయుటయే.

క్రైస్తవ జీవితమును అభ్యసించుటలో ఇమిడియున్న ఈ అంశములన్నిటిని నీవు గ్రహించునట్లు ఈ పుస్తకమును పూర్తిగా చదువుము. వాటిని అభ్యసించి నీవు ఎదుగునట్లు నిశ్చయించుకొనుము. ఇతరులను శిష్యులనుగా చేయుటకై ఈ పుస్తకంలోని ప్రతి అధ్యాయమును ఎలా వాడుకొనగలమో కావలసిన సలహాలు ఆయా అధ్యాయాల చివరన ఇవ్వబడినవి. మీవలె పరిణతి చెందని వారి కొరకై వాటిని వాడగలరు.

భర్తలారా, మీ నిమిత్తమును, మీ భార్యలను శిష్యులనుగా చేయుటలో వారితో కలిసి ఈ పుస్తకాన్ని చదువండి. వారు ఈ విషయాలయందు సుశిక్షుతులగుటకు

జాగ్రత్త వహించండి. ఈ సంగతులను ఆమెకు బోధించి వాటియందు ఆమెను ప్రోత్సహించుము.

తల్లిదండ్రులారా, మీ పిల్లలను శిష్యులనుగా చేయండి. ఇవి అభ్యసించుటకు వారికి ఇంకా అనేక సంవత్సరములున్ననూ, వారి బాల్యము నుండే వీటిని వారి అనుదిన జీవితములో వెంబడించునట్లు నేర్పించుడి( ద్వితి6 :7,1 1:19).వీ ంరుచెప్పునదియూవ ంరియు చేయునదంతటిలోను బాల్యము నుండే వారికి మాదిరిని కనపరచుము. ఈ పుస్తకములో ప్రస్తావించబడిన సూత్రములను బోధించుట వలన వారు అధ్యాత్మికముగా ఎదుగుటకు దినదినము సహాయము చేయుము. యేసు వారి జీవితాలకు అవసరమని ఆయన వారిని హృదయమందు తాకగానే వారు స్పందించునట్లు బోధించుము. ఎలా ప్రార్థించాలో, ఎలా దైవభక్తిగలిగి జీవించాలో, ఎలా శోధనను జయించవలెనో మరియు ఇతరత్రా క్రమశిక్షణలను వారికి బోధించుము. వారు పెరిగిన తరువాత ఈ పుస్తకమును అధ్యాయం వెంట అధ్యాయముగా వారితో కలసి చదువుము. ఇంకా వారు జన్మించకముందే వారి కొరకు మరియు వారి జీవితంలోని ప్రతి కోణం కొరకు ప్రార్థించుము. దేవుడు నీకు బోధిస్తున్న సంగతులను వారితో పంచుకొనుము. నీ జీవితమును మార్చుచున్నవాడుగా యేసు నీయందు జీవిస్తున్నాడని వారు చూచునట్లు చేయుము, లేనియెడల ఆయన వారికి అంత ఆకర్శితుడుగా కనబడడు మరియు ఆయనను వెంబడించ తీర్మానం చేయరు.

**సి. మనమైననూ ఇతరులైనను ఎదుగుతున్నట్లు తెలుసకొనుట ఎట్లు ?**

మన ఆధ్యాత్మిక ఎదుగుదలను కొలుచుటకై మనలో “ఆత్మ ఫలము” ఎంతవరకు లేదా ఎంత శాతము కనపరబడుచున్నదో చూచుట వలన తెలుసుకొనగలము.‘ ‘ప్రేమ,సంతోషము,సమాధానము,దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, అశానిగ్రహము” లను లక్షణాలను ఆత్మ మనలో ఉత్పత్తి చేయుటకు కోరును. (గలతీ 5:22-23). మనమైనను మనము శిష్యులనుగా చేస్తున్నవారైనను ఈ విశిష్ట లక్షణాలయందు ఎదుగుతున్నట్లైతే యేసు సుగుణాలను కనపరచగలిగే ఆత్మీయ అభివృద్ధి మనలో చేటుచేసుకుంటున్నట్లు.

మా పిల్లలు చిన్నగానున్నప్పుడు ప్రతి ఆరు నెలలకొకసారి వారి ఎదుగుదలను కొలిచేవారము. గోడపై ఒక కొలమాన పత్రం అతికించి వారి ఎత్తును దానిపై సూచించేవారము. అలా గతం కంటే ఇపుడు ఎంత పెరిగారో లెక్కించేవారము. మనమైననూ మనం శిష్యులనుగా చేస్తున్న వారైననూ ఆధ్యాత్మికముగా ఎదుగుతున్నారని చూపుటకు అలాటి కొలమాన పత్రాలేమి లేవు, గాని దేవుని వాక్యమందలి కొన్ని ప్రమాణాలు మన అభివృద్ధిని కొలుచుటకు వ్రాయబడ్డాయి. వాటిలో పదింటిని మీకు అందిస్తున్నాను. మీరైననూ మీ సంఘాలైననూ ఎలా ఎదుగుతున్నారో వీటితో పోల్చుట ద్వారా తెలుసుకొనగలరు (కాపరుల నుండి దేవుడేమి ఆశిస్తున్నాడు” అను పుస్తకము నుండి తీసుకొనబడినది).

1. గతం కన్నా ఇపుడు ఎక్కువగా పరలోకాన్ని గూర్చి ఆలోచిస్తూ పరలోకం వెళ్ళవలెనని ఆశిస్తున్నావా ? (ఫిలి 1:21-24, తీతు 2:11-13).

2. ఇతరుల యెడల నీవు ఎక్కువగా (ప్రేమచూపు వాడవుగా మారుతున్నావా ? (మత్త 22:25, 36–40, 1 యోహా 4:20–21).
3. నీ జీవితంలో దేవుని కార్యాన్ని గూర్చి గ్రహింపు కలిగియున్నావా ? (ఫిలి 3:10, గలతీ 2:20).
4. గతం కన్నా ఇపుడు నీ జీవితంలో దేవుని వాక్యానికి ఎక్కువ స్థానమున్నదా ? (1 పేతు 2:2–3, కీర్త 119:9–11, హెబ్రీ 412).
5. దైవ కేంద్రీకృతమైన ఆరాధనను నీవు ఎప్పుడు సమర్పిస్తున్నావా ? (యోబు 1:20–21, కీర్త 100).
6. గతం కన్నా ఇపుడు పాపం విషయంలో సున్నితంగా స్పందిస్తున్నావా ?. (రోమా 12:1–2, 7:14–19)
7. మిమ్మల్ని నొప్పించువారిని క్షమించుటకై ఎపుడు త్వరితంగా మరియు సిద్ధంగా నున్నావా ? (మత్త 6:14–15, మార్కు 11:25, కొల 3:13).
8. దేవుడు ఎంత శక్తిమంతుడో, ఎంత గొప్పవాడో దినదినం ఎక్కువ గ్రహింపునకువ స్తున్నావా? ( కర్త1 9:1,ఎెషె6 4:8,2 కొరి 12:10, ఫిలి 418).
9. నీ జీవితంలో ప్రార్థన దినదినం ఎక్కువ వ్యక్తిగతమైనదై, బలమైన ప్రార్థనగా మారుతున్నదా ? (యాకో 5:16, యిర్మీ 29:12:13, మత్త 7:7–8).
10. ఆయన మాట్లాడుతున్నపుడు దేవుని స్వరమును నేడు నీవు చక్కగా గుర్తించగలిగే స్థాయిలోనున్నావా ? (యోహా 14:26, 10:4 16, 27, అపో 9:11–15).

జ్ఞాపకముంచుకొనుము, ఆయన ఆత్మ మనలో పనిచేయుటకు ఒప్పుకొనుట వలన దేవుడే అభివృద్ధిని కలుగజేయును (యోహా 15:1-8) మరియు ఆయన మన జీవితాల్లో ఆత్మ ఫలమును పుట్టించును (గల 5:22-26). తండ్రి తన కుమారుడి ఎదుగుదలను పర్యవేక్షించినట్లు, మన పరలోకపు తండ్రి కూడా మన ఎదుగుదలను పర్యవేక్షించును. మరియు యేసువలె ఎదుగునట్లు ఈ భూమిపై మనమున్నంత కాలం ఆయన మనలో కార్యసిద్ధిచేయుననే వాగ్ధానమున్నది (ఫిలి 1:6) అది ఎంత ధన్యతో మరియు ఎంత దీవెనో ! దేవుడు మనము ఎదుగవలెనని ఆశిస్తున్నాడు కాని అది మన స్వతహాగా ప్రయత్నించవలెనని కోరుటలేదు. ఆయనను మనము వెంబడించిన కొలది ఎదుగుదలను ఆయన తీసుకొనివచ్చును.

**డి. ఆధ్యాత్మిక అభివృద్ధికైన ప్రాథమిక విషయాలు**

బైబిలు శారీరక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధిని పోల్చి చూపుతున్నది (హెబ్రీ 5:12, 1 పేతు 2:2) ఆ సారూప్యతనే మనము ఈ పుస్తకములో పాటిస్తున్నాము. మొదట నూతన జీవితం ఎలా ప్రారంభమగునో, తదుపరి ఎలాఅ భివృద్ధిచెందునోచర్చిస్తున్నాము.చి వరనంక్షణని శ్చయతకు సంబందించిన గురుతులను గూర్చి చర్చించెదము.

# 3. నూతన జీవితం ఆరంభమాయెను (నేనెలా క్రైస్తవుడను కాగలను?

మనము ఈ లోకములోనికి జన్మించుట ద్వారా మన భౌతిక జీవితం ఆరంభమగును. విత్తనాలు నాటబడినపుడు అవి మొలకెత్తి పైరుగా ఎదుగును. ఆధ్యాత్మికముగాను ఇది వాస్తవమే. ఆధ్మాత్మిక జీవితము కూడా ఒక జన్మ – నూతన జన్మ ద్వారానే మొదలౌతుంది. 'నేను దేవునితో సంబంధము కలిగి మరో జీవితాన్ని నిత్యత్వంలో గడుపుటకై ఏమి చేయవలెనన అడిగిన నికోదేమను ఒక యూదుల మతనాయకునికి, యేసు అతడు తిరిగి జన్మింపవలెనని' చెప్పెను (యోహాను 3). ఎందుకనిన అతడు భౌతికపరమైన విషయాలలోనే ఆలోచిస్తున్నాడు" యేసు మాటల ప్రాముఖ్యతను నికోదేము గ్రహించలేకపోయాడు.

క్రీస్తునందు మన ఆత్మ నూతన జన్మయందు జీవం పోసుకొనేవరకు మనము ఆధ్యాత్మికముగా చచ్చినవరమైయున్నామని బైబిల్ సెలవిస్తుంది (రోమా 3:23, 6:23). రక్షణ సంపూర్ణంగా దేవుని వలనైనది. దానిని పొందుటకై మనమేమియు చేయలేము మరియు యొగ్యులమే కాము (ఎఫె 2:8–9). దానిని కేవలం పొందుకున్నాము. అది ఉచితముగా మనకివ్వబడిన బహుమానము. యేసు దానికై వెల చెల్లించాడు.

మనకు ప్రత్యామయముగా మరియు మన ప్రతినిధిగా యేసు సిలువను చేరాడు. ఆయన మనకోసరము పాపముగా ఎంచబడగా, పాపము తీర్పు పొందవలసినది

గనుక, దేవుడు యేసుపై తన తీర్పును కృమ్మరించాడు. మనము పూర్వము చేసిన మరియు ఇకముందును చేయబోవు ప్రతిపాపమునకై ఆయన శ్రమనొందాడు. నరకములో నిరంతరము మనము అభవించవలసిన దానిని ఆయన అనుభవించాడు. ఆయన మనుష్యుడు గనుక మనకు 'ప్రత్యామయముగా నిలిచాడు. ఆయన దేవుడు గనుక సిలువపై ఆ కొద్ది గంటలు మన పాపములన్నిటిని శిక్షిస్తూ తీవ్రమైన శ్రమలను మన కోసరము అనుభవించాడు. మనము అనుభవించవలసిన దానికి మిన్నగా ఆయన (శమలు తీవ్రమైనవిగా మరియు ఘోరమైనవిగానున్నాయి.

అట్లు చేయుట వలన తన్ను విశ్వసించువారందరికి ఆయన ఉచితముగా తన రక్షణననుగ్రహించెను. దేవునికిని మనుష్యునికిని మధ్యగల సంధిని పూర్తి చేసాడు. దేవునికిని మనకును మధ్యగల శత్రుత్వమును ఆయన తొలగించెను. ఇపుడు మనము దేవుని కుటుంబములో జన్మించినవా రముగాఆ యనఏి ల్లలమైయున్నాము( యోహా3 ,1 యొహా2 :23, యోహా 1:12). దేవుడు మన పరలోక తండ్రి. యేసు దేవుని కుమారుడు అనగా దేవుడునైయున్నాడు. ఆయన మన సహెూదరుడును. ఈ కుటుంబములోనికి మీ అందరికి ఆహ్వానం.

**రక్షణ కొరకైన అవసరత**

"ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23). దేవుడు పరిపూర్ణుడును పరిశుద్ధుడును గనుక తన సన్నిధిలో పాపమునకు ప్రవేశము లేదు. అయిననూ మనుష్యునికి తనతో సహవాసముండవలెనని కోరుతున్నాడు. అందు నిమిత్తమే

ఆయన మానవున్ని సృజించాడు. గనుక ఆయన స్వయాన ఈ లోకానికి వచ్చి మానవునికి బదలుగా సిలువను చేరాడు. లోక పాపముల నేరము ఆయనపై మోపబడగా దేవుని తీర్పు ఆయనపై కృమ్మరించబడి నరకములో నిత్యము మనము అనుభవించవలనిన శ్రమను ఆయన సిలువపై అనుభవించాడు. ఆయన మనుష్యుడు గనుక మనకు ప్రత్యామ్నాయముగా నిలువగలిగాడు. ఆయన పాపరహితుడు గనుక మన పాపములకు మూల్యం చెల్లించగలిగాడు. ఆయన దేవుడు గనుక మనందరికొరకు ఒక్కసారే నరకాన్ని అనుభవించాడు. ఆ నిత్య శిక్షను భరించుటకు ఎక్కువ సామర్థ్యం కలిగియున్నాడు. రక్షణ పొందుటకై మనము చేయవలసినదేమి లేదు, అది పూర్తిగా దేవుని కృపవలన దొరుకును (ఎఫె 2:8-9).

## రక్షణ ఏర్పాటు

దేవుడు రక్షణను అందించాడు, కేవలము ఉచితముగా, దానిని అంగీకరించుటయే మనము చేయగలిగిన ఒక పని (ఎఫె 2:8-9). “సమాప్తియాయెను” అని యేసు చెప్పాడు (యోహా 19:30). “సమాప్తియాయెను” అను మాటకు గ్రీకులో ‘పూర్తిగా చెల్లించబడెను” అని అర్థము. అది బకాయిలు చెల్లించినపుడు రసీదు బిల్లుపై వ్రాసే మాట. యేసు మన పాపములకై బలిచేయబడుటయే గాక ఆయన శ్రమనొంది పూర్తి మూల్యాన్ని చెల్లించాడు, ఆయన తన జీవితమందు దానిని సంపూర్ణం చేసాడు, ఆయన స్వచ్ఛందంగా ప్రాణం పెట్టాడు గనుక మరలా శ్రమనొందుటకు ‘హేతువేమి లేదు. ఆయనే సంపూర్ణంగా చెల్లించాడు.

**రక్షణను అంగీకరించుట**

విశ్వాసము ద్వారా రక్షణ అంగీకరించబడును (రోమా 3:27-28, యోహా 3:16). "ద్వారము యొద్ద యేసును చిత్రీకరించిన కళాకారుడు కావలసే తలపు బయటివైపు గొళ్లెమును వదిలివేసాడు, ఆ తలుపు మానవ హృదయానికి సాదృశ్యము, ఆ తలుపుపై గొళ్లెము లోనవైపుననున్నది. యేసు బయట నిలువబడి తట్టుతున్నాడు. మనము తలుపు తెరువనంత వరకు ఆయన లోనకిరాలేడు. ఇట్లు రక్షణను తృణీకరిస్తే ఆ వ్యక్తి దేవుని కోపము మరియు తీర్పునకు గురియగును (యోహా 3:16-26, 36, యోహా 14:6).

**రక్షణ తృణీకారము**

యేసు ఒక్కడే దేవుని చేరుటకు మార్గము, రక్షణ పొందుటకు మరొక మార్గము లేదు (యోహా 14:6). ఆయన రక్షణ బహుమానాన్ని తృణీకరించుట అనగా సాక్షాత్తు నరకమునకై నిత్య తీర్పును ఆహ్వానించుటయే (యోహా 3:36).

**రక్షణ యందలి కాల విభజన**

రక్షణ పొందిన క్షణాన గత పాపముల శిక్ష తొలగించబడినది (2 తిమో 1:9, అపో 16:31). దాని మూల్యం చెల్లించబడినది గనుక ఏది ఏమైననూ మరలా మనపై మోపబడదు (రోమా 8:1). రక్షించబడిన తరువాత చేయు పాపములకు సహితము మూల్యం చెల్లించబడినది గాని వాటిని మనము ఒప్పుకొని (1 యోహా 1:9), పశ్చాత్తాపపడినచో అవి తొలగించబడును. ఒప్పుకొనని పాపము రక్షణకేమి ప్రమాదముగా మారదు గాని దేవునితో నున్న

సాన్నిహిత్యం మరియు సహవాసమునకు అడ్డుగా మిగులును. భార్యభర్తల మధ్య చోటుచేసుకున్న పాపాన్ని బట్టి వివాహ సంబంధమేమి ఉగింపునకు రాదు గాని ఇరువురిలోనున్న సాన్నిహిత్యం మరియు ఆనందమును అనుభవించుట క్లిష్ఠముగా మారును.

రక్షణ పాపశిక్షను పూర్తిగా తొలగించిననూ, పాప ప్రభావం లేదా శక్తి మన నుండి దూరం కాదు (ఫిలి 2:12-13, రోమా 8:13). రక్షణకు ముందున్నట్లుగానే ఒక క్రైస్తవుడు ఇంకా పాపస్వభావము కలిగియుండి పాపము చేసే ఆస్కారమున్నది. లోతు దీనికి ఉదాహరణగానున్నాడు, (ఆది 13:12, 19:29, 38, 2 పేతు 2:7-8). మనము పాపము చేసే ఆస్కారమున్ననూ అట్లు చేయుట కూడదు! ముందువలె పాపము బలముగా ప్రభావము చూపగలదైననూ, ఎదిరించుటకు మనం నేడు బలహీనులము కాము గాని పరిశుద్ధాత్మ యొక్క గొప్ప శక్తి మనయందున్నది. గనుక మనమెన్నటికిని పాపము చేయవలసిన పనిలేదు. ఇట్లు పాప ప్రభావము నుండి విడిపించబడగలిగిననూ పాప సన్నిధి మన నుండి ఇంకా దూరం కాలేదు.

భవిష్యత్తులో, మనము పరలోకము చేరినాడు పాప సన్నిధి మరియు పాప స్వభావము మన నుండి దూరమగును (రోమా 13:11, తీతూ 2:12-13). దేవుని ఉచిత రక్షణను అంగీకరించిన వారందరికీ ఇది వాగ్దానము చేయబడినది.

**రక్షణయందలి ఆశీర్వాదములు**

ఒక శిశువు ఒక కుటుంబములో జన్మించగానే ఆ కుటుంబమందలి అనేక ధన్యతలు మరియు దీవెనలకు హక్కుదారుడగును. ఆ కుటుంబమునకు చెందినవాటన్నిటిలో భాగస్తుడై ఆ కుటుంబపు విశేశాధికారములను, ప్రాముఖ్యంగా వారసత్వమును పొందుకొనుటకు ద్వారము తెరువబడును. ఆ కుటుంబమునందు తనకు ప్రత్యేక స్వాస్థ్యము దొరకును. అలాగే దేవుని ఇంటిలో జన్మించినవారికి కూడా అనుగ్రహించబడుననేది వాస్తవం (2 కొరి 5:17). ఆ ఆశీర్వాదాల్లో కొన్ని :

1. ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము మనవే (ఎఫె 1:3).
2. జగత్తు పునాది వేయబడక మునుపే వ్యక్తిగతంగా దేవునిచేత ఏర్పరచబడితిమి (ఎఫె 1:4).
3. మన గత పాపము దాని నేరారోపణ పూర్తిగా తొలగించబడినది (కొల 1:14)
4. ప్రస్తుత మరియు భవిష్యత్తు పాపములు సహితము నిత్యము దూరపరచబడ్డాయి. (ఎఫె 1:4 7-10, రోమా 8:1-2).
5. తన చట్టానుసారముగా గాక దేవుడు మనతో తన కృపతో వ్యవహారస్తున్నాడు. (రోమా 8:31-84, ఎపె 2:8-9, 2 కొరి 12:9, హెబ్రీ 4:16).
6. మనము దేవుని కుటుంబ సభ్యులమైనాము (యోహా 1:12, ఎఫె 1:5).

7.దేవుడు మనలను తన స్నేహితులనుగా పిలుస్తున్నాడు (యోహా 15:15.
8. దేవునితో మనకు నిత్య సమాధానము దొరికినది. (రోమా 5:1)
9. మన అనుదిన జీవితవుందును దేవుని సమాదానము కృమ్మరించ బడినది (ఫిలి 4:7, కాల 3:15.
10. దేవుడు మనకు శరతులేకుండా తన నిత్య (ప్రేమను అనుగ్రహిస్తున్నాడు (రోమా 8:35–39)
11. ఏ సమయమందైననూ ఆయన కృపాసింహాసనమునకు నేరుగా వచ్చి దేవున్ని ప్రార్థించగలము. (ఎఫె 2:18, 3:12).
12. ఆయన కొరకు మనము జీవించునట్లు దేవుడు తన శక్తినిచ్చును. (అపో 1:8, ఫిలి 4:13)
13. మనందరికి ఆయన నడిపింపు మరియు ఆయన జ్ఞానము ఇవ్వబడుచున్నది (1 కొరి 2:16.
14. మన అవసరతలన్నియూ తీర్చబడుచున్నవి (ఫిలి 4:19)
15. క్రైస్తవులనబడుచున్న ఉమ్మడి కుటుంబములో మనము చేర్చబడ్డాము (1 కొరి 12:27)
16. మన బ్రతుకులో పాప శక్తిని జయించగల మార్గమును దేవుడు మనకు అనుగ్రహించాడు. (2 కొరి 5:17, రోమా 6:2, గలతీ 2:20).
17. యేసు నామములో మనకు సాతాను వాడి దురాత్మలపై విజయమున్నది (కొల 1:13, లూకా 10:18–20).
18. దేవుడు మనయందు వసియించుచున్నాడు (1 కొరి 3:16, 6:19–20)

19. మన జీవితంలో ప్రతిదానాని దేవుడు మేలు కొరకై మరల్చును. (రోమా 8:28)
20. రక్షణ నిశ్చయత నిత్యము నకు కలుగును (2 కొరి 1:21-22)
21. మనము నిత్యము పరలోకమందు కూర్చుండబెట్టబడ్డామని గొప్ప హామీ ఇవ్వబడినది (ఎఫె 2:6, ఫిలి 3:20)

ఇంకా అనేకమైన ఆశీర్వాదాలెన్నో ఉన్నవి.

**శిష్యరికము :**ఇప్పుడే క్రైస్తవుడైనవాడికి నేనే విధంగా సహాయం చేయగలను?

మొదటిగా రక్షణ యనగానేయో వారికి బోధించాలి, అట్లు వారు రక్షణను గూర్చి పూర్తి అవగాహన పొందగలరు. ఈ అధ్యాములోని విషయాలను వారితో కలిసి చదువండి. వారడుగు ప్రశ్నలకు జవాబులివ్వండి. వారిని ప్రోత్సహించుటకై ఎల్లప్పుడు అందుబాటులో యుండుము, అవసరమైనపుడెల్లా వారిని నడిపించుటలో ప్రశ్నలకు జవాబులిమ్ము. వారు మిమ్మును నమ్మునట్లు వారితో సన్నిహిత స్నేహమును కలిగియుండుము. వారికి మంచి మాదిరిని చూపుటకు ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనుము. మీరు చెప్పు వాటి కంటెను మీ జీవివతమును జాగ్రత్తగా పరిశీలించుట వలన ఎక్కువ నేర్చుకొందురు, గనుక నీ యింట మొదలు కొని నీవు ఎక్కడనున్ననూ మంచి క్రైస్తవ మాదిరిని కనపరచుము.

# 4 నూతన జీవితపు గురుతులు

## (నేను క్రైస్తవుడననుటకు నిశ్చయత ఏమి?)

ఒక శిశువు జన్మించినపుడు ఆ శిశువు ఆరోగ్యంగాను ప్రాణంతో నున్నాడని తెల్పుటకు ప్రతి ఒక్కరు వెంటనే పరీక్షిస్తారు. ప్రాణంతో నున్నాడనుటకు కొన్ని గురుతులున్నాయి. కదలికలు, ఏడ్పుట, నాడి కొట్టుకొనుట మొదలైనవి. ఆధ్యాత్మికముగాను ఇది వాస్తవమే. దేవుని కుటుంబములోని మనము జన్మించామనుటకు ఆధ్యాత్మికమైన గురుతులు కొన్ని ఉన్నాయి. 1యోహా5 వాటిని తెలియజేస్తుంది.

1. యేసు రక్షకుడును మరియు ప్రభువనే విశ్వాసం (1 యోహా 5:1).

యేసు దేవుడును రక్షకుడనే విశ్వాసం మనం ఆధ్యాత్మికముగా జీవిస్తున్నామనుటకు ఒక గురుతు. రక్షణ కేవలం ఆయన ఉచితముగా అనుగ్రహించినదే గాని మనమేమియు సాధించినది గాని లేదా మన యోగ్యతగాని కాదు.

2. పాపమును జయించవలెనన్న బలమైన ఒక కోరిక (1 యోహా 5:18)

నూతన జన్మతో పాటు పాపము విషయములో భిన్నమైన వైఖరి నీలో చోటుచేసుకుంటుంది. అది తప్పని గ్రహించి దానిని మానివేయవలెనన్న బలమైన కోరిక నీలో పుడుతుంది. కొన్ని పాపముల విషయంలో వాస్తవా నికి మనము పోరాడుతున్ననూ, దైవభక్తి విషయంలో మనలో ఒక క్రమమైన

నిలుకడగల అభివృద్ధి చోటుచేసుకోవాలి. క్రమేనా మనము అంతకంతకు యేసువలె ఆలోచించుటకును ప్రవర్తించుటకును పూనుకుంటాము. (1 కొరి 8:1-8).

3. దేవుడు సత్యమని ఎంచిన దానిని జరిగించుచు (1 యోహా 2:29) మనము ఎట్లు జీవించవలెనో ఒక క్రమమైన విధానంలో అభివృద్ధిచెం వలెను. అభివృద్ధి యనునది జీవితపు గురుతు. ఆధ్యాత్మికముగా జీవించుచున్నవారు ఆధ్యాత్మికముగా ఎదుగుదురని దేవుడు తెలియ జేసాడు. మనము ఆధ్యాత్మికముగా ఎదుగవలెనని ఆజ్ఞాపించబడ్డాము (2 పేతు 3:18). కొరింథీయులు అట్లు ఎదుగుటలేదని పౌలు విచారపడ్డాడు (1 కొరి 3:1-3).

4. ఇతర విశ్వాసుల యెడల ప్రేమ (1 యోహా 3:14)
తనకు సహోదరున్ని (ప్రేమించనివాడు మరణమందు నిలిచియున్నాడు. దేవుని కుటుంబమందు కలిసి బ్రతుకు వారిలో సాధారణంగానే అన్యోన్య సంబంధము నిలిచియుండును. జీవితంలోని చాలా ముఖ్యమైన విషయాలలో మనమందరము భాగస్తులమైయున్నాము. సాధారణంగా ఒకరి యెడల ఒకరము సరియైన అవగాహన కలిగియున్నాము. ఇతరులతో సమయం గడిపి వారిని గూర్చి తెలుసుకొనెదము. ఇలా ఒకే తాత్పర్యముతో బ్రతుకుట మనకు గొప్ప సంతోషమును ప్రోత్సాహమునై యున్నది.

5. ఈ లోక మర్యాదలపై విజయం (1 యోహా 5:4)

మనలో పాపంపై విజయమనునది క్రమముగాను నిలకడగాను చోటు

చేనుకొనుచుండగా, ఈ లోకములోనున్నవానికంటెను మనలో జీవించుచున్నవాడు బలవంతుడనే గ్రహింపు మనము కలిగి, మనల్ని పూర్వము జయిస్తున్న వాటిపై నేడు క్రైస్తవులముగా బ్రతుకుచుండగా దేవుడే విజయాన్ని ప్రసాదించునని తెలుసుకుంటాము.

**నేనింకా క్రైస్తవుడనేననుటకు నిశ్చయత ఏమి ?**

క్రొత్తగా జన్మించిన శిశువులు అనారోగ్యానికి గురియయ్యే ఆస్కారము ండగా వారిని రోగముల భారినుండి కాపాడవలసియున్నది. వారు చాలా దుర్భలంగానున్నారు. వారు బలముగాను ఆరోగ్యవంతముగాను ఎదుగునంత వరకు ఆ రోగాలతో పోరాడవలసిన ప్రమాదమున్నది. ఒకడు క్రొత్త విశ్వాసియెయున్నప్పుడు వారు రక్షణను కోల్పోదురేమోనను భయము మరియు అనుమానముతో నుందురు. గనుక క్రొత్త క్రైస్తవులను ఈలాటి అనుమానము మరియు భయమను రోగముల నుండి కాపాడవలసియున్నది. సాతానుడు మన రక్షణను దొంగిలించలేడు. కాని రక్షణానందమును ఈ విధంగా మన నుండి దొంగిలుటకు ప్రయత్నిస్తాడు.

1. అనుమానమను రోగము

క్రొత్తగా నమ్మినవారిలో సాతానుడు అనుమానమును పుట్టించు అసాధారణమైన సంగతేమి కాదు. ఇట్లు జరిగెనా, ఇలా చేయుట సరియైనదా, అలా చేయనవసము లేదు గనుక ఇలా చేయుట తప్పేమి కాదు అనే అనుమానపు తలంపులను సాతానుడు పుట్టించును. రక్షణయనునది కేవలం యేసు

దేవుడైయుండి మన పాపముల కొరకై సిలువపై మూల్యమును చెల్లించాడని హృదయమందు విశ్వసించుటయే. ఆయనయందు విశ్వాసముంచిన యెడల నీకు నిత్యజీవమున్నది, మరియు ఆ రక్షణ నిత్యభద్రమైనది (రోమా 3:28, యోహా 3:16, ఎఫె 2:8-9.)

నీవు ఎప్పుడు ప్రభువును నమ్మితివో, నిజముగా ఆయనను అంగీకరించి తివనో నిశ్చయత నీలో లేనట్లు, ఒక నిమిషము నీ పాపములనొప్పు కొనుచు ఆయనను ప్రార్ధించుము మరియు ఆయనను నీ జీవితములోనికి ఇప్పుడే ఆహ్వానించుము. ఇంతకు ముందులా గాక ఇపుడు ఆయనే నిన్ను క్షమించెనను నిశ్చయతను కలిగి ఇకనెన్నడును చింతించకుండునట్లు గొప్ప నిశ్చయత నీలో కలుగును. ఈ తేదీని మరియు సమయమును వ్రాసి యుంచుకొనుము, అట్లు నీవు ఆయనను విశ్వసించితివని మరలా మరలా జ్ఞాపకము చేసుకొనుటకు వీలుగును.

## 2. భయమను రోగము

రక్షణ విషయంలో అనుమానమును పుట్టించలేని పక్షాణ సాతానుడు నీవు రక్షణను కోల్పోదువనే భయమును నీలో కలుగజేయును. అది నీలోని సమాధానం మరియు సంతోషమును దూరం చేసి భయమును పుట్టించును. నీవు రక్షణను కోల్పోవని నమ్ముట వలన దానిని పోగొట్టుకొనకుండుటకై నీవు అనేక ప్రయత్నములు చేయుదువు. అట్లు క్రైస్తవ జీవితమనునది క్రీస్తు చేసినదానియందలి భద్రత మరియు నిశ్చయతలపై గాకుండా నీవు ఏమి శయగలవు ఏమి చేయలేవను వాటిపై దృష్టి సారింతువు. ఫలాన క్రియలు

చేయుట వలన నేను రక్షణను కోల్పోదుననేది నీ క్రైస్తవ జీవితమును ప్రభావితం చేయు శక్తిగా మారుతుంది. వారు ఇంటిలో నుండి వెలివేయబడుదురేమో ననే భయమందు ఒకరి యెడల ఒకరు మేలు చేయ ప్రయత్నిస్తే ఒక కుటుంబమెలా మనుగడ చెందును ?

మనము రక్షణను పోగొట్టుకొనునట్లు చేయగలిగినదేమియూ లేదని దేవుడు తెలియజేస్తున్నాడు. ఆయన నిత్య పేమయందు నిశ్చయత కలిగి యుండవలెనని ఆశిస్తున్నాడు. ఆయన మనల్ని నరకమునకు అప్పగించగలడనే భయముతో గాక తన యెడల ప్రేమ కలిగి ఆయనను ‘సేవించవలెనని మనలను కోరుతున్నాడు. రక్షణను పోగొట్టుకొనుటకై మనము ధర్మశాస్త్రము క్రింద గాక కృపయందు జీవిస్తున్నాము (రోమా 6:14). మనము నమ్మిన యెడల ఆయన తన వాగ్దానమును నిలుపుటకు నమ్మతగినవాడు. మనము విశ్వాఘాతకులమైననూ ఆయన వాగ్ధానములలో తప్పిపోడు (2 తిమో 2:11-13). మనము బలహీనులమై తొట్రిల్లుతున్నపుడు ఆయన మనలను కాపాడును. మనము పాపము చేసి పడిపోయినపుడు ఆయన మనల్ని ప్రక్కకు త్రోసివేయడు (మత్త 12:20, కీర్త 37:24). సిలువపై మన సమస్త పాపములకై ఆయన మూల్యం చెల్లించాడు గనుక వాటిని ఇక ఎన్నడును మనపై మోపడు. అట్లు ఏ పాపమును గూడా ఇకను మనపై నేరముగా మోపబడదు (రోమా 4:6-8). రక్షణను ఎన్నడును పోగొట్టుకొనలేము లేదా మనము దానిని తిరిగి వెనకకు ఇవ్వలేము. మరియు సాతానుడు దానిని మననుండి దొంగింపలేడు (రోమా 8:37-39). దేవునికిని మనకును మధ్యగా నిలుచునదేదియు లేదు, చివరకు మనము కూడా మధ్య అడ్డుగా నిలువలేము.

(యోహా 10:28-29, రోమా 8:37-39).
గనుక ఎప్పుడైనా ఈ రోగములు దాడిచేసి నీలోని ఆనందము మరియు బలమును దొంగిలించవలెనని ప్రయత్నించవెనని ప్రయత్నించినా, అనుమనించుటకైననూ లేదా రక్షణను కోల్పోదునేమోనని భయపడుట కైననూ ఏ హేతువు లేదని జ్ఞాపకముంచుకొనుము.

శిష్యరికము : వారు క్రైస్తవులని నిశ్చయత కలిగియుండుటకై నేనెలా సహాయం చేయగలను ?

క్రొత్తగా నమ్మిన వారు ఏమైనా అనుమానుముతో గాని ప్రశ్నలతో గాని ఉన్నారా? వీటిని వారికి జవాబుగా అందించండి. ఏది ఏమైననూ వారు రక్షణను కోల్పోరనే సత్యాన్ని బోధించుడి. అయిననూ పాపములో కొనసాగుటకు ఇది సాకుగా చూపకూడదని హెచ్చరించుడి. రక్షణ నిశ్చయతను బోధిస్తున్న బైబిల్ వచనాలను వారికి చూపించండి. ఆ వచనములను కంఠత చేయుటకు వారిని ప్రేరేపించుడి.

# 5. భుజించుటకు నేర్చుకొనుట

## (ఎక్కడ నేను ఆధ్యాత్మిక పోషణను పొందుకోగలను?)

ఒక శిశువు జన్మించిన పిదప, గాలి తరువాత తను కోరునది పోషణ. వారు ఎదుగుటకై ఎప్పుడు తినేవారై యుండాలి. వారిలో బలమైన ఆకలి ఉంటుంది. ఆధ్యాత్మిక ఎదుగుదల విషయంలోను ఇది వాస్తవమే. దేవుని వలన జన్మించినవారు దేవుని వాక్యం యెడల బలమైన ఆకలి కలిగియుంటారు. బైబిల్ యెడల ఒక నూతన ప్రశంశ మరియు ప్రేమలు వాడిలో కనబడుతాయి. మనలోని మేధో ఉత్సుకతను తీర్చుకొనుటయే గాక మన ప్రాణాత్మలను పోషించుటకై బైబిల్‌ను చదువవలెనని కోరుదుము. దానిలో ఎంతో గొప్ప పోషణ యున్నదని మొదటి నుండి గుర్తించుదుము. తన కొరింథీ పత్రికలో పౌలు దీనిని గూర్చే మాటలాడెను (1 కొరి 3:1-8).

ఒక వ్యక్తి భుజించుటకు ఆకలి లేకుండుట తనలోని అనారోగ్యానికి గురుతుగా నుండి అతడు చివరికి బలహీనుడగుటకు దారితీయును. ఆధ్యాత్మిక జీవితములోను అలాగే జరుగును. దేవుని వాక్యం కొరకైన బలమైనఆ శవ ఎనలోఎ్ఁట్టుకొనిం ావాలి( 1 ే ఎతు2 :2-3).ద ేవుని వాక్యమును మనము క్రమముగా భుజించాలి.

### భుజించుటకు నేనెలా నేర్చుకొనగలను

గొప్ప బీదరికములో చనిపోయిన ఒక మనుష్యుని గూర్చి నేను కొన్ని రోజుల క్రితం చదివితిని. అతడు సరియైన ఆహారం మరియు ఇల్లు లేక చనిపోయెను.

తనకున్న కొన్ని వస్తువుల్లో ఒకటైన బైబిల్ లోపట కొన్ని వేల డాలరుల నోట్లు దాచబడినవి. ఆ బైబిల్ తన తల్లిదండ్రులు ఇచ్చారు కాని వాడు దానిని ఎన్నడును తెరువలేదు ! మనము కూడా ఎన్ని మార్లు వీడివలె ప్రవర్తించుట లేదు! – బైబిల్లో మనకు కావలసినది సమకూర్చబడి యుండగా మన ఆత్మలు ఆకలికి అలమటించి అధ్యాత్మిక దరిద్రతలో జీవిస్తున్నాయి. మనము దానిని తీసుకొని వాడుకొనవలెను.

బైబిల్ అధ్యయనము మూడు మెట్లుగానున్నదని చూడగలము. గమనించుట (నేనేమి చూచుచుంటిని?), వ్యాఖ్యానించుట (దీని భావమేమిటి?) మరియు అన్వయించుట (నేనెలా స్పందించవలెను?). భోజనము మన దేహమునకు పోషణ నిచ్చినట్లు బైబిల్ మన ఆత్మలకు ఆధ్యాత్మిక పోషణ నిచ్చును (1 పేతు 2:2, కీర్త119:103, హెబ్రీ 5:13–14). భౌతిక మరియు ఆధ్యాత్మిక భోజనముల మధ్య ఎంతో దగ్గరి పోలికలున్నవి (ఇంకా వివరములకై జెర్రీ స్మోయర్ గారి 'బైబిల్ను అధ్యయనము చేయుటి అను పుస్తకాన్ని చదవండి).

## 1. గమనించుట

నీవు రోగివై వైద్యుని యొద్దకు వెళ్ళినపుడు రోగ నిర్ధారణ చేసి వైద్యము చేయుటకు ముందుగా ఆయన నిన్ను బాగా దగ్గరగా పరిశీలించి, ప్రశ్నలడిగి, సమాచారమంత కూడబెట్టును. అదే రీతిగా పరిశోధకుడు చూడగానే స్పష్టముగా గోచరముగాని గూఢమైన విషయాలను పరిశీలించవలెను. శాస్త్రవేత్తల విషయములోను ఇది వాస్తవమే. వీరందరికి చివరన చేయు

అన్వయింపునకు, మొదట గమనించిన విషయాలే సహాయం చేయును. పరిశోధనా సమయం ఎంత ఫలవంతమైనదో అంతగా ప్రభావితంగా మరియు సహాయకరంగా ముగింపు ఉండును. బైబిల్ అధ్యయన విషయంలోనూ ఇది వాస్తవము.

మీరు ఒక లేఖన భాగాన్ని చదువుతున్నపుడు అనేక పర్యాయాలు దానిని చదువ సమయం తీసుకొనండి. మీరు ఎన్నిసార్లు చదివితే అన్నిసార్లు మొదటి సారి కనుగొనని సంగతులను గమనించెదరు. చదువుతుండగా ఒక పెన్సిల్ మరియు కాగితమును దగ్గరుంచుకొనుము. కొన్నిసార్లు నీవు చదివిన తరువాత నీవు అర్థం చేసుకోని అనేక సంగతుల జవాబుకై వెదకు అనేక ప్రశ్నలు నీ మనసునకు వచ్చును. వాటిని కాగితంపై వ్రాసుకొనుము! కావలసినన్ని ప్రశ్నలను వ్రాసుకొనుము. వాటి జవాబుల కొరకై ఇపుడే తొందరపడకుము, నీవు అలా ముందుకు వెళుతుండగా వాటికి అవే జవాబుగా కనబడుతాయి. అయిననూ, నీవు ప్రశ్నించని యెడల పొర్గాడుతున్న జవాబు నీకు కనబడదు, నీవు వాటిని దాటవేస్తావు ! నీవుఅ డుగని ప్రశ్నలకుజ వాబుచెప్పలేవు,గానుకసృజనాత్మకముగా ఆలోచించి ఓపికతో కావలసినన్ని ప్రశ్నలను వ్రాసుకొనుము. ఒకవేళ పౌలు ఇక్కడున్నట్లైతే ఈ మాటను గూర్చి నేనేమిఅడిగెదనని ఆలోచించుము. సరియైన ప్రశ్నలడుగుటను గూర్చి ఇంతకంటె ఎక్కువ నేను నొక్కి చెప్పలేను.

**2. వ్యాఖ్యానించుట**

గమనించుటలో మనము వాస్తవాలను, ప్రశ్నలను, తలంపులను ఇతరత్రా

సమాచారాన్ని కూడబెట్టెదము. మీ ప్రశ్నలన్నిటికి జవాబుగా కూడబెట్టిన ఈ సమాచారమంతటిని క్రమపరచి అర్థం చెప్పుటకై వ్యాఖ్యానించెదము. ఈ సమయమందును మీ ప్రశ్నలను వ్రాసుకొనుట కొనసాగించవలెను గాని ఇపుడు ప్రశ్నలకు జవాబు చెప్పుటకు మొదలు పెట్టాలి. కాగితంపై వ్రాసుకొన్న ఒక్కొక్క ప్రశ్నకు వరుసగా జవాబు చెప్పుట కాదు గాని వ్యాఖ్యానించుటకు ప్రయత్నిస్తుండగా ఆ ప్రశలన్ని సులువుగా తేలిపోతాయి. మీరు ప్రశ్నించి ఉండకపోతే ఆ జవాబులను మీరు గమనించకయే దాటవేసియుందురు. ప్రశ్నలు మీ మనసుననుండగా వ్యాఖ్యానిస్తున్న ఈ ప్రయత్నంలో వాటి జవాబులు తేటపడును. అలాగే ఒక పరిశోధకుడును మరియు శాస్త్రవేత్తయు వారు సేకరించిన సమాచారమంతటి నుండి అర్ధవంతంగా ఒక ముగింపునకు వచ్చెదరు.

బైబిల్ అధ్యయనములో దీనినెలా చేయగలము? బైబిల్‌ను అర్థం చేసుకొనుటకు నీవు రచయిత స్థానంలో నిలిచి ఆయన మనస్సును చదువుటయే తాళపు చెవి – ఆయన ఏమి ఆలోచిస్తున్నాడు ? ఎందుకిలా వ్రాసాడు ? ఈ మాటకు ఆయన అర్థం ఏమిటి ? బైబిల్ మన కొరకే గాని సూటిగా మనకు వ్రాయబడలేదు. రచయిత బ్రతికిన దినాల్లో జీవించిన ప్రజలకు వ్రాయబడెను. ఒక లేఖన భాగం ఏమి బోధిస్తున్నదాయని తెలుసుకొనుటకు వారి దృష్టిలో దానిని చదువవలెను. వ్రాయబడిన దానిని వారెలా అర్థం చేసుకున్నారు ? వ్రాయబడిన దానిని మనము ఎలా వ్యాఖ్యానించగలమో యనునది వారి సంస్కృతి మరియు చారిత్రక వృత్తాంతములపై ఆధారపడియున్నది. ప్రజలకు ఆ రచయిత ఏమి తెలియజేస్తున్నాడో వ్రాయబడిన భాగమునకు ఒకే

అర్థముంటుంది. గనుక వారి కోణంలో నుండి దానిని వ్యాఖ్యానించుట చాలా ప్రాముఖ్యమైనది.

బైబిల్‌ను వ్యాఖ్యానించుటకై లేఖన భాగము ముందు వెనకాల వ్రాయబడిన దానిని అర్ధము చేసుకొనుటకు జాగ్రత్తపడుము. ఒక విషయాన్ని గూర్చి మాటలాడుతున్న లేఖన భాగములను గమనించెదము. ఎవరు వ్రాసిరి, ఎవరికి వ్రాయబడెను, ఎప్పుడు వ్రాయబడెను మరియు ఈ లేఖనభాగమందేమి సంభవించెనను విషయాలను అర్ధం చేసుకొనుటకు జాగ్రత్తవహించుము. ఇతర పుస్తకములవలె బైబిల్‌ను కూడా అక్షరార్థంగా వ్యాఖ్యానించెదము. పద్యభాగమునకు వేరుగా చరిత్రను మరియు ఉపమానములకు వేరుగా సిద్ధాంతములను మనము వ్యాఖ్యానించెదము (ఇంకా వివరములకై జెర్రీ స్మోయర్ గారి 'బైబిల్‌ను అధ్యయనం చేయుట అను పుస్తకమును చదువుము).

**3. అన్వయింపు**

నీవు అధ్యయనం చేసి నేర్చుకొనుటలో ఉద్దేశ్యమేమనగా, ఆ సత్యాలను నీ జీవితంలోని అవనరమైన అంశాలకు అన్వయించుటయే. బైబిల్ అధ్యయనమునందు నీవు ప్రార్థనపూర్వకముగా దేవుని ఆత్మ స్వరమునకు చెవియొగ్గుట చాలా ప్రాముఖ్యము. ఆ లేఖనభాగంలోని సత్యాలను అన్వయించుకొనుటకు ఆయన నేర్పించును. నీవు నేర్చుకున్న సత్యాలు నీకెలా వర్తించునో దేవుడు చూపించులాగున ఆయనకు ప్రార్థించుము. ఆ లేఖన భాగంలో నీవు విధేయత చూపుటకు ఏదైనా ఆజ్ఞ లేదా వెంబడించుటకు

ఏదైనా మాదిరి ఉండవచ్చును, విడిచిపెట్టవలసిన పాపమేదైనా లేదా అంగీకరించవలసిన సవాలేదైనా ఉండవచ్చును, నేర్చుకోవలసిన క్రొత్త బోధ, జ్ఞాపకముంచుకొనవలసిన వాగ్ధానము లేదా చేయవలసిన ఏదైనా పని ఉండవచ్చును బహుశా నీవు కంఠత చేయు లేదా దేవుడు ప్రార్థించమని కోరుతున్న విషయమేదైనా ఉండువచ్చును. ఇవ్వన్నియూ ఒకే లేఖన భాగంలో నీవు కనుగొనకపోయిననూ దేవుడు ఈ లేఖనభాగంలో నీ కొరకు దాచియుంచిన దానిని చూపించమని ప్రార్థించుము.

**లేఖనాలను కంఠతచేయు అంశములు**

ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఇది చాలా ప్రాముఖ్యమైనది (కీర్త 119:11). అవి నీ జీవిత భాగమై నీ ఆలోచనను మార్చివేయును. నీకు అవసరమైనపుడు దేవుడు వాటిని మనసుకు తెచ్చును. యేసు శోధించబడినపుడు సాతానుని జయించుటకు ఆయన వాక్యమును ఎత్తిచూపెను (మత్త 4:1-11). ఎదిరించుటకుగల మన ఏకైక ఆయుధం దేవునిఎాక్యమనిఏాలుచెబుతున్నాడు( ఎఫె6 :17).దేవునిఎాక్యం కంఠత చేయుట ఎంత ప్రాముఖ్యమైనదో నేనింతకంటే ఎక్కువ నొక్కిచెప్పలేను. ప్రతి విశ్వాసి లేఖనాలను కంఠత చేయాలి. నీవు ఇతరులు ఆధ్యాత్మికముగా ఎదుగునట్లు ప్రోత్సహిస్తునపుడు ప్రాముఖ్యమైన లేఖనాలను కంఠత చేయమని ప్రోత్సహించుము. ఏ లేఖనాలను మొదలు పెట్టవలెనో తెలియకపోయినచో వీటిని ఆరంభించుము:

కీర్త 119:11 ఫిలి 4:6 తిమో 3:16-17:1 యోహా 5:11-12

యోహా 16:24 1 కొరి 10:13, 1 యోహా 1:9, సామె 3:5-6,
2 కొరి 5:17, రోమా 12:1, యోహా 15:7, ఎఫె 2:8-9

**శిష్యరికము : బైబిల్‌ను ఎలా అధ్యయనము చేయవలెనో ఒకనికి నేనెలా నేర్పించగలను ?**

మొదటిగా, నీవును బైబిల్‌ను అధ్యయనం చేస్తూ లేఖనాలను కంఠత చేయుము. క్రొత్త విశ్వాసులతో కలిసి బైబిల్ తెరచి పైన చూపించినట్లు క్రమ క్రమముగా వారితో అధ్యయనం చేయుము. వారు సరిగా అలవర్చుకొను వరకు తగినంత సమయం తీసుకొనుము. నీవు చేయుటయేగాకవారునుచేయునట్లుఅ వకాశమిమ్ము.వారినిదీ నికై క్రమముగా కలుసుకొనుము. స్వతహాగా వారు అధ్యయనం చేసి మీరు కలిసినపుడు వారి ప్రశ్నలను లేదా వారు కొనుగొనిన సత్యాలను తీసుకొని రమ్మని చెప్పగలరు. సహనముతో ప్రోత్సహించుము. నీవు ఈ సంగతులన్ని వారికి నేర్పించిన తరువాత కూడా పదే పదే వారు బైబిల్ అధ్యయనమును ఎలా చేస్తున్నారో అడిగి తెలిసికొనుము.

# 6. మాటలాడుట నేర్చుకొనుట

## (దేవునితో నేనెలా సంభాషించగలను?)

వారిని బాగుగా చూస్తున్నవారితో ఆరోగ్యవంతమైన పిల్లలు మాట్లాడుటకు ప్రయత్నించుట సాధారణమైనదే. వారు మాట్లాడుట కంటె ముందు వారు ఏడ్చి మరియు సైగలు చేసి వారెలా తలస్తున్నారో ఇతరులు తెలుసుకొనునట్లు చేస్తారు. సాధ్యమైనంత త్వరలోనే వారు మాటలను ఉపయోగించడం ప్రారంభిస్తారు. అలా చాలా కాలం నుండి వారు మాట్లాడటం ద్వారా సంభాషించగలగుతారు.

అటువలెనే ఆధ్యాత్మికంగా జన్మించినవారును శిశువులవలె దేవునితో సంభాషించుటకు ఆశ గలిగి యుండవలెను. ప్రార్ధించుటను నేర్చుకొనుట ఆధ్యాత్మిక అభివృద్ధికి అత్యవసరము. ప్రార్ధన బహు బలమైనది (యోహా14:13-14, 15:7, 16, మార్కు 11:24, 11:22-24, లూకా 11:9-10, 1 యోహా 5:14 యిర్మి 33:3). దేవునితో ప్రార్ధించుట ఒక మంచి స్నేహితునితో మాట్లాడుట లాంటిదే. అది అంత సులువైనది. ఒకరిని నీవు ఎంతగా ఎరిగియుంటావో వారితో మాటలాడుట అంతగా సులవైపోతుంది. ఇది దేవుని విషయములోను సత్యమే. అవసరాన్ని బట్టి ప్రార్ధనలో మనము అనేక అంశాలను చేర్చవచ్చును.

**1. ఒప్పుకొనుట** (1 యోహా 1:9, కీర్త 66:18, 51:1) అనగా అసలు సమస్య నీ పాపమేనని దేవునితో ఏకీభవించుటయే (నీ తప్పిదమో లేదా ఇతరుల

తప్పిదమో కాదు). ఒప్పుకొనిన తరువాత దేవుని క్షమాపణను అంగీకరించుము (దాని 9:9, 19, కీర్త 130:4 86:5, 99:8, 103:3, ఆమోసు 7:2), కేవలం దేవుడు మాత్రమే పాపములను క్షమించగలడు (మార్కు 2:7, 11:25, లూకా 5:24, మత్త 6:14, కొల 3:13). దేవుడు పాపమును దాటవేయడు, ఆయన దానిని క్షమిస్తాడు, ఎందుకనిన యేసు సిలువలో పాపపరిహారర్థమై తన రక్తాన్ని చిందించాడు (హెబ్రీ 9:22, ఎఫె 4:32, 1:7, 1 పేతు 2:24, 3:18, లూకా 24:46-47, కొల 1:14, యోహా 19:30). ఈ క్షమాపణ అందరికి దొరకును (యెష 53:6, కొల 2:13, రోమా 8:1) నీవునీ పాపమును ఒప్పుకొన్నపుడు దేవుడు దానిని క్షమిస్తాడు. అనగా దానిని తుడిచివేస్తాడు (యెష 48:25, 1:18, 4422, అపో 3:19, కొల 2:14, కీర్త 32), తన వీపు వెనకాల వేసుకుంటాడు (తన వీపును తానే చూసుకొనగలవాడెవడును లేడు - యెష 38:17, యిర్మీ 31:37), దానిని మరచిపోతాడు (హెబ్రీ 8:12, 10:17, యెష 43:25, యిర్మీ 31:34), మరలా కనుగొనబడకుండునట్లు దానిని తుడిపివేస్తాడు (యిర్మీ 50:20), మధ్యాహ్నమును కరిగిపోయే ఉదయపు మంచువలె దానిని కనబడకుండా చేస్తాడు (యెష 44:22, యోహా 20:31) మరియు సముద్రపు లోతైన క్రింది భాగాలకు దానిని క్రాక్మివేస్తాడు (మీకా 7:19), అది మరి ఎన్నటికిని కనబడదు (ప్రక 21:10).

**2. స్తుతి** (కీర్త 34:1-8, 48:1, హెబ్రీ 13:15) అనగా దేవుడు ఎవరో ఆయన ఏమైయున్నాడో వర్ణిస్తూ ఆయనను మహిమపరచుటయే లేదా ఘనపరచుటయే స్తుతి. దేవుడు చేసిన కార్యాలకై ఆయనకు కృతజ్ఞతలు

చెల్లించుటవ ంరియుస్తుతిచెల్లించుటవేరువేరు.ని త్యత్వమంతయూ ఆయనను మనము స్తుతియించుచునే యుందుము గనుక దానిని ఇపుడే ప్రారంభించా ! దేవుడు మన స్తుతులయందు ఆనందించును (కీర్త 22:3, హెబ్రీ 13:15). స్తుతయించుటలో శక్తిగలదని బైబిల్ సెలవిస్తుంది (కీర్త 22:3). సుత్తి మాట ద్వారాను పాట ద్వారాను చెల్లించవచ్చును. బలమైన స్తుతిని నీ జీవితమందు అభివృద్ధి చేసుకొనుటకు నిశ్చయించుకొనుము (ఫిలి 4:4, హెబ్రీ 13:15). ఈ క్రింది లేఖనభాగములు చదివి వాటిని స్తుతి ప్రార్ధనలుగా మార్చుకొనుము - నిర్గ 15:1-2, ద్వితి 10:21, 32:3-4, 43, 1 సమూ 2:1-2, 2 సమూ 22:4 50, 1 దిన 16:9, 25, 31, 29:10-12, 2 దిన 5:12-14, 20:21-22, 27, కీర్త 8:1-2, 4:1-3, 6-9, 150:1-6, యోష 25: 1-9, 38:18-19, 60:18, దాని 31:21, యిర్మీ 20:13, హబ 3:17-19, జక 9:9, లూకా 1:46-47 10:21, యోహా 4:23-24, ఎఫె 1:3, యూదా 25, ప్రక 410-4 5:5, 12-13, 15:3-4.

**3. కృతజ్ఞతలు సమర్పించుట** (కీర్త 116:12, ఫిలి 4:6, 1 థెస్స 5:18)
నీజీ వితములో( ఇతరులజీ వితంలోకూడా)దేవుడుచేసిన,చేస్తున్న మరియు చేయబోతున్న మేలులకై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుటను కృతజ్ఞతలు సమర్పించుట అందురు. మనము ఇతరులకు చేసిన సహాయానికి వారు కృతజ్ఞతలు చెప్పుటను మెచ్చుకొన్నట్లుగా దేవుడు కూడా అలా సంతోషించి మనలను అభినందించును. కృతజ్ఞతలు చెల్లించుటలో నిర్ధిష్టముగానుండుము.

దేవుడు మనకు మంచి చేయునని మరియు ప్రతి ఈవియు ఆయన నుండే కలుగుతున్నవని జ్ఞాపకముంచుకొనుము (రోమా 8:28). గనుక ప్రతిదాని విషయమై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుడి !

**4 విజ్ఞాపనలు** (కీర్త 28:9, యాకో 5:14-70, 1 తిమో 2:1-4 1 సమూ 12:23)

విజ్ఞాపన యనగా ఇతరుల కొరకు ప్రార్థించుట. ఇతరుల కొరకు ప్రార్థించి పొందిన జవాబులను గుర్తించునట్లు ప్రార్థన మనవుల పట్టిని వ్రాసుకొనుట మంచిది. జవాబు పొందిన వాటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుడి. దేవుడు మన ప్రార్థనలన్నిటికి జవాబు దయచేయునని జ్ఞాపకముంచుకొనుము. జవాబు అవునని (ఇపుడు) వేచియుండమని (భవిష్యత్తు) లేదా కాదని (ఎప్పటికిని) ఇవ్వబడవచ్చును. ప్రతి ప్రార్థన వీటిలో ఏదో ఒకటిని జవాబుగా పొందును. దేవుడు సమస్తము చేయగల సమర్థుడు, అయిననూ మనము ఆయనను ఏమి చేయమని కోరుతున్నామో దానినే చేయుటకు ఆయన ఎల్లపుడు అంగీకరించడు (దాని 3:17). గనుక మీరు ఇతరుల కొరకు ప్రార్థించునపుడు దేవుడు ఎలా ప్రార్థంచమని కోరుతున్నాడా యని సున్నితంగా ఆలోచించుడి. ఏదో ఒక పరిష్కారాన్ని ముందుగానే ఊహించి దానికొరకే ప్రార్థించకండి. మీ పరిష్కారం కంటెను దేవుడు మంచిదైన మరొక పరిష్కారాన్ని చూపవచ్చును. దేవునికి పరిష్కారాలను చూపుతూ ప్రార్థించకండి, గాని సమస్యలను చూపుతూ ఆయన నుండి సరియైన పరిష్కారము పొందునట్లు ప్రార్థించండి. నీ జీవితములోని పరిస్థితులను ఆయన సరిచేయునట్లు ప్రార్థించిన యెడల జవాబు

పొందగలము. చాలా సార్లు అడ్డుగా నిలిచిన వాటిని తొలగించుట కంటె వాటిని అధిగమించుటకు లేదా సహించుటకు ఆయన మనకు తన కృపనిచ్చును (2 కొరి 12:7-10). ఇతరల కొరకునూ మరియు నీ కొరకునూ ప్రార్థించునపుడు ఆ అవకాశాన్ని నీ ప్రార్థనలలో చేర్చుము.

**5. మనవులు** (యాకో 4:2, హెబ్రీ 4:15-16, యోహా 15:7)

నీ అక్కర కొరకు దేవుని అడుగుటనే మనవులు అందురు. ఇది న్యాయబద్ధమైనదే. మన కొరకు మనమే ప్రార్థించుటకు యోగ్యులము కామని లేదా ఎల్లప్పుడు మనకొరకై ప్రార్థించుట సరికాదని తలంచకూడదు. పైన విజ్ఞాపనలను గూర్చి చెప్పిన మాటలన్ని ఇక్కడ వర్తించును. మనము అడుగవలసినవి కొన్ని యున్నవని బైబిల్ సెలవిస్తున్నది : గ్రహించు మనస్సు (1 రాజు 3:7, 9), ఇతర విశ్వాసులతో సహవాసము (ఫిలో 4-6), క్షమాపణ (కీర్త 25:11, 18, 20), నడిపింపు (కీర్త 25:4-5, 27:11), పరిశుద్ధత (1థెస్స 5:23) ప్రేమ (ఫిలి 1:9-11), దయ (కీర్త 6:1-6), బలము (ఎఫె3:16), ఆత్మీయ ఎదుగుదల (ఎఫె 1:17-19) మరియు దేవుని చిత్తాన్ని (గపొంచి దానిని వెంబడించుట (కొల 4:12). నీ కొరకై నీవు ప్రార్థించుచుండగా దేవుని వాగ్ధానములను జ్ఞాపకము చేసుకొనుము. దేవుడు మనలను మరిచిపోడని (యెష 49:15), ఆయన తోడు దూరంకాదని (యోహా 1:5), మనము ఏమి చేయవలెనో దానిని చూపించుని (1 సమూ 16:3), మనకు సహాయము చేయునని (యోష 41:10) మరియు మనలను బలపరచునని (యెష 41:10) వాగ్ధానం చేసాడు.

**6. వినుట** (1 సమూ 3:10, హెబ్రీ 1:1-2, 3:15, కీర్త 62:5, 46:10)

మంచి సంభాషణ రెండు వైపులగల త్రోవలాంటిది. కొన్ని నిమిషములు మౌనముగా నుండి దేవుడు నీతో మాటలాడుటను వినుము. దినమెల్ల అలా చేస్తుండాలి. ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. నీవు దేవుని విషయాలను తెలియజేయుట లేదా దేవుడు నీకు విషయాలను బయలుపరచుట, నీవు నీ మనస్సునందు మౌనముగా నుండుట వలన నీ అక్కర కొలది ఆయన నీకు తలంపులను, ఆలోచనలను మరియు గ్రహింపును కలుగజేయనిమ్ము ఆయన నడిపింపునకై సున్నితముగా స్పందించుము. ఏ సంబంధము లోనైనా, ఆ వ్యక్తిని నీవు బాగుగా ఎరిగిన కొలది మీ ఇరువురి మధ్యన సంభాషణ బాగుగానుండును. క్రొత్త వారితో లోతైన, బలమైన సంభాషణ క్లిష్టమైనదే, గాని వారితో నీవు ఎక్కువ సమయం గడిపిన కొలది వారితో బాగుగా సంభాషణ చేయగలవు. ఇది దేవుని విషయములోను వాస్తవము. ఇది అభివృద్ధి చెందుటకు సమయం పట్టగల ఒక కళనే. నీవు దీనిపై పనిచేయకుండిన యెడల ఇది పనిచేయదు ! (దేవుని స్వరమును వినుటకై 12వ అధ్యాయము చదువుము).

**జవాబు దొరకని ప్రార్ధన**

మీరు అడుగువాటన్నిటిని చేయవలెనని మరియు ఆయన ఏమి చేయవలెనో దేవునికి బోధించుట ప్రార్ధన కాదు. ప్రార్ధన అనగా సమస్యను దేవునికి చెప్పుకొని మనకు ఏది మంచిదో నిర్ణయించునట్లు ఆయనను కోరుట. సమస్యను గాక పరిష్కారాన్ని ప్రార్ధనలో దేవునితో చెబుతున్నావా ? ఏది

సరియైన పరిష్కారమో దేవుడు నిర్ణయించనీయుము. తన శరీరములో ముల్లు ను తొలగించమని పౌలు ప్రార్థించెను. గాని దేవుడు దానిని తీసివేయలేదు. ఎందుకనిన దానిని అలాగే ఉంచుటకు దేవునికి ఒక మంచి కారణముంది (2 కొరి 12:1-10). దేవుడు తగిన మార్గములో జవాబు ఇవ్వగలడని ఆయనను నమ్ముడి.

మన జీవితములోని పాపము వలన దేవునితో మన సంబంధము తెగిపోతుంది. ఈ పాపము సంభాషణకు అడ్డుగానుంటున్నది. స్వార్ధము (యాకో 4:2-3), గర్వము (యోబు 35:12-13), అవిధేయత (1 యోహా 3:22), ఇతరులను క్షమించకపోవుట (మార్కు 11:23), కరుణించక పోవడం (సామె 21:13). మరియు మీ భాగస్వామితో సరిగా జీవించకపోవుట (1 పేతు 3:7) యనునవి అన్నియూ నీకును దేవునికిని మధ్యగా వచ్చి ప్రార్ధనలకు అడ్డుగా నిలుచును.

### ప్రార్ధన వాగ్ధానములు

ప్రార్ధన విషయములో దేవుడు అద్భుతమైన వాగ్ధానముల నెన్నిటినో మనకు దయచేస్తున్నాడు. మీరు ప్రార్థించుచున్నపుడు వీటిని వినియోగించండి. మీకు బలముగా తట్టువాటిని కంఠత చేయండి. మత్త 7:7-11, 21:22, యోహా 14:13-కేడ్కర:14-15, 15:7, యిర్మి 33:3, 29:12, మార్కు 11:24, యాకో 4:2-3, 1 యోహా 3:22, 5:14-15.

**శిష్యరికము :** నూతన విశ్వాసి ప్రార్థించునట్లు నేనెలా నేర్పించగలను ?

శిష్యులు ఇదే ప్రశ్నను అడుగగా యేసు ప్రార్థించుట ఎట్లో వారికి నేర్పెను (మత్త 6:9–13). నీవును ఆలాగు చేయుము. మీరు సమయము గడుపునపుడెల్లా ప్రార్ధనతో ప్రారంభించి, ప్రార్ధనతోనే ముగించుము. ఇతర సమయాల్లో ప్రత్యేక అవసరతలేమైన ఏర్పడినపుడును కలిసి ప్రార్థించండి. నీవు దేవునికి ప్రార్థించినపుడు బిగ్గరగా, సాధారణంగా మరియుసహజంగాదేవునితోమాట్లాడునట్లు ప్రార్థించండి,మరియు వారును అలాగు చేయునట్లు ప్రోత్సహించండి. దినములో ఒక సమయాన వీలుకలుగజేసుకొని దేవునికి ప్రార్థించుటకు తల్లిదండ్రులు పిల్లలతో సమయము గడుపవలెను. ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుట లేదా నీ అవసరతల కొరకైనా లేదా మరొకరి అవసరతల కొరకైనా ప్రార్థించండి. మీరు మేలు పొందిన తరువాత కృతజ్ఞతలు చెప్పుటకు ఎల్లపుడు జాగ్రత్తపడుడి. మీరు చెప్పునది మరియు చేయునదంతటిలో మాదిరిని చూపండి.

# 7. నడుచుటకు నేర్చుకొనుట

## (జీవితములో క్రైస్తవుడనుగా ముందుకు సాగుటకై నేనెలా నేర్చుకొనగలను?)

నడక నేర్చుకొనుటకై ఒక శిశువుకు ఎంత వయసు ఉండవలెను ? 12 నెలలు ? 15 నెలలు ? ఒకవేళ వారు 5 సంవత్సరముల వరకు నేలన పాకుతున్నట్లైయితే? ఆరోగ్యవంతులైన పిల్లలందరూ నడుచుట సర్వసాధారణమే. నడత నేర్చుకొనుటకు సమయం మరియు శ్రమను వెచ్చించాలి. నిలకడగా అలవాటు చేసుకుంటే తప్ప అది అంత సులువుగా మరియు త్వరగా రాదు. పిల్లలు ఒక్కొక్క అడుగువేస్తూ నడవ నేర్చుకుంటారు. నిటారుగా నిలబడుట, సమయ పాలన మరియు బలము నెమ్మదిగా వచ్చును. చాలాసార్లు వారు పడిపోతూ మరలా లేచి ప్రయత్నించవలసినదే.

అధ్యాత్మికముగా నడవ నేర్చుకొను తన బిడ్డలు ఈలాగే చేయవలెనని దేవుడు కోరుతున్నాడు. మనము ఆత్మానుసారముగా నడుచుకొనవలెనని ఆయన కోరుతున్నాడు, గలతీ 5:16, 25. దైవభక్తిని కలిగి నెమ్మదిగా ఒక్కొక్క మెట్టు మనము జీవితములో ముందుకు సాగుట నేర్చుకొనవలెను. దేవుని సంతోషపరచగల మరియు మహిమపరచగల జీవితాలను మనము అనుదినము కొనసాగించవలసియున్నది. మనకు మనమే గాక అదుపు, సమయపాలన మరియు బలమును పరిశుద్ధాత్మ నుండి పొందుకొనగలము. ఉత్తమమైన దానిని చేసి మనకై మనమే స్వతహాగా క్రైస్తవ జీవితాన్ని కొనసాగించగలిగితే, దేవుడు తన ఆత్మను పంపించుటకు హేతువేమి లేదు. పరిశుద్ధాత్మ శక్తివలననే మనము ఆయన కోరినట్లు నడుచుకొనుటకు ఏకైక మార్గమని, ఆయన

సహాయముువ ఎనకుఎ ంతైనాఅ వసరమన్నస ంగతిద ేవుడికిబ ాగుగా తెలియును.

## త్రిత్వము

మన విశ్వాసములలో దేవుడు త్రిత్వము అనగా ఒకటైయున్న ముగ్గురు వ్యక్తులు అను సంగతి ప్రాముఖ్యమైనది. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మయైన దేవుడు ముగ్గురు వేరైన వ్యక్తులుగా దేవుడు ఉనికిని కలిగియున్నాడు (ఆది 1:26, మత్త 28:19, 2 కొరి 13:14). అయితే ఆ ముగ్గురు ఒకే దైవుడై యున్నాడు (ద్వితి 6:4). ముగ్గురు ఒక్కడే మరియు ఒక్కరిలో ముగ్గురు లేదా మూడు ఒకటే మరియు మూడు ఒకటి కాగలవన్న లెక్క గణిత శాస్త్ర సూత్రాల ప్రకారం మన మనసుకు లేదా మెదడుకు అంతు చిక్కనిదైననూ, ఈ రెండు సత్యాలు బైబిల్‌లో బోధించబడినవి. దేవుడు ఒక్కడే, కాని దేవత్వమునందు ఆయన ముగ్గురు వ్యక్తులుగా నిత్యత్వము నుండి సమానులుగా ఉనికియుందున్నాడు. దేవుడు తన త్రిత్వమందు ఒకటైయున్నను తన ఉనికియందు ముగ్గురు వ్యక్తులుగానున్నాడు.

## పరిశుద్ధాత్ముని కృత్యములు

రచయితలు దైవావేశము వలన లేఖనాలను వ్రాయుటకు ప్రత్యక్షత నిచ్చిన పరిశుద్ధాత్ముడే బైబిల్ గ్రంథకర్తగానున్నాడు. (2 పేతు 1:21, 2 తిమో 3:16). పాత నిబంధన కాలంలో భక్తుల జీవితాల్లో మరియు పరిచర్యలలో అవసరమున్న ప్రత్యేక సమయాలలో పరిశుద్ధాత్ముడు వారిపైకి దిగివచ్చి వారిని

ఆత్మచేత నింపెను. ఆయన శక్తియందే యేసు అద్భుతములను మరియు పరిచర్యను చేయగలిగాడు, ఆయన భువికి దిగివచ్చినపుడు స్వచ్ఛందంగా యేసు తన దైవత్వపు శక్తి సామర్థ్యాలను ప్రక్కన బెట్టాడు (ఫిలి 2:7). ఈనాడు ఆయనే పాపమును అడ్డగించుచున్నాడు (2 థెస్స 2:7), లోకమును పాపము విషయంలో ఒప్పింపజేస్తున్నాడు (యోహా 16:8-9) మరియు విశ్వాసులను ముద్రిస్తున్నాడు (సంచకరువుగా), 2 కొరి 1:22, ఎఫె 1:13, 4:30. రక్షింపబడిన క్షణము నుండి ప్రతి విశ్వాసి జీవితంలో నివసిస్తున్నాడు. (యోహా 7:37-39, 1416-17, 1 కొరి (6:19-20), విశ్వాసులు వారి జీవితములో వలింప (సత్క్రియలు) జేస్తున్నాడు (గలతి 5:22-23) మరియు విశ్వాసులందరికి క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మమిస్తున్నాడు (1 కొరి 12:13). అతడు వారికి దేవుని వాక్యాన్ని బోధిస్తూ మరియు జ్ఞాపకము చేస్తూ ఆయన విశ్వాసులకు త్రోవచూపుతూ నడిపిస్తున్నాడు (యోహా 14:26). సర్వ శరీరమునకు సేవ చేయునట్లు ఆయన ప్రతి విశ్వాసికి ఆత్మవరముల నిచ్చును (1 కొరి 124-183).

ఆత్మపూర్ణులమై యుండవలెనని మనము ఆజ్ఞాపించబడ్డాము (ఎఫె 5:18). దేవునికి మనలను మనము సంపూర్ణముగా ఎల్లప్పుడు అప్పగించుకొని (గలతి 5:16, 25) ఏ పాపమైననూ లేదా ఏ అవిధేయతయైననూ మన జీవితములో ఉండకుండ చూచుకొనుటకై ఆజ్ఞాపించబడ్డాము (ఎఫె 4:30, 1 థెస్స 5:19). ఆత్మానుసారముగా నడుచుట ఎట్లు ?

ఆత్మానుసారముగా నడుచుట ఎంత ప్రాముఖ్యమో పౌలు వ్రాసాడు (గలతి

5:16, 25). మనము ఆలోచించు మరియు చేయు ప్రతిదానిలో దేవుని ఆత్మ మనలను నడిపించునట్లు మరియు త్రోవచూపునట్లు ఒప్పుకొనుటయే దీని అర్థము. అది మనము ఎలా చేయగలము ? ఆత్మపూర్ణులమై యుండవలెనని బైబిల్ ఆజ్ఞాపిస్తుంది (ఎఫె 5:18). ఆత్మపూర్ణులమై యుండుట అనగా మనము దినదినము పరిశుద్ధాత్మను అంతకంతకు ఎక్కువగా పొందుకొన ప్రయత్నించుట కాదు. దేవునికిని ఆయన ఆత్మకును మనలను మనము ఎక్కువగా మరియు సంపూర్ణముగా అప్పగించుకొనుటయని దీని అర్థము. మీరు యేసుని రక్షకుడిగా అంగీకరించినపుడుప ారిశుద్ధాత్ముడువీ ంలోని లిచిఈ బ ాహామిపైవీ ంరు జీవించు కాలమెల్ల మీతోనే వసియించును. ఇది ఒక చేతి తొడుగు (గ్లాసెస్) లో మీ చేతులుంచినట్లుగా ఉంటుంది. మీ చేతులు ఆ తొడుగులో ఉన్నాయి గాని మీ చేతులు ఆ తొడుగును నింపలేదు. ప్రతి వేలు ఆ తొడుగు సందులలో చేరి  దానిని పూర్తిగా మీ చేతులు నింపవలెను. అలాగుననే దేవుని ఆత్మ మనలను నింపును. ఆ తొడుగు ఏ పని చేయుటకు తయారు చేయబడినదో దానిని చేయుటకై అది పూర్తిగా చేతులచేత నింపబడాలి. దేవుడు ఆశించు జీవితములను మనము వెంబడించునట్లు మనము పూర్తిగా ఆయన ఆత్మచేత నింపబడాలి. పరిమితులు విధించకుండా మన జీవితంలో ప్రతి భాగాన్ని ఆయన స్వాధీనం చేయాలి.

దేవుని ఉచిత రక్షణను అంగీకరించుట యనునది ఒక విశ్వాసపు తీర్మాణం. ఇది చేసినవాడు ఒక క్రైస్తవుడై నిత్యజీవపు నిశ్చయతను కలిగియున్నాడు. తదుపరి మరొక తీర్మాణం చేయవలసియున్నది. ఎవరి కొరకు నీవు జీవించెదవు. అహం లేదా యేసు ? మనము చేయునదంతటిలో ఆయన

వలెనుండుటకై యేసు శిష్యులముగా జీవించునట్లు సమర్పించుకొనుటయే ఈ రెండవ తీర్మానం (వముత్త16:24-26, లూకా 9:23, లూకా14:25-33). మన జీవితంలో యేసునకు ప్రథమ స్థానమిచ్చుటకై ఈ తీర్మానము తరచుగా నూతనపరచబడాలి. రక్షణ ఉచితముగా సులువుగా దొరుకును. దీనికి మనము వెచ్చించవలసినదేమీ లేదు, యేసే మన కొరకై మూల్యం చెల్లించాడు. మనము కేవలం దానిని అంగీకరించవలెను. కాని శిష్యుడగుటకు మనము వెల చెల్లించాలి. అనగా మన కొరకేగాక యేసు కొరకు జీవింతుననే సమర్పణ. ఇది ఖరీదైనది, దీనికి మన పాపపు కోరికలనన్నిటిని చంపివేసి దేవునికి విధేయత చూపు జీవితమును వెంబడించాలి.

పరిశుద్ధాత్ముడు మనలను నింపి నడిపించుటకు మనం ఒప్పుకొన్నపుడే ఇది సాధ్యమగును. ఆయన నడిపింపునకు మనము సున్నితముగా స్పందించాలి. ఈ విధంగానే మనము క్రైటస్తవులముగా జీవించగలము. రక్షణ క్రీస్తునందలి విశ్వాసము ద్వారానే మరియు క్రైస్తవ జీవితము కూడా ఆయనయందలి విశ్వాసము ద్వారానే కొనసాగును.

ఆత్మను మనము దుఖ పరచకుండవలెనని కూడా బైబిల్ హెచ్చరిస్తున్నది (ఎఫె 4:30). ఆత్మ బాదపడునట్లు ఏ చర్యను కూడా చేయకూడదని దీని అర్థం.పాపము, అవిధేయత లేదా దేవునితో సమయము గడపలేనంతగా తీరికలేకుండా పనిచేయుట ఇలా చేయును. ఇలా జరిగినపుడు ఆత్మ మనలను విడిచిపోడు గాని ఆ పావము ఆయన నడివింవులో మనము జీవించకుండునట్లును చేయును. అట్లు మనము ఆయన సన్నిధిని, శక్తిని మరియు కాపుదలను అనుభవించక ఆయనయందలి ఆనందమును కోల్పోదుము.

మనము హెచ్చరించబడిన ప్రమాదములలో మరొకటి, "ఆత్మను ఆర్పుటి (1థెస్స 5:19). ఆత్మను ఆర్పుట అనగా ఒక గొట్టము లేదా పైపు గుండా ఏదైనా ద్రవము సాఫీగా ప్రవహించకుండా దానిని వంచుట. మన అక్కరకొలది దేవుడు ఆశించినట్లు ఆయన ఆత్మ మనలను నింపి మనగుండా సాఫీగా ప్రవహించకుండునట్లున్న మన జీవితములో చోటుచేసుకున్న ఏదైనా పాపము లేదా అవిధేయత ఆత్మను ఆర్పివేయును.

యోహా 15:1-8లో యేసు ఈ విషయాన్ని గూర్చే మాటలాడినాడు. ఆయనయందు వారు నిలిచియుండవలెనని తన శిష్యులతో చెప్పాడు. దీని అర్థము వారు ఆయనతో సంబంధము కలిగి, తనకు సమీపంగా మరియు తనపై ఆనుకొని బ్రతుకుట. ఈ విధంగానే ఫలము ఉత్పన్నమగును. తీగలు దాక్షావల్లితో అంటుపడియుంటేనే తప్ప ఎంత దగ్గరగానున్ననూ ఫలమును ఉత్పత్తి చేయవు. పౌలు కూడా ఈ సత్యాన్ని సిలువ వేయబదుటితో సాదృశ్యపరిచాడు (గలతి 2:20).

డి.ఎల్. మూడీ గారు ఒకసారి ఒక విషయాన్ని ఇలా వ్యక్తపరిచాడు. తన పేక్షకులతో ఇలా అన్నాడు. "నా చేతిలోనున్న గ్లాసులో నుండి గాలిని నేనెలా బయటికి తీయగలనో నాతో చెప్పండి." అప్పుడు ఒక మనుష్యుడన్నాడు, "పంపు ద్వారా దానిని బయటకు పీల్చుము". కాని ఈ సువార్తీకుడన్నాడు, "అది దానిలో శూన్యమును కలుగజేసి గ్లాసును పగులగొట్టును." చివరిగా, అనేక సలహాల తరువాత మూడీగారు ఒక కాడను తీసుకొని నెమ్మదిగా ఆ గ్లాసును నీటితో నింపాడు. అప్పుడు ఆయన అన్నాడు, "గాలి అంతయూ తొలగించబడినది." తరువాత ఆయన, ఒక దేవుని బిడకు విజయమనునది

పాపపు అలవాట్లను బలముగా ఎదిరించుట వలన మనము పొందలేముగాని పరిశుద్ధాత్ముడు పూర్తిగా మనలను స్వాధీనపరచుకొనుటకు ఒప్పుకొనుట వలననే కలుగునని చెప్పాడు.

ఆత్మపూర్ణులై జీవించుటకు నీలో నివసిస్తున్న పరిశుద్ధాత్ముని బలము ద్వారానే తప్ప నీకై నీవు ఏమి చేయలేవని నీవు పూర్తిగా మరియు ఖచ్చితముగా ఒప్పించబడాలి. పరిశుద్ధాత్మ సాధికారత లేకుండా మనము పూర్తిగా నిస్సహాయతలోను మరియు నిరీక్షణ లేకుండాను ఉన్నామని బలముగా గుర్తించుటవలననే ఈ ఆత్మపూర్ణమైన జీవితము ఆరంభమగును.

ఒక క్రైస్తవుడు పరిశుద్ధముగా జీవించకుండా మరియు ఆత్మచేత నడిపించబడకుండా, క్రైస్తవుడై యుండవచ్చును. వాడు రక్షణను కోల్పోడు (అధ్యాయము 4 చూడుము). పాపము వలన దేవుడితో వాడి సహవాసం తెగిపోవును గాని వారు ఇంకను దేవుని కుటుంబమందే క్రైస్తవులై జీవిస్తున్నారు. వారు ఆత్మీయులుగాక శరీరసంబంధులని బైబిల్ తెలియజేస్తుంది. దేవుని ఆత్మగాక వారి పాపపు కోరికలే తమను నియంత్రించునట్లు కోరుకున్నారు (1 కొరి 3:1-3). అయితే దేవునితో మరలా సహవాసమునకు చేరుటకు నివారణ పశ్చాత్తాపము (1 యోహా 1:9) మరియు పాపము ఒప్పుకొని తన ఆత్మచేత నింపమని కోరుటయే (ఎఫె 5:18).

**శిష్యరికము : క్రైస్తవ జీవితమును కొనసాగించుటకై నూతన విస్వాసులకు నేనెలా నేర్పించగలను?**

నూతన విశ్వాసులకు సహాయము చేయుటలో అతి ప్రాముఖ్యమైన విషయము నీవు చెప్పునది మరియు చేయునదంతటిలో దైవభక్తినిగల జీవితమును వారికి మాదిరిగా చూపుము. ఆ జీవితము పైపై క్రియలవలనైనదిగాక హృదయాంతరంగములలో నుండి రావలెను. దానిని వారికి నొక్కి చెప్పుము. నీవైననూ లేదా నీ సంఘమైననూ చేయు ఏ కార్యములోను వేషధారణ లేకుండా జాగ్రత్తపడుము.

మనమందరము ధర్మశాస్త్రము చేతగాక కృపచేతనే జీవిస్తున్నామని వారికి జ్ఞాపకము చేయుము (రోమా 6:14). దానియందు నీవు మాదిరిని చూపుము. పరిశుద్ధాత్మను గూర్చి బోధిస్తూ ఆత్మచేత నడిపించబడుట యొక్క ప్రాముఖ్యత ఎంతో వారికి తలియజేయుము. త్రిత్వమును గూర్చి గాని లేదా పరిశుద్ధాత్మను గూర్చిగాని ఏవైనా ప్రశ్నలున్న యెడల వారికి జవాబు నివ్వండి. ఇంకా, బైబిల్‌ను ఎలా అధ్యయనం చేయవలెనో నీవు వారికి బోధిస్తుండగా, గలతి 5:16, 15, ఎఫె 5:18 మరియు గలతీ 2:20 లేఖన భాగములపై దృష్టిసారించి ఎలా క్రైస్తవ జీవితం కొనసాగించగలరో నేర్పించుడి.

ఇతరులు క్రైస్తవులుగా జీవించునట్లు వారిని శిష్యులుగా తీర్చుట యనేది ఎప్పుడు కొనసాగుతుండెడి బాధ్యత. వారి కొరకు ప్రార్థించండి, ప్రోత్సహించండి. వారే సంగతులను నేర్చుకుంటున్నారో బోధిస్తూ, వారు మాటలాడగా వినుటకు వేగిరపడి వారితో సమయము గడుపుము. వారడుగు ప్రశ్నలకు జవాబివ్వుము. వారు ఎదుగుటకై కావలసిన సలహాలిమ్ము. ఏది ఏమైననూ వారిని

ప్రేమించుము (యోహా 13:31-38).

# 8. తొట్రిల్లకుండా నడుచుట

## (జీవితములో నేను పడిపోకుండా నడుచుట ఎట్లు?)

పసిపిల్లవాడు నడుచుటకు నేర్చుకొనేటపుడు అతడు చాలా జాగ్రత్తగా ఉంటాడు. ప్రతి అడుగుపై దృష్టినిలిపి మెల్లిగా వెళతాడు. అదుపు తప్పి సులువుగా క్రిందపడుటకు ఆస్కారమున్నది. అతడు పెరుగుతూ, బలపడుతూ, అనుభవము పొందుతున్ననూ పడిపోవుటకు ప్రమాదము న్నది గాని అంత ఎక్కువగా పడిపోడు. తొట్రిల్లి పడిపోవుటకు ఎప్పుడు ఆస్కారమున్ననూ, సమయ పాలన మరియు జాగరూకత ఎక్కువ సార్లు పడిపోకుండా కాపాడును.

నూతన క్రైస్తవుని విషయములోను ఇది వాస్తవము. ప్రతిదీ తనకు క్రొత్తది గనుక నూతన విశ్వాసి తొట్రిల్లి పాపములో పడుట సులువే. ఆధ్యాత్మికముగా అదుపు కలిగియుండుటను అభివృద్ధి చేసుకొనుటకు సమయం పట్టును, గనుక ప్రతి కదలికపై దృష్టిసారించక దేవుని శక్తిపై ఆధారపడుము. ఒకడు ఎంతకాలము నుండి క్రైస్తవుడైయున్ననూ, తొట్రిల్లుటకు మరియు పడిపోవుటకు ఎల్లప్పుడు ప్రమాదమున్నది. మన క్రైస్తవ జీవితములో తొట్రిల్లకుండా నడుచుటకు యేసుపై మన కన్నులు నిలుపుటయే తాళపు చెవి.

ఒక వీధిలో నీవు నడుస్తున్నట్లుగా ఊహించుకొనుము. ఆ వీధి చివరన నున్న యేసు నొద్దకు నీవు వెళుతున్నావు. యేసువలె నుండుటయే నీ గురి. నీవు నడుచుచున్న వీధి చివరన దుకాణాల గదులు, దృష్టి మళ్లించగల కృత్యాలెన్నో యేసుపై నుండి నీ దృష్టిని మళల్లించగలిగే క్రియ ఏ

ఉండవచ్చును. అట్లు నీవు చేసినపుడు నీవు తొట్రిల్లి పడిపోవుదువు.

ఈ లోకపు ఆకర్షనలే మన దృష్టిని మళ్ళించగల విషయాలు. సాతానుడు మన మార్గములో శోధనలను కలుగజేస్తాడు. ఇంకా మన పాపస్వభావము సాధారణంగానే మనలను దేవుని మార్గము నుండి తప్పించ ప్రేరేపించును. మన కోరికలు మరియు అక్కరలు తీరునట్లు మన కొరకు మనమే జీవించుట మన సాధారణ దోరణి. న్యాయబద్ధమైన మన అవసరతలు తీర్చబడుటకై అక్రమమైన మార్గములో మనము ప్రయత్నించుదుము గనుక మనము పాపము చేయుచున్నాము. మనలను మోసగించుటకు సాతానుడు అబద్ధములను ప్రయోగించును (ప్రక 12:9) మరియు మనమందరము చాలా సులువుగానే వాటికి పడిపోవుదుము. ముఖముపై బోర్లపడువరకు అవి అబద్ధములని మనము గుర్తించలేము.

**శోధన**

పాపము చేయుటకు శోధించబడుటయే పాపముగా ఎంచబడదని మీరు జ్ఞాపకముంచుకొనుడి. యేసు శోధించబడ్డాడు (మార్కు 1:13, లూకా 4:1–13), కాని ఆయన ఎన్నడును పాపము చేయలేదు (హెబ్రీ 4:15). నీవు శోధించబడినంత మాత్రాన నీవు పాపము చేసినట్లు కాదు. శోదించబడినందులకే వశ్చాత్తావవడి దేవుడిని క్షమించమని అడుగనవసర ములేదు. మరియు దేవుడు మనము పాపము చేయునట్లు ఎన్నడును శోధింపడని జ్ఞాపకముంచుకొనుము (యాకో 1:13–15).

శోధించబడుట యనగా మీరు “వై” జంక్షన్ రోడ్డుపైకి వచ్చినట్లు, కుడికైననూ లేదా ఎడమకైననూ వెళ్ళుటకు నీకు అవకాశమున్నది. తప్పుడు మార్గము

సాతానుడు మనలను శోధించు మార్గము. అది పాపపు త్రోవ. దేవుడు తగిన నమయములో తన మార్గాన మనకు కావలసినవన్నియు అనుగ్రహించునని ఆయనను నమ్ముటకు బదులుగా, ఇప్పుడే మన అక్కరలు తీర్చబడునట్లు మన సొంత మార్గమును ఎన్నుకొందుము. మరొక త్రోవ మనలను పరీక్షించు మార్గము, మనము దేవుని యందు నమ్మిక యుంచి ఆయన మార్గాన జీవించుట వలన, ఆయన మన జీవితములో పనిచేయుచున్నాడని గ్రహించవలెనని ఆయన కోరుతున్నాడు. మనము లోబడునంతగా శోధన బలమైనదని సాతానుడు ఒక గొప్ప అబద్ధమును మనకు వినిపిస్తాడు. మనకు మనమై సహాయము చేసుకొనలేము, మనము ఎదిరించలేము, ఇది ఎన్నడును జరగదని బైబిల్ సెలవిస్తుంది (1 కొరి 10:18). మనము పాపము చేసినపుడు, దానిని మనము ఆయనకు ఒప్పుకొనే మార్గాన్ని దేవుడు దయచేసాడు (1 యోహా 1:9). తెలిసిన మన పాపమును ఒప్పుకొనిన యెడల, మన సమస్త పాపములు మరియు మనకు తెలియని పాపములను సహితం ఆయన క్షమించివేయును. అది న్యాయబద్ధమైనదే పాపమును "ఒప్పుకొనుటయే" మన వంతు. దీని అర్ధము దేవునితో ఏకీభవించుట, దేవుడు ఆ పాపమును గూర్చి ఎలా భావిస్తున్నాడో నీవును అలాగే ఆలోచించుట. నీ పాపము ఇతరుల తప్పిదము గాక నీ తప్పిదమేనని నీవు గుర్తించినపుడు, ఆ నేరమును నీవు అంగీకరించినపుడు, నీవు నీ పాపమును ఒప్పుకొనుచున్నట్లు. యేసు తన ప్రాణమునే బలిగొన్న ఆ పాపమును దేవుడు చూస్తున్నట్లుగానే ఆ దృష్టితోనే నీవును చూసెదవు. ఒక్కడు చేసిన ఒకే ఒక్కపాపము కొరకైననూ యేసు సిలువను చేరవలసినదే. అంత

భయంకరమైనది మన పాపము. దేవుడు దానిని ద్వేషించుట ఆశ్చర్యమేమి కాదు!

## శ్రమ

శోధనకు సమీపంగానున్న మరొక విషయము శ్రమ. మనము తొట్రిల్లి త్వరగా పడిపోవుటకు ఇతర ఏ విషయాలకన్నా ఇది మనకు ఎల్లప్పుడు కారణమగును. జీవితములో అన్ని సక్రమముగా గడిచిపోవలెనని రక్షణకు ముందు జనులు తలస్తారు. మరియు అట్లు జరుగనపుడు అది కేవలం దురద ృష్టమని నమ్మేవారు. సంభవించు ప్రతిదాని విషయంలో దేవుడు ఒక ఉద్దేశ్యము మరియు ఒక ప్రణాళిక కలిగియున్నాడని, మరియు సమస్తమును తన స్వాధీనములో నుంచుకొనియున్నాడని ఆలోచించరు. మనము పరిపక్వత చెందుటకై శ్రమలు మరియు బాధలు తమ పాత్ర నిర్వహిస్తున్నాయని వారు వాటిని అభినందించరు. దేవుడు మన జీవితములో సంభవింపజేయుచున్న ప్రతిదానికి లోబడుట చాలా ముఖ్యమైనది. అట్లు చేయని యెడల మనము ఆయననైననూ లేదా ఇతరులనైననూ నిందించెదము లేదా పరిస్థితులను మన సొంత చేతులలోనికి తీసుకొనెదము. అప్పుడు మనము తొట్రిల్లి పడిపోయిన వారమై, దేవుని సార్వభౌమ కృపను మరియు ఆయనను నమ్ముట ఆపివేసిన వారమగుదుము.

జీవితము పూర్తిగా శ్రమలు మరియు బాధలతో నిండియున్నది, అది చాలా మట్టుకు మనకు తగినదిగాక అన్యాయమైనదిగా కనబడును. ఎందుకు ఇవి సంభవించుచున్నవి ? ఈ ప్రశ్నకు నా దగ్గర ఒకే జవాబున్నది : “ఎందుకు

ఇవి సంభవించవలెనని ఆయన సెలవిచ్చాడో నాకు తెలియదుగాని ఆయన సెలవిచ్చాడు అంతే", చాలా విషయాలను నేను గ్రహించలేకున్నాను. పిల్లలెందుకు చనిపోవుదురో, క్యాన్సర్ వ్యాధితో తల్లులెందుకు బాధపడుదురో, యౌవనుల కారులు ప్రమాదములో ఎందుకు చెట్టుకు గుద్దుకొనినవో నాకు తెలియదు. చాలా విషయాలు నాకు తెలియవు. అయితే నాకు తెలియనంత మాత్రాన వీటికి జవాబులేదని కాదు.

కీడు సంభవించునని మనందరికి తెలుసు. యేసు సహితము వీటిని తేలికగా బోధించలేకపోయాడు. సిలోయేములో ఒక గోపురము కూలి 18 మంది చనిపోయిన సంగతి ప్రస్తావనకు రాగా (లూకా 13:4), బ్రతికున్న వారికంటే వీరేమి చెడ్డవారు కారని యేసు సూచించాడు (లూకా 13:4). తరువాత చనిపోయిన తన స్నేహితుడైన లాజరును చూసినపుడు యేసు కన్నీళ్ళు విడిచాడు. శ్రమలెందుకు వస్తాయో నాకు తెలియదు గాని దేవుడు అన్నిటిని తన స్వాధీనమున ఉంచుకొనియున్నాడని మరియు ఆయన అంతిమముగా అన్నిటిని మేలుకై ఉద్దేశించాడని నాకు తెలుసు. దేవుడు సర్వశక్తిమంతుడని, ఆయన సమస్తమును తన స్వాధీనమున నుంచుకున్నాడని చెప్పబడినది. దేవుడు 'ప్రేమయని మరియు కృపాసమృద్ధి గలవాడని మనకు తెలుసు. ఆయన పరలోకం విడిచి మనతో ఈ భూమిపై నివసించుటకు దిగివచ్చుట వలన మానవాళికైన తన ప్రేమ బుజువు చేయబడినది. గనుక ఆయన అంతిమముగా మన పాప పరిహారార్థమై సిలువలో ప్రాణముపెట్టి పరలోకమందు నిత్యము దేవుని యొద్ద జీవించునట్లు మనకు మార్గమును కలుగజేసెను. దేవుడు మన యెడల చేయునదంతటి వెనుక ఆయన ప్రేమయే

ఇవి సంభవించవలెనని ఆయన సెలవిచ్చాడో నాకు తెలియదుగాని ఆయన సెలవిచ్చాడు అంతే'', చాలా విషయాలను నేను గ్రహించలేకున్నాను. పిల్లలెందుకు చనిపోవుదురో, క్యాన్సర్ వ్యాధితో తల్లులెందుకు బాధపడుదురో, యౌవనుల కారులు ప్రమాదములో ఎందుకు చెట్టుకు గుద్దుకొనినవో నాకు తెలియదు. చాలా విషయాలు నాకు తెలియవు. అయితే నాకు తెలియనంత మాత్రాన వీటికి జవాబులేదని కాదు.

కీడు సంభవించునని మనందరికి తెలుసు. యేసు సహితము వీటిని తేలికగా బోధించలేకపోయాడు. సిలోయేములో ఒక గోపురము కూలి 18 మంది చనిపోయిన సంగతి ప్రస్తావనకు రాగా (లూకా 13:4), బ్రతికున్న వారికంటే వీరేమి చెడ్డవారు కారని యేసు సూచించాడు (లూకా 13:4). తరువాత చనిపోయిన తన స్నేహితుడైన లాజరును చూసినపుడు యేసు కన్నీళ్ళు విడిచాడు.

శ్రమలెందుకు వస్తాయో నాకు తెలియదు గాని దేవుడు అన్నిటిని తన స్వాధీనమున ఉంచుకొనియున్నాడని మరియు ఆయన అంతిమముగా అన్నిటిని మేలుకై ఉద్దేశించాడని నాకు తెలుసు. దేవుడు సర్వశక్తిమంతుడని, ఆయన సమస్తమును తన స్వాధీనమున నుంచుకున్నాడని చెప్పబడినది. దేవుడు 'ప్రేమయని మరియు కృపాసమృద్ధి గలవాడని మనకు తెలుసు. ఆయన పరలోకం విడిచి మనతో ఈ భూమిపై నివసించుటకు దిగివచ్చుట వలన మానవాళికైన తన ప్రేమ ఋజువు చేయబడినది. గనుక ఆయన అంతిమముగా మన పాప పరిహారార్థమై సిలువలో ప్రాణముపెట్టి పరలోకమందు నిత్యము దేవుని యొద్ద జీవించునట్లు మనకు మార్గమును కలుగజేసెను. దేవుడు మన యెడల చేయునదంతటి వెనుక ఆయన ప్రేమయే

దేవుడు మనకు లెక్క అప్పగించవలసినవాడు కాడు. ఆయనకు మనము తీర్పరులమై నిలబడలేము. చిన్న పిల్లలకు చాలా విషయాలు అన్యాయమైనవిగా కనబడును. గాని వారు తమ తల్లిదండ్రులను నమ్మవలెను. డాక్టరు దగ్గర సూది ఇవప్పించడము, చూడచక్కని చిన్న కత్తి తమయొద్ద నుండి తీసివేయబడుట, ఇలా వారి తల్లిదండ్రులు తమన ప్రేమించట్లేదనుటకు చాలా విషయాలు పిల్లలకు వేరుగా తోచవచ్చును. అసలు జరుగుతున్నదేమిటో నిజముగా గ్రహించలేని దృష్టితో పిల్లలు చూస్తున్నారు మరియు మనము కూడా మన జీవితాలను దేవుని దృష్టితో చూడట్లేదు.

పాప ఫలితంగా బాధ, శ్రమలు ఈ లోకములో ప్రవేశించాయని మనకు తెలుసు (అది 3:17-18). అవిశ్వాసులకు రక్షకుడు అవసరమని అది చూపుతుంది. మరియు విశ్వాసులకు దేవుడు వేరొక ఉద్దేశ్యముతో శ్రమలకు సెలవిస్తున్నాడని ఇది చూపును. ఆయన పిల్లలకు ఇది ఎన్నడును ఒక శిక్ష కాదు. యేసే మన శిక్షను వహించాడు (రోమా 8:1) దూతలు మరియు దురాత్మలకు యోబు ఎంత నమ్మకమైనవాడో కనపరచవలెనని తన జీవితములో ఆయన అనేక శారీరక మరియు మానసిక శ్రమల గుండా వెళ్ళుటకు దేవుడు సెలవిచ్చెను (యోబు 1-2). అవిశ్వాస ఘాతకులైన తన ప్రజలను బట్టి దేవుడు ఎంతగా బాధపడుతున్నాడో తెలియజేయవలెనని హెూషేయా జీవితములో విశ్వాసఘతకురాలైన భార్యకు దేవుడు సెలవిచ్చాడు. యేసు విషయములో వాస్తవమైనట్లు శ్రమ విధేయతను నేర్పును (హెబ్రీ 2:10, 5:8). ఇది మనము దేవుని కృపపై ఆనుకొనునట్లు చేయును (2 కొరి 12:9) మరియు యేసుకు మనలని సమీపంగా చేర్చుచూ మనము అంతకంతకు

ఆయనవలె నుండుటకు కారణమగును (1 పేతు 1:7-8, యెష 49:2). కఠిన పరిస్థితుల యందు దేవుడు సహాయం చేస్తుండగా, ఆయన శక్తి ఇతరులకు బయలుపరచబడును (యోహా 3:16, 16:33, 1 పేతు 1:13). శ్రమలలో సహాయం చేస్తున్న దేవుని కృపకు మనము స్పందిస్తుండగా, ఆత్మఫలము కూడా కనపరచబడును (గల 5:22-23).

గనుక మన జీవితములో బాధను ఎదుర్కొన్నపుడు మనము ఎలా స్పందించాలి? మొదట, నీ జీవితమునకై నిర్ణయించబడిన దేవుని చిత్తానికి విధేయత చూపుటకు జాగ్రత్తపడుము. శ్రమలు నీ పాప ఫలమని కాదు (1పేతు 4:19). అంతిమముగా దేవుడు మనకు అంతా మంచినే జరిగిస్తాడని జ్ఞాపకముంచుకొనుము (రోమా 8:28, యోహా 15:2). ఇపుడే దాని కారణాలను గ్రహించవలెనని ప్రయత్నించకుము గాని ఒక దినాన నీవు అర్థం చేసుకోగలవని జ్ఞాపకముంచుకొనుము (యోహా 18:7). దేవుని నమ్మి ఆయనకు చేరువగా నుండుము (హెబ్రీ 18:5) మరియుఇ దినీ త ప్పిదమనిని గ్గుపడకుము( 1 ే ఎతు4 :16).నీ వు సహిస్తుండగా దేవుని వాగ్ధానములపై ఆనుకొనుము : కీర్త 126:5, యెష 66:13, రోమా 8:28, యాకో 1:3, 1 కొర 10:13, కీర్త 91:4 14-16.

మనపై ఆయన అమితంగా శ్రద్ధ కలిగియున్నాడని జ్ఞాపకముంచు కొనుము. ఆయన విశాలంగా చూస్తున్నాడు. కొండల మార్గంపైన విమానాన్ని ఎగురవేస్తున్న ఒక మనుష్యుని గూర్చి కథ చెప్పబడినది. ఒక టక్కు వాహనాన్ని ఒక కారు దాటి వెళ్ళుటకు ప్రయత్నించుటను ఆయన క్రిందకి వంగి చూసాడు. అయితే దారి పూర్తిగా వంపులు వంకలతో నుండట వలన ట్రక్కు వాహనాన్ని

ఆ మనుష్యుడు పూర్తిగా చూడలేకున్నాడు. కాని ఆ దారిపైన ఇతర ఏ వాహనాలు లేవని మరియు ఆ కారు ఈ ట్రక్కు వాహనాన్ని దాటి పరుగెత్తుటలో ప్రమాదమేమి లేదని పై నుండి పైలట్ చూడగలుగుతు న్నాడు. ఈ కారు డ్రైవరు చూడలేని దానిని అతడు పైనుండి తన కోణంలో చూడగలిగి ఇలా స్పందిస్తున్నాడు. అతడు విశాలంగా చూస్తున్నాడు. దేవుని విషయములోను ఇది వాస్తవము. మనము చూడలేని దానిని ఆయన విశాలంగా చూడగలడు.

**శిష్యరికము : నూతన క్రైస్తవులు తొట్రిల్లకుండా నడుచుటకై నేనెలా సహాయం చేయగలను ?**

శోధనను ఎదిరించుట యనగానేమో వారికి దేవుని వాక్యము నుండి బోధించుటలో సమయము గడుపుము. శోధనను గుర్తించి దానిని ఎలా జయించగలరో వారు నేర్చుకొనునట్లు సహాయము చేయుము. శోధన పాపము కాదని బోధించుము. మనము శోధనలోనికి ఈడ్వబడనంత వరకు, శోధించబడ్డామని పశ్చాత్తాపపడనవసరము లేదు. శోధన జయించుటకై నీవు నేర్చుకొనిన పాఠములను వారితో పంచుకొనుము. 1 యోహా 1:9ను గ్రహించునట్లును మరియు దానిని వారి జీవితాలకు ఎలా అన్వయించుకొనగలరో వారికి నేర్చుము. ఈ సంగతులను గూర్చి వారితోను వారికొరకును ప్రార్థించుము.

శ్రమలను గూర్చి పూర్తి విషయాన్ని వారితో మాట్లాడుము. అన్నిటికి నీయొద్ద జవాబుండనవసరం లేదు – ఎవరియొద్దను లేదు. ఆయన ఏమి చేయుచున్నాడో మనము ఎల్లప్పుడు అర్థం చేసుకోకపోయిననూ, దేవుని

సార్వభౌమత్వము మరియు ప్రేమపై దృష్టి నిలుపునట్లు వారికి సహాయము చేయుము. ఆయన ప్రేమగలవాడని మరియు మంచివాడని ఎరుగునట్లు మన కొరకైన దేవుని ప్రేమ మరియు త్యాగం అన్నిటికంటే గొప్పదని జ్ఞాపకముంచుకొనుము. మనము పరలోకము చేరి ఆయన ఉత్తమమైనది జరిగించునని తెలుసుకొనువరకు, కొన్నింటికై మనము ఆయనను పూర్తిగా నమ్మవలెను.

# 9. శుద్ధి మరియు క్రమశిక్షణ

## (నేను పాపము చేసినపుడు ఏమి జరుగును?)

ఒక శిశువు జన్మించిన సమయాన పరిశుభ్రంగా కనబడును, కాని దినములు గడుస్తున్న కొలది ఆ శిశువు అపరిశుభ్రంగా మారి కలుషితమై పోవును. దానిని కడిగి శుభపరచుట అవసరము. మనము ఆధ్యాత్మిక ముగా తిరిగి జన్మించినపుడు స్వచ్ఛమైన వారముగా పవిత్రులమై యుంటాము, కాని మనలను పాడుచేయుటకు పాపము మరియు ఈ లోకములోని దుష్టత్వమునకు ఎక్కువ సమయం పట్టదు. మనము ఆధ్యాత్మికముగా ఎదుగుతున్న కొలది మనకు కూడా ప్రతిదినము శుద్ధీకరణ అవసరము.

**పాపము వాస్తవము**

పాపము వాస్తవమైన విషయం, కాని ఆదినుండి మానవుడు దీనిని తిరస్కరి స్తున్నాడు. పాపపు పర్యవసనాన్ని తప్పించుకొనవలెనని ఆదాము హవ్వలు, కయీను మొదలు ప్రతి ఒక్కరు ఎదిరిచూసారు. ఈనాడు ఇది భిన్నమైన దేమి కాదు. పాపమును గుర్తించి మారుటకు బదులు, పాపమనేదే అవాస్తవమని ఎంచి తన పాపములోనే నిలిచి తన నేరాన్ని తిరస్కరిస్తున్నాడు. ఇది చేయుటకై వాడు దేవుడు లేదా ఏదైనా అత్యున్నత అధికారము ఏర్పరచిన నిర్ధిష్ట ప్రమాణములను మీరుట పాపమనే సంగతిని వదలివేస్తాడు. ఒక అత్యున్నత అధికారమునకు మనము లోబడి లెక్క అప్పగించవలెననుటను తృణీకరించుట ద్వారా పాపమే ఉనికిలో లేదను పరిణామ సిద్ధాంతముల వంటి తత్వబోధల వైపు మనుష్యులు పరుగెడుతారు. దేవుడు లేనట్లైతే మానవుడే అంతిమ అధికారి, తప్పు ఒప్పు అను నిర్దిష్ట ప్రమాణములు లేవు మరియు

దేనిని వెంబడించవలసిన అవసరము లేదు. కాని బైబిల్ చెప్పునది ఇది కాదు (రోమా 3:23, 6:23). మరియు ఆచరణాత్మకముగా ఇది పనిచేయదు. నేరము, నేరారోపణ మరియు ఒత్తిడి లక్షణాలను కప్పియుంచగల డ్రగ్గులు, ఆత్మహత్య, పరామర్శ, చట్టవ్యతిరేక చర్యలు – మనలను భయటభ్రాంతులను చేయునంతగా ఇవన్నీయు పెరిగిపోతున్నాయి. 'తప్పు" అనేది నీవు నేర్చరివై కనపరచు ఒక స్పందన అని చెప్పువారు లేదా లోపపూరితమైన సంస్కృతికి ఒత్తిడితో కూడిన స్పందనను చూపుటయని చెప్పువారు పూర్తిగా తప్పుగా ఆలోచిస్తున్నారు. మనము గతము కన్నా ఎంతో పరిణతి చెందుతున్న సమాజములో జీవిస్తున్నాము. అయిననూ ఇవి మనతో నిలిచియుండుటయే గాక దినదినం పెరిగిపోతున్నాయి. పాపము కేవలం నేర్చుకున్నదే కాదు – ఇది నీ అంతరంగములో నుండి వచ్చుచున్నది. పిల్లలు అహం కేంద్రముగా స్వార్ధపూరితులై నడుస్తున్నారు. ఇది వారు ఎవరి నుండి నేర్చుకోనవసరము లేదు. అలా ఉండకుండునట్లే నేర్చుకొనవలసినది. గనుక పరిష్కారమేమిటి? మొదటిగా సమస్యను సరిగా అర్ధం చేసుకోవాలి.

పాపమును నిర్వచించినచో, దేవుని గుణశీలానికి విరుద్ధమైనదేదైనా పాపమే అనబడును. ఉద్దేశానుసారముగా పాపమనునది ఒక పొరపాటు లేదా కాలుజారుట అను వాటి నుండి భిన్నంగా నున్ననూ, పాపమంతటిని ఒక పొరపాటేనన్నట్లు త్రోసిపుచ్చుట నీ క్రియల్లోని నిజమైన దోషమును ఒప్పుకొనక కేవలం దానిని తృణీకరించుటయే. ఇది ఒక విషాన్ని ప్రాణాంతకరమైనది చెప్పక అది కొద్దిగా అసహ్యాకరమైన పదార్థమని వ్రాసిపెట్టటయే. మనలను మనము యేసుతో పోల్చుకోనట్లైతే పాపమనునది కనిపించదు. ఆయనలోని

పరిపూర్ణమైన ప్రమాణమే మన లక్ష్యము. ఆయనవలె ఆలోచించనిది, చెప్పనిది మరియు చేయనిదేదైనా పాపమే.

**పాపము యొక్క ఆవిర్భావము**

దైవ వ్యతిరేకమైన సాతానుడి గర్వపు తిరగుబాటు నుండే పాపము ఆవిర్భవించినది. (యెహె 28:14-15). ఏ కోశాన దేవుడు పాపమునకు బాధ్యుడు కాదు. సాతానుడికి ఆయన స్వేచ్ఛనిచ్చాడు కాని పాపముతో ఆయనకు సంబంధము లేదు. ఒకవేళ నా కుమారునికి తాళపుచెవినిచ్చి ఎక్కడికైనా వెళ్ళి రోడ్డుపై కారును నడుపుమని నేను చెప్పినయెడల, వాడు కారును నడుపుటకు సెలవిచ్చుట నా తప్పగునా? కానేకాదు, వాడెలా నడిపాడో పూర్తిగా నూరుశాతము వాడే బాధ్యుడు. అలాగే దేవుడు కాదు, సాతానుడే పాపమునకు బాధ్యుడు. ఆదాము హవ్వలు పాపము చేసినపుడు సాతానుడు దానిని భూమిపైకి తీసుకొనివచ్చెను.

**పాపపు నేరారోపణ**

మూడు విధాలుగా మనము పాపము విషయములో నేరస్థులమని బైబిల్ తెలియజేస్తుంది.

పాపము మోవబడినది - అనగా ఆదాము చేసిన పాపము మన పాపముగా ఎంచబడినది (రోమా 5:12). మానవ జాతికి ప్రతినిధిగా ఆదాము చేసిన పాపములో మనందరము బాధ్యులము మరియు భాగస్తులము. ఒకవేళ మనమైనను ఆ స్థానముతో అలాగే చేసియుందుము.

పావము నంక్రమించినది - తంద్రుల నుండి పిల్లలకు సంక్రమించిన పాప

స్వభావమును ఇది సూచిస్తుంది (క్రీర్త 51:5). స్వాభావికముగా మనమందరము పాపము చేయువారమై పుట్టితిమి. ప్రతి శిశువు స్వాభావికముగా అహం కేంద్రముగానున్న స్వార్ధపూరితులు. ఇందును బట్టే మనము పూర్తిగా పతనమైనవారమని చెప్పబడినది. దీని అర్ధము, మనము అన్ని విషయములలో మరియు అన్ని పరిర్ధితులలో ఎల్లప్పుడు బహు చెడ్డ పాపములను చేసెదమని కాదు. మానవులంగా మాటలాడినా, మంచి చెడులను ఎన్నుకొని అనేక విషయాలలో మానవుడు మంచి పనులను చేయగలడు. కాని దీని అర్థమేమనగా దేవుని మెప్పించగల లేదా ఒప్పించగలిగే దేనినైననూ మనము చేయలేమని (యెష 64:6). మన నీతి క్రియలు ఆయన దృష్టికి మురికి గుడ్డల వలెనుంటే (యెష 64:6), మన పాపములు ఇంకా ఎలా ఉండాలి ? పాపము సంక్రమించినదనగా స్వాభావికముగా మనము పాపము చేయువారమని అర్ధము. ఇది మన జన్మలో స్వభావసిద్ధమైనది. మన ప్రతి ఆలోచన మరియు ప్రతి క్రియ కలుషితమైనదిగా దేవునికి అంగీకారము కాదని దీని అర్ధము. స్వచ్ఛమైన నీరు మురికి పైపులగుండా ప్రవహించినపుడు పైపులు శుభ్రపరచబడవు, కాని స్వచ్ఛమైన నీరు కలుషితమౌతుంది. గనుక మనము పాప న్వభావమును న్వతంత్రించుకున్నవార మై మనము చేయునదంతయూ స్వార్ధపు పాపము వలన చెరిపివేయబడినది.

పాపము వ్యక్తిగతమైనది – ఇది మనము దినదినము చేయు పాపములను చెడు తలంపులు, చెడు ఉద్దేశ్యాలు, చెడు క్రియలను సూచిస్తుంది. మనము చేయవలసినవి చేయకపోవడమును కూడా సూచిస్తుంది. మన చెడు క్రియలన్నియూ సముద్రములాంటి మన పాప స్వభావలో మంచు దిబ్బలాంటివి,

అయితే అవి స్పష్టముగా కనబడుచున్నవి.

గనుక మనము మూడు విధాలుగా దోషులమై యున్నాము. మూడు ఆరోపణల చేత మీరు పతనమైనారు! దీనిలో ఏ ఒక్కటైననూ, నిజానికి మన వ్యక్తిగత పాపములలో (క్రియలు, తలంపులు, ఉద్ధేశ్యాలు, చేయవలసినవి చేయకుండుట) ఏ ఒక్కటైనా మనలను నిత్యనాశనమునకు అప్పగించగలవు. పరిశుద్ధుడైన దేవుడు తన సన్నిధిన ఏ పాపమునకు చోటివ్వడు. గనుక పాపమునకు పరిష్కారమేమిటి?

**విశ్వాసి జీవితములో పాపమునకు పరిష్కారము**

దేవుని ఉచిత రక్షణను ఒకసారి అంగీకరించిన తరువాత, మనమెన్నటికిని రక్షణను కోల్పోము. పాపము దేవుని నుండి మనలను ఎడబాపును గనుక దానిని ఒప్పుకొనవలెను (1 యోహా 1:9) పశ్చాత్తాపపడుము, పాపము నుండి మరలుటకు తీర్మానము చేయుము, అప్పుడు అది క్షమించబడి మరలా దేవునితో సహవాసము పునః స్థాపించబడును. పాపమును పూర్తిగా దూరము చేయుట ఈ జీవితములో సాధ్యం కాదు, అయిననూ దానిని మన లక్ష్యముగా పెట్టుకొని ప్రయాసపడవలెను. దేవునికి దగ్గరగా జీవించుట వలననే పాపమును జయించ సాధ్యమగును.

ఒకరోజు ఒక పైలట్ తన చిన్న విమానాన్ని నడుపుతుండగా ఒక ఎలుక ఏదో కొరుకుతున్న శబ్ధాన్ని గమనించాడు. దాని పదునైన పళ్ళతో దేనిని కొరుకుతున్నదోనని ఆశ్చర్యంగా వెదకుతుండగా, ఏదైనా కరెంటు వైర్ కావచ్చునని భయపడ్డాడు. అలాగైతే విమానం అదుపు తప్పుతుంది. అప్పుడు అధిక ఎత్తులో ఎలుకల జీవనం సాధ్యం కాదని ఆయన గుర్తుతెచ్చుకున్నాడు.

చివరిగా ఆయన ఆక్సిజన్ మాస్కు తొడుగుకునేంత పైఎత్తుకు త్వరగా ఎక్కాడు. వెంటనే ఆ కొరుకుడు శబ్ధం ఆగిపోయింది, మరియు ఆయన క్రిందకు దిగగానే ఆ ఎలుక చనిపోయి యుండుట కనుగొన్నాడు. మన జీవితములో పాపంపై విజయానికి ఒకే ఒక్క మార్గం మనము దేవునికి సమీపంగా జీవించుట. నీ శత్రువును ఎరిగియుండుము (పాపము) మరియు అంతకు మించి నీ విజయాన్ని (యేసు) ఎక్కువగా ఎరిగియుండుము.

**పాపాన్ని క్రమశిక్షణ చేయుట**

విశ్వాసికి తీర్పు లేదు (రోమా 8:1), కాని దేవుడు మనలను క్రమశిక్షణలో పెడతాడు (హెబ్రీ 12:33-11). మనము చేసిన పాపమునకై శిక్షించుటకు దేవుడు మనలను తీర్చు తీరుస్తాడు. అయితే క్రమశిక్షణ ఒక సదుద్ధేశ్యముతో, మరలా మరలా పాపము చేయకుండునట్లు మనలను పరిపక్వతలోనికి నడిపించుటకై చేయబడును. తీర్పు గత పాపములపై గురిపెట్టును. క్రమశిక్షణ భవిష్యత్ ఎదుగుదలపై గురిపెట్టును. క్రమశిక్షణ భవిష్యత్ ఎదుగుదలపై గురిపెట్టును. తల్లిదండ్రులు వారి పిల్లలను శిక్షించక ఎల్లప్పుడు క్రమశిక్షణలో పెట్టాలి. మన జైలు వ్యవస్థ తీర్పును సూచిస్తుంది. గొట్టె దారి విడిచి పారిపోకుండా, కాపరి దాని కాలు విరగగొట్టును, కాని దానిని తన మెడపై మోసుకొనిపోతుండగా ఆ కాపరి యందు నమ్మికయుంచుటకు ఆ గొట్టి నేర్చుకొనును. ఇది క్రమశిక్షణకు సూచన, పాపము దేవునిచే క్షమించబడిననూ దాని పరిణామాలను - శరీర బాధ, జరినామా, జైలు, గర్భము, నమ్మకము కోల్పోవుట, మొదలైనవి అనుభవించవలసినదే.

అవిశ్వాసి జీవితములో పాపమునకు పరిష్కారము దేవుని ఉచిత రక్షణను సిలువపై యేసుని విమోచన కార్యాన్ని ఉచితముగా అంగీకరించుటయే పరిష్కారము( యోహా3 :16).అ క్కడఆ యనవ ౹నఎాపములన్నిటికి క్రయధనము చెల్లించాడు. మనము చేసిన పాపమునకై నరకములో నిత్యము అనుభవించవలసిన మన శిక్షను ఆయన సిలువపై భరించాడు. ఆయన పాపములేనివాడుగా పరిపూర్ణుడైయున్నాడు గనుక ఈ శిక్షను భరించగలిగాడు. ఆయన మానవుడై జన్మించాడు గనుక మన స్థానములో మరణించగలిగాడు. ఆయన దేవుడు గనుక మన అందరి కొరకు ఒక్కసారే శ్రమపడుటకు శక్తిమంతుడైయుండి భరించగలిగాడు.

**శిష్యరికము : పాపము మరియు ఒప్పుకోలును అర్థము చేసుకొనుటకై నూతన శైస్తవులకు నేనెలా సహాయము చేయగలను** ?

నీవు శిక్షణనిస్తున్న వారికి ఈ అధ్యాయములోని సంగతులను బోధించుము. పాపము యొక్క తీవ్రతను చూచునట్లు మరియు పరిశుద్ధ జీవితమును వెంబడించుటకైన ప్రాముఖ్యతను వారికి నేర్పుము. పాపము మన బహిర్గత క్రియలలోగాక, మన హృదయములోనే ప్రారంభమగునని వారు తెలుసుకొనుటకు నహాయము చేయుము. వారు వశ్చాత్తవపడి పాపమునొప్పుకొనిన యెడల ఆయన వారిని క్షమించి తన సహవాసానికి తిరిగి చేర్చునని నిశ్చయత కలుగజేసి వారు పాపమును చులకనగా తీసుకొనరాదని హెచ్చరించుము. వారు ఎక్కువగా పోరాడుతున్న బలహీనతలు మరియు పాపముల విషయములో ఓటమి పాలైనపుడు విజయానికి మార్గాలను కనుగొనునట్లు సహాయం చేసి వారిని ప్రోత్సహించుము.

# 10. గాయాల నుండి కాపాడుకొనుట

## (సాతాను దాడుల నుండి నన్నునేను కాపాడుకొనుట ఎట్లు?)

ఎదిరించలేని నిస్సహాయ స్థితిలో శిశువులు ఉంటారు. వారికి హాని చేయువారి నుండి మరియు ప్రమాదాల నుండి కాపాడుటకై పెద్దల భద్రత వారికి అవసరము. దేవుడే మనలను కాపాడుతున్నను, ఆయన అనేకసార్లు తన దూతల ద్వారా ఆయన చిత్తాన్ని జరిగిస్తాడు.

**దూతల సృష్టి**

లోకము సృజింపబడక మునుపే దేవుడు దూతలను సృష్టించాడు (యోబు 38:6–7). అప్పుడే మనలను కూడా సృజించవలెనని ప్రణాళిక వేసాడు (తన మనసులో ముందుగానే మనలందరిని ఆయన ఎరుగును). అసంఖ్యాకరమైన దూతలను ఆయన సృజించాడు (హెబ్రీ 12:22, ప్రక 5:11). తదనంతరము ఏ దూతలు కూడా నాశనమగుట కాని లేదా సృజింపబడుట కాని జరుగలేదు. ఆ సంఖ్య సరిగ్గా అలాగే మిగిలిపోయింది. మనకు ఇది ఎలా తెలుసు ? చనిపోయిన మనుష్యులు దేవదూతలుగా మారరు. నిత్యత్వములో దూతలకంటెను గొప్ప స్థానాన్ని పొందబోతున్నాము (1కొరి 6:3).

**దూతల వ్యక్తిత్వము**

దేవుడు మనుష్యులను మరియు దూతలను తన స్వరూపమందు సృజించెను – వారందరు హేతుబద్ధంగా ఆలోచించుటకును (1 పేతు 1:12), భావోద్వేగాలు కలిగిన అనుభవము (లూకా 2:13), మరియు మన గమ్యాన్ని

మనమే కోరుకోగల స్వేచ్ఛ (యిూదారును కలిగియున్నాము. సృష్టి తరువాత ప్రధాన దూత (లూసిఫర్, ఇపుడు సాతానని పిలువబడుతున్నాడు, యెహె 28:12-15) తన స్వేచ్ఛయందు దేవునిపై తిరుగబడి (2 థెస్స2 :4),ఫలితంగాపరలోకమున ుండిపడద్రోయబడెను( యెష 14:12-15, యెహె 28:15 - 17, లూకా 10:18). అపుడు దూతలలో అనేకులు దేవుడినైనను లేదా సాతానుడినైనను కోరుకొనుటకు స్వేచ్ఛ ఉందెను. ఒకింట మూడవ వంతు దూతలు తిరుగుబాటుధారుదైన సాతానుని వెంబడించి తమ ప్రధానత్వమును పోగొట్టుకున్నారు (ప్రక 12:4). వారిపుడు దురాత్మలని పిలువబడుతున్నారు. ఈ ఒక్క సందర్భములోనే దూతలు తమ స్వేచ్ఛను అభ్యసించునట్లు అవకాశమును పొందియుండిరి. వారిపుడు మూయబడి వారి స్థితిని ఏ మాత్రమును మార్చుకోలేని (దూతలు దురాత్మలుగా, దురాత్మలు మరలా దూతలుగా మారలేని) స్థితిలో మిగిలిపోయారు. దూతలు పాపముతో పోరాడుట లేదు గనుక వారు దేవుని కృప ఎలాంటిదో అనుభవించలేరు. అందునిమిత్తవే మనము ఈ రక్షణలో నివసించి దానిని గూర్చి మాటలాడుకొనుచుండగా వినుటకు శ్రద్ధ కలిగి తొంగిచూస్తున్నారు (1 పేతు 1:12). వారు వ్యక్తిగతముగా అనుభవించలేని దేవుని ప్రేమ మరియుకృపలనువ ునజీ వితాలువారియెదుటప్రదర్శిస్తున్నాయి. అయోగ్యులైన మనుష్యుల యెడల తన దయను చూచి వారు దేవునికి ఆకర్శితులౌతున్నారు.

**దూతల స్వభావము**

దూతలు ఆత్మరూపులు. వారు దేవుని పోలినవారు కారు, ఆయన వలె అన్నిటిని ఎరిగినవారు కారు. ఒక సమయాన ఒకే స్థలానికి పరిమితమై

యుంటారు. వారు సర్వ శక్తిమంతులు లేదా సర్వజ్ఞానులు కారు (కీర్త 103:20,2 థెస్స1 :7). వారికిభౌతికదేహములులేవు,కాని కొన్నిసార్లు మనవలె వ్యక్తులుగా కనబడుదురు (హెబ్రీ 13:1). దేవుని ప్రజలకు సహాయము చేయుటకై అలా జరుగును. అందరికి గాక కొందరికే శక్తిని మరియు మహిమను కనపరుచునట్లు రెక్కలున్నవి. దూతలు ఎప్పుడూ పురుష లింగములోనే సంభోదించబడిరి. బైబిల్‌లో పురుష సర్వనామములు వారికి వాడబడ్డాయి. విభిన్న సామర్థ్యాలతో మరియు దేవుని పరిచర్యలోని బాధ్యతలతో, వివిధ లక్షణాలు మరియు నైపుణ్యతలతో మరియు భిన్న వ్యక్తిత్వములతో మనుష్యులవలెనే దూతలును ఒకరికి ఒకరు వేరైనవారు. దూతలు పిల్లలను కనరు, కనలేరు (మత్త 22:30, మార్కు 12:25), నోవాహు జల ప్రళభయము నాట దురాత్మలు కొందరు స్త్రీలతో పోయిరని చెప్పబడుతున్నను వారు సంతానమును పొందలేరు (ఆది 6:1-4). దూతలు మరియు దురాత్మలు ఎన్నడును చనిపోరు (లూక 20:36).

**దూతల మధ్యన తరగతులు**

దూతలు (దురాత్మలు కూడా) ఒక సైన్యమును పోలి ప్రభుత్వములు, సింహాసనములు, ప్రధానులు, అధికారులు, మున్నగు స్థాయిలలో వేరు వేరు తరగతులుగానున్నారు. వారు ప్రధాన దూతలని, అధిపతులని, రాజ్య సంబంధులని సెరూపులు కెరూబులని పిలువబడ్డారు (రోమా 8:38, ఎఫె 3:10, 6:12, కొల 1:16, 2:5). కొందరు నైసర్గిక పరిసరాలపై నాయకులుగా, మరికొందరు మనుష్యుల పై అధిపతులై యున్నారు (ఇశ్రాయేలీయులను కాయుచున్నవాడుగా మిఖాయేలను ప్రధాన దూత బాధ్యతలో నున్నాడు).

**దూతల కృత్యాలు**

దూతలను మాటకు గ్రీకులో 'వర్తమానికుడు" అని అర్థం. గ్రీకు మాటను ఆధారంగా ఆంగ్ల భాషలోనికి "ఏంజెల్ అని భాషాంతరీకరించారు. తర్జుమా చేసియుంటే 'దూత" అని చదువుతున్న ప్రతిచోట 'వర్తమానికుడు" అని చదివేవారము. వారు దేవుని వర్తమానికులు లేదా సేవకులు – అది వారి ప్రాథమిక సేవ లేదా పని. వారు దేవుని ప్రజలకు సహాయము చేయు ఆయన సేవకులు (హెబ్రీ 1:14). ప్రత్యేకమైన మార్గాలలో పిల్లలు మరియు విశ్వాసులకు ఒక్కొక్క దూత 'సేవకుడుగా నిర్ణయించబడ్డాడు (అపో 12:7–11). ప్రమాదములను నివారించుటకు, పిల్లవాడు క్రిందపడినను గాయాలు కాకుండా క్షేమముగా నుండుటకు, పోగొట్టుకున్న తాళాలు దొరుకుటకు, లేదా ఇతరత్రా పనులకై దేవుడు తన దూతలను పంపి ఆయన తన సార్వభౌమాధికారములో వారిని వాడుకుంటాడు. వారు ఇలా దేవుని ప్రజలను భద్రపరుస్తారు (కీర్త 34:7 91:12, మత్త 18:10). వారు ప్రార్ధనలకు జవాబును మోసికొని వస్తారు (అపో 12:7), కొన్నిసార్లు దురాత్మలు వారిని అడ్డగించుట వలన జవాబులు ఆలస్యంగా చేరును (దాని 10:10–21). దూతలు శ్రద్ధగా గమనిస్తూ విశ్వాసుల నుండి నేర్చుకుంటారు. (1 కొరి 4:9, హెబ్రీ 12:22–23). ఆపదలలో వారు మనలను ప్రోత్సహిస్తారు (అపో 27:28–24). సువార్త పరిచర్యలో వారు మనకు సహాయం చేస్తారు (లూకా 15:10, అపో 8:26). మనము చనిపోయినపుడు వారు దేవుని ప్రజలను ఆదరిస్తారు (లూకా 16:22, యూదా 9) దురాత్మలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారు (ప్రక 12).

## దూతల యెడల మన స్పందన

మనము దూతలతో సంబంధము నెరుప ప్రయత్నించకూడదు. దేవుని సూచన మేరకు వారు మనకు పరిచర్య చేయుదురు. మనకు తెలియకుండగానే ఎన్నో దూతలు లేక్కలేనన్ని సార్లు మనకు పరిచర్య చేయ నియమించబడ్డారని నేను నమ్ముతున్నాను. దూతలు ఎల్లప్పుడు మన చుట్టు నున్నారు, విశేషంగా మనము యేసు పేరిట ఇతర విశ్వాసులతో కలిసివచ్చినపుడు. అయిననూ దేవుడు ప్రత్యేకంగా కన్నులు తెరుస్తేనే గాని వారిని మనము ఎన్నడును చూడనేరము (2 రాజు 6:17).

దూతలను చూసే అవకాశమున్ననూ వారు మనుష్యులవలెనే కనబడుదురు. గనుక వారిని దూతలుగా గుర్తించలేము. తగిన సమయాన కనబడి సహాయం చేసిన ఓ అనామకుడిని మనము దూతగా తలంచవచ్చును. దూతలపై మన దృష్టిసారించుట గాని వారిని ఆరాధించుట గాని తగదు (ప్రక 19:16). వారు దేవునికే మహిమ మరియు ఘనతను తీసుకొనివచ్చునట్లు సృజింపబడ్డారు, వారు దేవుని సేవకులు. మనము కూడా ఆయన సేవకులము. మీరు దూతల గూర్చి వినినపుడు, మనకు సహాయము చేయుచూ ఆయనను సేవించుచున్నారని ఆ గొప్ప దేవుని గూర్చి ఆలోచించుడి. ఆయన ఒక్కడే స్తోత్రార్హుడు (ప్రక 4:11, 5:8-11).

## సాతానుడి పేర్లు

సాతానుడి పేర్లు తన్ను గూర్చియు వాడి గుణమును గూర్చియు చాలా తెలియజేస్తున్నాయి. వాడు సాతానని (దేవునికిని ఆయన ప్రజలకును శత్రువు),

అపవాది (విశ్వాసులను నిందించువాడు), దుష్టుడు (వాడి ప్రాథమిక స్వభావము), శత్రువు (దేవుని ఎదిరించువాడు), హంతకుడు, మోసగాడు, బాయుల్టె బూలు (దురాత్మల అధ్గివతి, ఈ లోకనాదుదడు, ఈ యుగపు దేవత, సర్పము, ఘటసర్పము మరియు వెలుగు దూత (ఇతరులను మోసగించు ఆత్మ, అబద్ధమునకు జనకుడు పిలువబడుతున్నాడు. ఈ పేర్లన్నియు వాడేమైయున్నాడో మరియు వాడు ఏమి చేయగలడో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

**నేడు సాతానుడి పని**

ఆదాము హవ్వలను మోసగించి వారి చేతిలో నుండి ఈ లోకాన్ని స్వాధీన పరచుకున్నాక, దేవుని సేవించకుండా మనుష్యులు తననే పూజించవలెనని సాతానుడు మరియు వాని దురాత్మల సైన్యము నేటికిని మోసగిస్తూనే ఉ న్నారు. అవిశ్వాసుల మనోనేత్రాలకు గ్రుడ్డితనము కలుగజేస్తున్నారు (2 కొరి 4:4), మరియు దేవుని వాక్యాన్ని వారి హృదయాల్లో నుండి దొంగిలిస్తున్నారు (లూకా 8:12). దేవుని పనిని అడ్డగించవలెనని చేయగలదంతయూ చేస్తున్నారు (ప్రక 2:18). వారు దేవునిపై దాడి చేయలేరు గనుక, తమ కోపమును ఆయన ప్రజలపై కృమ్మరించుదురు (యూదులు మరియు క్రైస్తవులు). సాతాను వాడి దురాత్మలు అబద్ధమాడుటకు క్రైస్తవులను శోధించును (అపో 5:3), దేవుని యెదుట మనలను నిందించి దూషించుదురు (ప్రక 12:10), మన పనులకు అడ్డుపడుదురు (1 థెస్స 2:18), మనలను ఓడించుటకై సాధ్యమైనదేదైననూ చేయుదురు (ఎఫె 6:11, 12), శరీర

పాపము విషయములో శోధించెదరు (1 కొరి 7:5) మరియు మనపై హింసను రేపుదురు (ప్రక 2:10).

## సాతానుడి ఓటమి

సిలువపై యేసును జయించ ప్రయత్నించి చివరిగాఆయన చేతుల్లో ఓటమిపాలైన సాతానుడు మరియు వాని దురాత్మలు అపజయమైన శత్రువు (హెబ్రీ 2:14-15, 1 పేతు 3:18-22). క్రీస్తు తిరిగి వచ్చునపుడు సాతానుడు మరియు వాని దురాత్మలు శాశ్వతముగా అగ్నిగుండములో పడవేయబడుదురు (మత్త 25:41, ప్రక 20:1-15).

## దయ్యములు

దయ్యము అనగా నాశనకర్త. వారు దుష్టుడు లేదా అపవిత్రాత్మలు అని కూడా పిలువబడ్డాయి. ఇది వారికి భౌతిక దేహము లేదని సూచిస్తుంది. వారు ఏ విధంగానైనను తమ పాపము మరియు అపవిత్రతను విస్తరింపజేయాలని చూస్తారు.

వారు ఆత్మసంబంధమైన తీవ్రవాదులుగా దేవుని రాజ్యమును కూలగొట్టవలెనని ప్రయత్నించుచున్నారు. మానవ తీవ్రవాదులవలెనే వారి నుండి ఎవరికి భద్రత లేదు, వారు మృదువుగానైనను లేదా దయచూపువారుగానైనను గాక కిరాతకులుగా ప్రవర్తిస్తారు. వారి అధిపతియైన సాతానుని వెంబడిస్తూ వాడి ఆజ్ఞలను జరిగించుటకు దురాత్మలు సాతానుని సేవిస్తున్నాయి. దేవుడికి వేరుగానున్నదేదైననూ లేదా విగ్రహాలకు అర్పించబడిన ఆరాధనలను వీరు స్వీకరిస్తారు (1 కొరి 10:20)

**దయ్యములయందు తరగతులు**

దేవుడు దూతలను వేరు వేరు తరగతులుగా నియమించినట్లు సాతానుడును వాని దురాత్మలను వివిధ తరగతులుగా సైన్య సమూహములుగా ఏర్పరచాడు. వీరును ఒక సైన్యమందలి తరగతుల వలె నున్నారు (6:12). బలవంతుడైన ఒకడు ఒక ప్రత్యేక పని కొరకు మరియు ఆ పనిలో వారికి సహకరించుటకై క్రింది స్థాయి దురాత్మలు తోడుగా నివ్వబడ్డాయి (మత్త 12:25-29) దాని 10:2-6, 12-14). ఈ దయ్యముల పేర్లు సాధారణముగా వాటి క్రియలను సూచించును (కోపము, భయము, మోహము, గర్వము, మోసము, మొదలైనవి).

మరణం, చీకటి మరియు ఆధ్యాత్మిక గ్రుడ్డితనము సాతానుడి సైన్య సమూహమంతయు చీకటిలో పనిచేయును. భయము, మోసము, గ్రుడ్డితనము, గలిబిలి, నిరీక్షణలేమి, ఒత్తిడి, స్వప్రీతి, కోపము, పగ, ఆత్మహత్య, మరణం, మొదలైనవి). ఆత్మసంబంధమైన విషయాలలో మనుష్యులను వాడు అంధకారములో నుంచుతాడు (2 కొరి 4:4, 1 యోహా 2:11). ఆత్మ సంబంధమైన విషయాలను గ్రహించకుండా మనుష్యుల హృదయాలను, బుద్ధిని కఠినపరుస్తాడు (2 కొరి 3:14, ఎఫె 4:18, రోమా 1:21).

దీనిని వాడు వ్యక్తులకును మరియు రాజ్యములకును జరిగిస్తాడు (ఉదా. ఇశ్రాయేలు, రోమా 11:7-10). దేవుని వెలుగు మరియు రక్షణ నుండి మనుష్యులను దూరముగా నుంచుటయే వాని ఉద్దేశ్యము (2 కొరి 4:4). అయితే సాతానుడి చీకటికన్నా దేవుని వెలుగు గొప్పది (ఆది 1:14-19, యోహా 1:5-9, 3:19-20, 8:12, 9:5, మత్త 17:2, ఎఫె 5:8, 1

యోహా 1:5–7, ప్రక 21:11, 23–24 22:5, యెష 60: 1). విశ్వాసులు చీకటిలోగాక వెలుగునందున్నారు. (అపొ 26:18, 1 థెస్స 5:4–5, కొలస్సి 11:12–13, యోహా 8:12) గనుక మరలా మనము చీకటిలోనికి జారుకొనకుండునట్లు జాగ్రత్త వహించవలెను.

చీకటి సంగ్రహము మరణమే. మనుష్యుని యెడల సాతానుడి ప్రణాళిక మరణమే, కాని మనుష్యునికొరకై దేవుని ప్రణాళిక జీవము. ఆది నుండి సాతానుడు నరహంతకుడు (యోహా 8:44). అబద్దోను అను వాడి పేరునకు నాశనమని, అపోల్లోను అనగా నాశనకర్త యని అర్ధము. భౌతికముగా నాశనము చేయవలెనని వాడు ప్రయత్నిస్తాడు. (యోహా 8:44, మార్కు 9:20–21, 1 యోహా 3:12). ఆధ్యాత్మికముగా మన జీవమును నశింపజేయవలెనని చూస్తాడు (2 కొరి 4:4). మరణము కలుగజేయుటకు వాడికి శక్తిగలదు (యోబు 1:19, లూకా 11:21–22, హెబ్రీ 2:14, ప్రక 9:14–16), కాని వాడి మరణపు బలము సిలువలో కొట్టివేయబడినది గనుక దేవుని సెలవు లేకుండా ఆ శక్తిని వాడు ఉపయోగించలేడు (యోబు 2:6, ప్రక 9:4). మరణమందైనను సాతానుడు మనలను దేవుని నుండి దూరము చేయలేడు (రోమా 8:37–39).

**సాతానుడు మరియు వాడి సైన్యములను జయించుట**

సాతానుడు మరియు వాడి సైన్యములకంటెను దేవుడు ఎంతో శక్తిమంతుడు (1 యోహా 4:4), గనుక మనము భయపడనవసరము లేదు (లూకా 10:17–19). మన స్వశక్తిపైన గాక వినయముతో దేవుని బలముపై

ఆధారపడవలెను (యాకో 4:6–7, 5:16). నీ జీవితములో సాతానుడు రేపుతున్న పాపము మరియు బలహీనతలను ఒప్పుకొనుము (కీర్త 32:5, 139:23–24), మరియు పశ్చాత్తాపపడుము (1 యోహా 1:9). దేవని క్షమాపణను అంగీకరించి ఆయన సహాయము వలన ఆ పాపము నుండి వైదొలగుము (రోమా 2:4 యెహె 20:43). నీ జీవితములో సాతానుని ప్రవేశమును ‘పాఠర్యనలో బందించుము (అపో 19:18–19, మత్త 3:7–8). అనుదిన ప్రార్థన మరియు స్తుతిని జీవితములో అభివృద్ధిపరచు కొనుము (1 థెస్స 5:17). ఇతర విశ్వాసులలో సన్నిహితముగా నుండుము (హెూటబ్రీ 10:24–25). సంపూర్ణముగా దేవుని వెంబడించుటకై నీ జీవితమును సమర్పించుకొనుము (ఎఫె 6:16).

**నిన్ను నీవే పరీక్షించుకొనుము....** ఈ క్రింద దయ్యముల క ృత్యాలకు ఆధారాలు ఇవ్వబడ్డాయి. వీటిలో నీకు వర్తించునవి, బలముగా మరియు తరచుగా నీ జీవితములో కనబడునవి దయ్యపు ప్రభావాన్ని సూచిస్తున్నవి :

——— చీకటి లేదా దయ్యము పట్టుట (మత్త 17:15, మార్కు 1:26, 7:24–30, లూకా 4:35).

——— బలవంతముగా తినుట, అబద్ధమాడుట, దొంగిలించుట, త్రాగుట

——— మత్తు, మాదక ద్రవ్యాలు, లైంగిక పాపము, దురాశ (అపో 5:3).

——— అస్తమానం హింసాత్మక తలంపులు (ఆత్మహత్య, అత్యాచారము, హత్య, స్వనింద, మొదలైనమి),

- లోతైన కృంగుబాటు మరియు నిరాశ నిస్పృహలు (తరచుగా మరియు సుదీర్ఘకాలంగా,).
- పరిశుద్ధముగా జీవించవలెనని కోరికయున్నను ఆచరణలో విఫలమగుట.
- ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొన్నపుడు (బైబిల్ అధ్యయన సమయము, ప్రార్ధన, మొదలైనవి) నిద్రమత్తు.

- నిన్ను నీవే చిన్నచూపు చూచుకొనుట (అయోగ్యునిగా, అపవిత్రుడిగా, నిందారోపణ, క్షమాపణలేమి, మొదలైనవి), లూకా 8:2

- ద్వేషము మరియు అసూయ, అకారణంగా ఇతరులను తృణీకరించుట.

- నీవు చదువుతున్న లేదా వినుచున్న ఆధ్యాత్మిక సత్యాలను నమ్మలేకపోవుట.

- అకారణంగా పట్టలేని కోపము (మత్త 8:28).

- అకారణంగా ఆందోళన, భయము (రోమా 8:15, లూకా 9:39).

- హేళన మరియు దూషణతో కూడిన తలంపులు (విశేషంగా ఆధ్యాత్మిక సత్యాలను వినుచున్నపుడు).

- వివరించలేని అహేతుకమైన నొప్పి, విశేషముగా తల లేదా కడుపులో (నయముకాని లేదా వైద్యుడు గ్రహించలేని రోగము) లూకా 9:39.

- భయంకరమైన చెడు కలలు (లైంగిక, భయానక, దయ్యాల కలలు).

– – నిర్బంధములు (అనారోగ్య సంబంధమైన) ఇది ఎప్పుడు దురాత్మల సంబంధమైనవేనని చెప్పలేము కాని వాటిని జాగ్రత్తగా పరీక్షించాలి.

– –మానవతీత అనుభవములు (కదలికలు, వస్తువులు మాయమగుట, వెంటాడుట, ఇతర విచిత్రమైన సంఘటనలు.

– – అంతరంగములో స్వరము వినబడుట (హేళన, నిందించుట, బెదిరింపు, భయపెట్టుట, ఒత్తిడి, యోహా 13:22, 27 అపో 5:3, 1 దిన 21:1.

## దేవుని సర్వాంగకవచము

సమర్పణలేని క్రైస్తవులను సాతానుడు ఎప్పుడు (శ్రమపెడుతుంటాడు. వారప్పటికే వాని వశముననున్నారు (కొల 1:13), మరియు వానిని సేవిస్తున్నారు (ఎఫె 2:2). యేసును రక్షకుడిగా అంగీకరించి మరియు ఆయనను తన జీవితములో ప్రభువుగా ప్రతిష్టించుట వలన ఒకడు ఆ మార్గము నుండి వైదొలగ గోరినయెడల, వాడిని సాతానుడు వ్యతిరేకిస్తాడు. సాతానుడు అంత సులువుగా ఒకడిని తన స్వాధీనము నుండి వదలక వాడిని మరలా తన వశమున చేర్చుకొనుటకు ఏదైనా చేస్తాడు. వాడి రక్షణను సాతానుడు దొంగిలించలేడు, కాని వాడు తన పూర్వ పాపములయందే బ్రతుకునట్లు వాడిని వెనకకు మరల్చగలడు (సాతానుని సేవించునట్లు). తన పిల్లలకు అలా జరుగవలెనని దేవుడు కోరుట లేదు. అతడు సాతానుని జయించి ఆ విషయములో మనము పాలుపొందవలెనని మనకు తగిన ఏర్పాటు చేసాడు. ఒక మంచి సైన్యాధికారివలె ఆయన మనము సాతానుని ఎదిరించి మనలను

మనము భద్రపరచుకొనులాగున కావలసిన ఆయుధాలను సమకూర్చును (ఎపె 6:10-17, 2 కొరి 10:35, మత్త 12:29). దేవుని సర్వాంగకవచమును గూర్చి చదివి గ్రహించి నీ జీవితములో విజయానికై దానిని అన్వయించుకొనుము !

**దేవుని వాక్యాన్ని వాడుము**

ఆత్మ ఖడ్గమైన దేవుని వాక్యాన్ని యెరిగి వాడుట విజయానికి తాళపు చెవిలాంటిది (యోహా 1:8, కీర్త 77:12, 1 దిన 28:9, మత్త 22:37-38, 1 కొరి 2:16, ఫిలి 4:8). యేసు ఇలాగే సాతానుని ఓడించాడు (మత్త 4:1-11). దేవుని వాక్యాన్ని అనుమానించునట్లు సాతానుడు మనుష్యుల హృదయాలలో పనిచేస్తాడు. దేవుని వాక్యాన్ని వక్రీకరించి వాడు హవ్వను మోసగించాడు. దేవుని సత్యాన్ని అణిచివేసి వాడు విజయం పొందుటలో సిద్ధహస్తుడు (ఎఫె 6:17). వాక్యమందు నిలిచి యుండుము (కీర్త 1:1-3). దేవుని వాక్యం అద్దము లాంటిది (యాకో 1:22-25), దీపము లాంటిది (కీర్త 119:105), శుద్ధి చేయునది (ఎఫె 5:25-26), ఖడ్గము లాంటిది (హెబ్రీ 4: 12) మరియు ఆహారమునై యున్నది (1పేతు 2:2బీ మత్త 44. పై వాటినన్నిటిని అన్వయించుకొనుటకై దీనిని వాడుము.

**ప్రత్యేకముగా ఆధ్యాత్మిక పోరాటమునకు సంబంధించిన వాగ్దానములు:**

మన శత్రువులు ఓడిపోదురు.

ద్వితి 32:43, ఫిలి 1:28, ద్వితి 33:27

- విజయం వాగ్దానం చేయబడినది.

- 1 కొరి 15:57, 2 దిన 29:11, సామె 21:31, 15:57, 2 దిన 29:11 సామె 21:31) 1 యోహా 5:4, 18, ప్రక 12:11, 15:2, రోమా 8:37, 2 కొరి 2:14 యోహా 16:33

- దేవుడు మన పక్షాన పోరాడును.
  1 సమూ 17:45-47, యిర్మీ 1:8

- విశ్వాసికి విరోధముగా నిలుచు ఏ ఆయుధము వర్ధిల్లదు – యెష 54:17

- యేసు నిరంతరము మన కొరకు ప్రార్థిస్తున్నాడు మరియు ఆయన మన పక్షాన విజ్ఞాపన చేస్తున్నాడు. 1 యోహా 2:1, హెబ్రీ 7:25

- దేవుడు ఎల్లప్పుడు మనతోనున్నాడు – మత్త 28:20, హెబ్రీ 13:5, మత్త 18:20, యోహా 14:16, 21, ప్రక 3:20.

- దేవుడి నుండి మనకు ఎడబాటు లేదు – రోమా 8:85-39, యోహా 10:27-29, 3:86, 5:24

- దేవుడు మన అక్కరలన్ని తీర్చును – ఫిలి 419, కీర్త 84:11, రోమా 8:32, 1 సమూ 12:24.

- భయపడవలసిన అక్కరలేదు – మత్త 6:25, 34, 1 పేతు 5:7, యెష 40:11, మత్త 5:38-39, కీర్త 37:1-9, యూదా 24,

సామె 3:25, యెష 14:3, కీర్త 34:4, యెహో 1:9, 10:8, 23:9-11, లేవీ 26:8, నిర్గ 14:13, 1 సమూ 17:45-47, 2 సమూ 22:33-35, 40-41.

- దేవుడు తన భద్రత, కాపుదలను వాగ్దానం చేసాడు.
  ద్వితి 33:27, ఆది 17:1, యిర్మీ 33:24 32:7
- అంతిమముగా అన్నియూ చక్కబడును - రోమా 8:28
  దేవుని సహాయం లేకుండా సాధింపగలదేదైననూ నీవు ఎదుర్కొనవు - 1 కొరి 10:13.

- ఏదివమైననూ సమాధానము దొరుకును. యోహా 14:27, రోమా 5:1, కొల 1:20,

  యెష 26:3, ఫిలి:4-6, మత్త 11:28-30, 2 తిమో 1:7
- ఆధ్యాత్మిక ఎదుగుదలకే శ్రమలు అనుమతించబడినవి.

  కీర్త 119:67, 71, 75, 94:12, యెష 48:10, రోమా 5:3
- దేవుడు ఆధరణను వాగ్ధానం చేసాడు.

  కీర్త 23:4, విలా 3:22-23, మత్త 5:4, 11:28-30, యోహా 14:16, 18, రోమా 15:4:2 కొరి 1:3-4 2 థెస్స 2:16-17.

- దేవుడు మనకు ధైర్యాన్నిచ్చును.
  యోహా 1:9-11, 1 కొరి 16:13, 2 తిమో 1:7

- అడుగువారికి జ్ఞానము వాగ్ధానము చేయబడెను.
  యాకో 1:5, 3:14-17, లూకా 21:15, సామె 1:7, 2:6, 1 కొరి 2:5, 3:19

**కంఠత చేయుటకు బైబిల్ వచనాలు**

సాతానుడు, పాపము మరియు శోధనలపై విజయానికై అతి ప్రాముఖ్య మైనది దేవుని వాక్యాన్ని కంఠత చేసి దానిని హృదయములో పదిలపరచు కొనుట (మత్త 4:1–11, కీర్త 119:9–11). విజయానికి మరొక మంచి మార్గము లేదు ! నీవు కంఠత చేయుటకైన వచనాలు కొన్ని:

హెబ్రీ 4:12, యోహా 8:32, రోమా 12:1, యాకో 4:6–8, 1 యోహా 4:4, ఫిలి 4:19, రోమా 12:2, యాకో 5:16, లూకా 10:18–19, కీర్త 139:23–24, 2 కొరి 5:17, 12:9–10, 1 పేతు 5:8–9.

**శిష్యరికము**

దూతలు, సాతాను, దురాత్మలు మరియు ఆధ్యాత్మిక పోరాటమును అర్థము చేసుకొనునట్లు నేనెలా నూతన విశ్వాసులకు సహాయము చేయగలను ? బోధించుటకు ఈ అధ్యాయములో ఎన్నో విషయాలున్నవి గనుక నెమ్మదిగా కొద్ది కొద్దిగా భోదించుము. వారు అర్థము చేసుకొనుటకు నీ వ్యక్తిగత అనుభవములను పంచుకొనవచ్చును. ఆధ్యాత్మిక పోరాటమును గూర్చి ఇంకా బాగా అర్ధము చేసుకున్న వారెవరైనా నీకు తెలిసియుండవచ్చు. నీవు శిష్యుడిగా చేస్తున్నవాడితో మాటలాడమని వారిని అడుగుము. వారికున్న ఏ ప్రశ్నలకైనా జవాబులిమ్ము. ఈ విషయాలను ఇంకా నేర్చుకొనుటకై “ఆధ్యాత్మిక పోరాటము” అను నా పుస్తకాన్ని వినియోగించుము. ఇది చాలా క్లిష్టమైన అంశము గాని మీరును ఇతరులును నేర్చుకొనుటకు ప్రాముఖ్యమైన అంశము. భయపడవలసినదేమి లేదు, దేవుడు విజయము పొందెను.

# 11. తండ్రితో సమయము గడుపుట

## (నేను దేవున్ని బాగుగా తెలుసుకొనుట ఎట్లు?)

ఇతరులతో సమయము గడుపకుండా వారిని మనము బాగుగా ఎరుగుట సాధ్యం కాదు. అందుకే పిల్లలు తల్లిదండ్రులు ఒకరినొకరు బాగుగా ఎరుగుదురు. వారు ఒకరితోనొకరు మాటలాడుతూ, ఒకరు మాట్లాడగా మరొకరు వింటారు. దేవునితో దగ్గరగా జీవించుటకు ఇదొకటే మార్గము. ఆయనతో సమయము గడుపుతూ – ఆయనతో మాటలాడుతూ మరియు ఆయన మాట్లాడగా వినుచూ ఉండాలి. దీనిని ఆదివారము ఉదయాన మాత్రమే చేయుటయనేది వారానికి ఒక రోజే తిని పెరుగగలనని తలంచుటవలె నున్నది. ప్రతిరోజు ఆయనతో సమయం గడుపాలి !

ఆరాధనలోను ప్రార్థనలోను మనము దేవునితో మాటలాడుదుము. ఆయన తన వాక్యము ద్వారా మనతో మాటలాడుతున్నాడు. వాక్యాన్ని కంఠత చేయుటలో గల మరొక ప్రయోజనమది. ఆయనతో సహవాసము మనకే అవసరమని కాకుండా ఆయన కూడా మనతో సహవాసము కోరుతున్నాడు. ఆయన మనతో వ్యక్తిగతంగా సంబంధము కలిగియుండ వలెనని ఆశిస్తున్నాడు (1 యోహా 10, 19, ఆది 5:1, లేవీ 26:12). అందుకేఆ యనవ ఽనలనుస్ృజించి,వ ఽనముఎాపముచేసిఆ యన నుండి వైదొలగగా ఆయన మనలను విమోచించుటకై మూల్యం చెల్లించాడు (గలతి 3:13).

ఆయనను గూర్చి తెలుసుకొని తన వాక్యాన్ని బాగుగా ఎరిగి దేవునితో నాణ్యమైన సమయాన్ని గడుపుటయనేది మన ఆత్మీయ అభివృద్ధికి ప్రాముఖ్యమైన

అంశము. వాక్యమును ధ్యానిస్తూ ఆయన స్వరమును వినుటయనేది ఆయనతో సమయము గడుపుటకు కీలకమైనది. అది లేకుండా ఎదుగుట అసాధ్యం.

దీనిలో మంచిదని చెడ్డదనే మార్గమేమి లేదు. ఒక్కొక్కరితో మనకున్న సంబంధము భిన్నమైనది, అలాగుననే దేవునితో మనము గడిపే సమయములోను వ్యత్యాసముంటుంది. అయితే తనతో సంబంధము కలిగియుండుట ప్రాముఖ్యమైనది. తన వాక్యము ధ్యానించుట, ఆయనతో మాటలాడుట మరియు ఆయన మాటలాడగా వినుటయను ఈ మూడు ఉన్నంత కాలం ఆయనకు సమీపంగా ఎదుగుదుము.

మిగతావి చేయుట కంటే ముందుగా దీనికి ప్రాధాన్యతనివ్వడం చాలా ప్రాముఖ్యమైనది. యేసును కలినికొనుటకు నీకు ప్రతిరోజు సమయమివ్వ బడినదన్నట్లుగా భావించుము. నీవు వెళ్ళకుండా వుండినపుడు ఆయన వేచియుందేటట్లుగానో లేదా బాధపడేటట్లుగానే చేయకండి. ప్రతి దినం ఒక ప్రత్యేక సమయము మరియు స్థలాన్ని కేటాయించండి. బలవంతము గానో లేదా నిందారోపణతోనోగాక నిజముగా ఆయనతో సమయం గడుపవలెనని ఆయనకు సమీపంగా నుండవలెనని కోరి స్థిరముగా నుండుడి. దేవుడు చూపుతున్న విషయాలకై ప్రార్థించుటకు, నీ మనసునకు వచ్చినదానిని వ్రాసుకొనుట ద్వారా జ్ఞాపకముంచుకొనుటకు, ప్రశ్నలను వ్రాసుకొనుటకునీ బ ైబిల్,ఒ కకాగితమువ ురియు ెపెన్సిల్నుద గ్గర పెట్టుకొనుము. నీ ప్రార్థన మనవులను వ్రాసుకొనుట లేదా నీ ఆధ్యాత్మిక దినచర్యను వ్రాసుకొనుట కూడా చాలా అర్థవంతముగా నుండును.

దేవునికిని నీకును వదియూ అడ్డుగా నుండకుండునట్లు ఏదైనా పాపము నీ జీవితమున నున్నయెడల మొదట దానిని ఒప్పుకొనుము. తరువాత జాగ్రత్తగా మరియు నెమ్మదిగా కొన్ని వచనములను చదువుము. స్తుతి ఆరాధనకు కొంత సమయము వెచ్చించుము. ఆయన నీకు చేస్తున్న వాటన్నిటికై ఆయనకు కృతజ్ఞతలు సమర్పించుము. ఇతరుల అక్కరల నిమిత్తమై ప్రార్థించిన తరువాత నీ అక్కరల కొరకును ప్రార్థించవచ్చును. ఇతరుల మరియు నీ అక్కరల నిమిత్తమై నీవెలా ప్రార్థించవలెనో దేవుని అడుగుటకు జాగ్రత్త వహించుము. వారి మరియు నీ అక్కరలకు పరిష్కారముగా కనబడుతున్న వాటిని ముందుగానే ఊహించి ప్రార్థించకుము. సమస్యను ఆయన ముందుంచుట వలన తనే తగిన సమాధానాన్ని తన సమయమందు దయచేయునట్లు ప్రార్థించుము. ఈ ప్రార్ధన సమయమంతటిలో ఆయన స్వరము వినుటకు జాగ్రత్తపడుము. ఒక్కడే అస్తమానం మాటలాడుట వలన ఏ సంబంధమును అభి వృద్ధిచెందదు. మన తరువాతి అధ్యాయములో చూడబోతున్నట్లు వినుట కూడా చాలా ప్రాముఖ్యము.

**శిష్యరికము**

దేవునితో నవుయము గడుమవుట వలన ఆయనను బాగుగా తెలుసుకొనగలదనుటకై నూతన క్రైస్తవులకు నేనెలా సహాయం చేయగలను? రక్షణ తరువాత శిష్యరికమందు వెంటనే ప్రారంభించగల అతి ప్రాముఖ్యమైన అంశమిది. పై విషయాలన్నిటిని వారికి భోదిస్తూ మీ సలహాలను మరియు వ్యక్తిగత అనుభవములను పంచుకొనుము. బి నీవు దేవునితో ప్రార్ధనలో

సమయము గడుపుతుండగా వారు గమనించునట్లు మొదటి నుండి వారు మీతో కలిసివచ్చునట్లు చూడుము. మీతో వారు కలిసి చేయునట్లు ప్రార్థనలో వారిని భాగస్తులుగా చేర్చుకొనుడి. వారు తరువాత దినాలలో తమకై తాము స్వతహాగా ప్రార్ధన చేయుటకు ఇది సహాయము చేయును.

వారిని కలిసిన ప్రతిసారి ప్రార్ధనను వారు ఎలా అభ్యసిస్తున్నారో, దేవునితో సమయము గడుపుటలో ఆయనను గూర్చి ఇంకా ఏవైనా ప్రశ్నలున్నచో వారిని అడిగి తెలుసుకొనుడి. వారికి జవాబిచ్చుటలో మీరు సూటిగా మరియు యధార్థంగా వ్యవహరించండి. దేవునితో సంబంధము కలిగియుండుటకై నాణ్యమైన సమయమును ఆయనతో గడుపునట్లు తరచుగా వారిని ప్రోత్సహించండి.

## 12. దేవుని నడిపింపును వెంబడించుట
## (దేవుడు నన్నేమి చేయవలెనని కోరుతున్నాడో తెలుసుకొనుట ఎట్లు?)

పిల్లలు ఎదుగుతుండగా తను లేదా ఆమె తమ తల్లిదండ్రులు సంతోషపడ గలిగే క్రియలను చేయవలెనని కోరుదురు. వారి తల్లిదండ్రులను వెంబడిస్తూ వారు తమను ఏమికోరుతున్నారో వాటినే చేయవలెనని కోరుదురు. వారి తల్లిదండ్రులు చెబుతున్నదేమో వినుట ప్రాముఖ్యమైనది. గనుక వారు మాటలాడుతుండగా వినుటకు నేర్చుకొనవలెను. క్రైస్తవులముగా మన పరలోకపు తండ్రి మనకు ఏమి చెబుతున్నాడో వినుటకు మనము నేర్చుకొనవలసి యున్నది.

దేవుడు మనతో మాటలాడుటకు కోరి తరచుగా ఆయన మాటలాడును. తన స్వరము వినుటకు నేర్చుకొనవలెనని ఆయన కోరుతున్నాడు (కీర్త 81:13, యిర్మీ 38:3, కీర్త 50:3). తనతో వ్యక్తిగత సంబంధమునకు ఇది చాలా ప్రాముఖ్యమైనది. ఆయన దేవుడైయున్నాడు గనుక ఆయన నుండి సమాచారము లేదా సంభాషణ దొరుకును. మనము మాటలాడగా ఆయన వినగలిగితే ఆయన మనతో మాటలాడగలడు కూడా. అది సాధ్యమైనదే గాక ఆయన మనతో సహవాసము కలిగియుండవలెనని సృజించెను. గనుకఇ దివాాస్తవమైనది.అ ంతకువి ంంచిఇ దిఆ వశ్యమైనది– ఈ మార్గముననే మనుష్యుడు దేవుని తెలుసుకొనగలడు.

మనము ఒకరితో ఒకరము సంభాషిస్తున్నపుడు మాటలను, శరీర కదలికలను మరియు లిఖితపూర్వకమైన వ్రాతప్రతులను వాడెదము. దేవుడు కూడా మనతో సంభాషించుటకు వేరు వేరు పద్ధతులను వాడుతుంటాడు. ఈరోజు

దేవుడు మనతో ఎలా మాటలాడుతున్నాడు? దేవుని చిత్తము తన ఉద్దేశ్యములు, మరియు ప్రణాళికలు, ఆయన స్వభావము, అన్నియూ లిఖించబడిన పరిశుద్ధ గ్రంథములో మనకు బయలుపరచబడినవి (హెబ్రీ 4:12, 2 తిమో 3:16). వ్రాయబడిన లేఖనభాగములో నుండి పరిచయమున్న మాటలను మనస్సుకు తెచ్చి, మనమున్న పరిస్థితిలో తన వాగ్దాన మొకటి మనసున తట్టి, ఏదైనా ఒక సంఘటన, వచనము, భాగము మనస్సుకు తోచినపుడు, నూతనంగా ఏదైనా సాక్షాత్తు తారసపడి లేదా మన అక్కరతీరునట్లు వినుచున్న మాటలు మన అంతరంగములో నాటబడగాదేవుడుఇ లాత నవాక్యముద్వారావ ాటలాడుతున్నాడు. పరిశుద్ధాత్ముడు ఇలా వ్రాయబడిన దేవుని వాక్యాన్ని తీసికొని మన హృదయాలకు దానిని అన్వయింపజేయును (యోహా 16:6–13, రోమా 8:26–27).

ఇతర మనుష్యుల ద్వారా కూడా దేవుడు మాటలాడును, మంచి సలహా మరియు సూచనలిచ్చి విశేషముగా మనలను ఎరిగియున్న పరిణతి చెందిన విశ్వాసుల ద్వారా ఆయన మాటలాడును. అది దేవుని నుండి వచ్చిన ఒక సూచన లేదా మంచి సలహాయని మనము గ్రహించునట్లు మన అంతరంగములో పరిశుద్ధాత్ముడు సహాయము చేయును.

దీనికి తోడుగా, దేవుడు కొన్నిసార్లు మనతో నేరుగా మాటలాడును. మన చెవులతో వినగలిగే శబ్ధముతో గాక, మన అంతరంగములో, మన హృదయములో ఆయన స్వరమును వినెదము. ఒకసారి నీవు ఆ స్వరమును గుర్తించి దానికి స్పందించ నేర్చుకొన్నపుడు, ఆయన నీతో మాటలాడుచున్నాడని స్పష్టమగును.

దేవుని స్వరము ఎలాగుండునో గ్రహించుటకు మొదట సూచనగా – మెల్లని, మృదువైన చిన్నని సున్నితమైన స్వరమని దానిని 1 రాజు 19:11–13 లో మనము చూస్తున్నాము. ఆ మెల్లని చిన్న స్వరములో ఆయన వ్యక్తిత్వము ముద్రించబడి, ఎంతో స్పష్టముగా మనము గుర్తించ నేర్చుకొనునట్లు, దానిలో నుండి మనకు సందేశములను అందించునని నేను జ్ఞాపకం చేసుకోగలను. అవి నన్ను ఇంకా వెంటాడటుతూనే ఉన్నాయి. దేవుడు ఒకటి చేయమని నా మనసులో చెప్పగా నేను విధేయత చూపిన సందర్భములను కూడా నేను బాగా గుర్తించుకొంటిని.

వినుటకు మనము నేర్చుకున్నపుడు, మన హృదయాలలో జ్ఞానోదయము కలిగించే గొప్ప ఆలోచనలను ఆయన కలిగించునని మనము గుర్తించెదము. దేవుడు సూటిగా వెనువెంటనే ఒక ఆలోచనను మన హృదయములో పుట్టించును. ఒకటి గమనించుట ద్వారా కూడా ఆయన ఒక క్రొత్త దృకృదమును పుట్టించును. క్రొత్త ఆశలను ఆయన మన హృదయములో పుట్టించును. అనేకసార్లు అవి మనవి కాకున్నను, దేవుని మెల్లని చిన్నని స్వరము మనలో ఆలోచనలుగా పుట్టగా అవి మన ఆలోచనలేనన్నట్లుగా తోచును.

నేను ప్రసంగాలు మరియు పాఠములు సిద్ధపరచుటకై చదువుతుండగా, తన ఆత్మ ద్వారా జ్ఞానోదయమును కలిగించు గొప్ప ఆలోచనలను పుట్టించుట నేను గ్రహిస్తుంటాను. నేను ఇతరులను విచారిస్తుండగా లేదా పరామర్శిస్తుండగా ఆయన నడిపింపునకు నేను ఎపుడు సున్నితంగా స్పందిస్తాను. ఆధ్యాత్మిక పోరాటములో మనం ఉన్నపుడు దేవుడు

మనకిచ్చుచున్న సూచనలు మరియు హెచ్చరికలను వినుట ప్రాముఖ్యము. ఈ పుస్తకము వ్రాస్తుండగా కూడా దేవుడు నన్నేమి చెప్పమని, ఏమి చెప్పకూడదని మరియు ఎలా చెప్పమని నడిపిస్తున్నాడో నేను గ్రహిస్తుండాలి.

అనేకసార్లు ఈ మెల్లని చిన్నని మరియు జ్ఞానోదయము కలిగించు ఆలోచనలు నా హృదయములో ఒక ఆశను పుట్టించును. పునఃరుద్ధానపు మొదటి ఆదివారమున ఎమ్మాయు మార్గమున యేసుతో మాటలాడిన శిష్యులు దీనిని అనుభవించిరి (లూకా 24:32). దావీదు కూడా దీనిని అనుభవించెను (కీర్త 39:1-3). మీ ఆత్మలయందు రేపబడి కదలించబడుటను మీరు ఎపుడైనా గుర్తించారా ? బహుశా ఇది ఒక పాట, ప్రసంగము, సాక్ష్యమును వింటుండగా లేదా ప్రక ృతిని వీక్షిస్తుండాగ జరుగవచ్చును? ఇది ప్రాముఖ్యమైన దానిని మనకు చూపిస్తూ తన జ్వాలను మనలో రేపుతూ, తన పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మన హృదయాలను రగిలించుటయే. ఈ మెల్లని చిన్నని స్వరము మన హృదయాలలో ఆశను పట్టించునట్లు జ్ఞానోదయము కలుగజేయు గొప్ప ఆలోచనలను మన ఆత్మలో పుట్టించును. ఇది ఎల్లపుడు ఒక సున్నితమైన మెల్లనిస్వరము.ఆ యనస్వరమేమిపలుకుచున్నది? దేవునిన ుండి మనము దేనిని వినునట్లు కోరగలము ? వినువారికి దేవుడు ఏ సంగతులను తెలియజేయవలెనని కోరుతున్నాడు ?

మనలో చాలా మందికి మొదటిసారి దేవుడు మాటలాడుట వినగా, ఆయన పాపమును గూర్చి మనలను ఒప్పింపజేస్తూ రక్షింపబడు అవసరత యున్నదని తెలియజేయును (యోహా 16:7-11, 1 థెస్స 1:4-5). రక్షింపబడిన తరువాత మన జీవితములోనున్న పాపమును చూపించునట్లు దేవుడు

మాటలాడును. మనము ఒప్పుకొని విడిచిపెట్టునట్లు ఆయన మనలను పాపము విషయములో ఒప్పింపజేయును.

దేవుడు మనతో మాటలాడు రెండవ సందేశము ఏదనగా, బోధ మరియు నడిపింపు (యోహా 16:30). బైబిల్ నిండి అనేకమైన ఉదాహరణలు గలవు. ఆయన యెరుషలేమునకు వెళ్ళినపుడు పరిశుద్ధాత్ముడు తనను ఏమి హెచ్చరించినాడో పౌలు తెలియజేసాడు (అపో 20:22-23). ఫరో కలనను గూర్చి యోసేపు వినినపుడు, దేవుడు దాని భావాన్ని ఆయనకు తెలియజేసాడు (నెబుకద్నేజరు యొక్క కల మరియు దాని భావాన్ని దేవుడు దానియేలునకు తెలియజేసాడు, యాకోబు మరియు సమూయేలు - ఇద్దరికిని దేవుడు తన నడిపింపును అనుగ్రహించెనని తెలియజేసాడు (ఆది 46:2, 2 సమూ 23:2), దేవాలయమునకు తల్లిదండ్రులతో వచ్చిన శిశువైన యేసును కనుకొనునట్లు సిమియోను ఆత్మచే నడిపింపబడెను (లూకా 2:25-28). దేవుడు తన ఆత్మ ద్వారా యేసును నడిపించెనని బైబిల్ అనేకసార్లు తెలియజేస్తున్నది (మార్కు 2:8, యోహా 13:21) గ్రుడ్డివాడైన పౌలు నొద్దకు వెళ్ళమని దేవుడు అననియాకు చెప్పెను (అపో 9:11-15). దీనిని ఉదహరించుటకై నేనెపుడు చెప్పు ఒక పోలిక - కాపరి మరియు గొర్రె అను ఉదాహరణ. తన గొర్రెలు తన స్వరమును విని తనను వెంబడించునని యేసు చెప్పెను (యోహా 10:4, 16,27). తన స్వరమును విని స్పందించి తన్ను వెంబడించువాడే శిష్యుడని యేసు నిర్వచించెను. ఆయన నీతో మాటలాడుతున్నపుడు తన స్వరమును నీవు గుర్తిస్తున్నావా ? ఆయన తెలియజేయునవన్నిటిని నీవు వెంబడిస్తున్నావా?

చాలా సంవత్సరము క్రితము దేవుడు నన్ను ఎక్కడ సేవచేయవని

కోరుతున్నాడాయని సంఘములను వెదకుతుంటిని. ఒక సంఘము వచ్చి వారితో మాటలాడి ఆర్టిని సమర్పించుమని మమ్మును అడిగిరి. మేము వెళ్ళవలెనని లేదా వెళ్ళకూడదని – దేవుడు ఏమి కోరుతున్నాడో అపుడు మాకు స్పష్టత లేదు, అయిననూ ఆ సంఘము మమ్మల్ని అంగీకరించి చేర్చుకొనుటకు వారి ఏర్పాట్లలో ముందుకు వెళ్ళిరి. వారు మాకు ఏకగ్రీవంగా వందశాతం ఓటువేసిరి. మేము చేరుతున్నామా లేదా అని చివరిసారిగా మమ్ము అడుగుదురేమోయని ఆ తీర్మానం విషయములో మేము ఎంతగానో తొందరపడితిమని నేను గుర్తుచేసుకుంటున్నాను. ఫోను మైగు సమయానికి కూడా నాకు స్పష్టత లేదు, కాని నేను ప్రార్థిస్తుందగా దేవుడు దానిని త్రోసిపుచ్చమని చెబుతున్నట్లు చివరికి గ్రహించాను. నేను నిజంగా అక్కడికి వెళ్ళాలని తలంచాను గాని దేవుడు వద్దని చెబుతున్నట్లు గ్రహించాను. ఆరు నెలల తరువాత మేము ఇపుడు గత 35 సంవత్సరములుగా పనిచేస్తున్న సంఘానికి నడిపించాడు. ఆ సంఘమందు అనేక సమస్యలున్నవి మరియు అక్కడికి వెళ్ళకూడదని మాకు చెప్పిరి, కాని మేము సేవ చేయవలసిన స్థలమదేయని దేవుడు మాకు తెలియజేసి అక్కడ మమ్ములను ఆశీర్వదించెను. అందుచేత దేవుడు మాటలాడగా విని ఆయన నడిపింపునకు లోబడుట చాలా ముఖ్యము.

కేవలం సమాచారము అందించవలెననిగాక దేవుడు సమాధానము, ఆధరణ,బ లముువ ురియుు ప్రోత్సహించువ ూటలనుత ెలియజేయును (యోహా 14:27, ఫిలి 4:6–7). శోధనల గుండా వెళుతుండగా మనము సమాధానము మరియు ఆధరణను పొందుదుము.

ఆయన స్వరము ప్రజలను సేవలోనికి పిలిచుచున్నది (1 తిమో 1:12, 2:6-7) మరియు ఆయన పిలిచిన వారిని ఏమి చెప్పవలెనో ఏమి చేయవలెనో వారికి తెలిజేస్తున్నది. మోషే దీనికి ఉదాహరణగానున్నాడు (నిర్గ 4:10-12) నీవు ఎవరితోనైనా ఆధ్యాత్మిక సంగతులను గూర్చి మాటలాడుతుండగా అకస్మాత్తుగా సరియైన ఆలోచనలు కలుగుట మరియు నీవు ఊహించని రీతిలో దేనినైనా వివరించుట కొన్నిసార్లు నీవు గమనించే యుంటావు.

నేను బోధిస్తుండగా మరియు ప్రసంగిస్తుండగా సరైన మాటలను ప్రకటించునట్లు నేను దేవునిపై ఆధారపడుదును. నేనెప్పుడు ప్రారంభానికి ముందే ప్రార్థిస్తాను. ఆయన స్వరమును నా ద్వారా ప్రతి ఒక్కరు వినునట్లును తన మాటలను నా నోటనుంచుమని అడుగుదును. నేను ఆయన స్వరమును వినుట అవసరము, నీవునూ ఆయన నుండి వినుట అవసరమైయున్నది.

చివరన తన సంభాషణ తన్ను ప్రత్యక్షపరచుకొనునట్లు జరుగును. దేవుడు ఎంత శక్తిమంతుడో, ఆశ్చర్యకరుడో లేదా ఘనుడో మనకు తెలియునట్లు తరచుగా త్ర్యక్షపరచబడును. ఇది ఆయన ఆత్మ యేసును గూర్చి మనకు బయలుపరచుటయే మనము ఆయనకు స్తుతి మరియు ఆరాధనల ద్వారా స్పందించునట్లు అట్లు చేయును. ఇది తరచుగా నాకు సంగీతము లేదా సాక్ష్యముల ద్వారా కలుగును గనుక ఆయన తన మెల్లని స్వరము ద్వారా మనతో మాటలాడునని చూస్తున్నాము. మన హృదయాలకు జ్ఞానోదయము కలుగు గొప్ప ఆలోచనల ద్వారా ఆయన కొన్నిసార్లు మాటలాడును. మన ఉద్రేకములు మరియు అనుభవములను ప్రభావితం చేయున్నట్టి ఆలోచనలు మన హృదయములో ఆశను పుట్టించునట్లు ఆయన మాటలాడును. ఆయన

మనతో చేసే సంభాషణ మనలను ఒప్పంపచేయునదిగా, సమాచారం మరియు నడిపింపును కలుగజేయునదిగా, సమాధానము మరియు ప్రోత్సాహము, పరిచర్యలో సామర్థ్యమును, మరియు ఆయనను ఆరాధించునట్లు మనకు తన్ను ప్రత్యక్షపరచునదిగా ఉండును.

గతవారమంతా ఆయన నీతో వీటిలో ఏ మార్గాన మాటాలుడుతుండెను? ఏ మార్గాన ఇపుడు మాటలాడుతున్నాడు? రానున్న వారములో ఏ విషయములయందు ఆయన మాటాలాడవలెనని కోరుతున్నావు ? దేవుని స్వరము ఏలా వినిపించునో ఇపుడు నీవు కొంత తెలిసికొని యుండగా మరియు ఆయన సంభాషించు విషయాలేమిటో తెలిసికొనియుండగా, ఈ వారమంతా వాటిని వినుటకు జాగ్రత్తపడుము.

**శిష్యరికము : దేవుని స్వరము వినునట్లు నూతన క్రైస్తవులకు నేనెలా సహాయము చేయగలను** ?

దేవుని స్వరము వినుటను నేర్చుకొనుట ఒక కళగా అనేకమంది విశ్వాసులు అభివృద్ధి చేసుకొనలేదు. నీ జీవితమందు ఈ విషయములో మీరు ఎదుగుటకు జాగ్రత్తపడుడి. ఈ అధ్యాయములోని సంగుతలను నీవు శిష్యుడిగా చేస్తున్న వారికి బోధించుము, నీ జీవితములో నుండి ఉదాహరణలిచ్చి వారి ప్రశ్నలకు జవాబులను అందించుడి. మీరు భవిష్యత్తులో మరలా కలిసినపుడు ఇది నిరంతరము అభ్యసించు ఒక ప్రక్రియ. దీనిని వారెలా అభ్య సిస్తున్నారో మరియు ఏమి నేర్చుకొను చున్నారో అడిగి తెలుసుకొనుడి. దీనిని అభ్యసించుటకు తగిన సమయం కేటాయించుటకై వారిని ప్రోత్సహించుడి మీరు నేర్చుకునే విషయాలను కూడా వారితో పంచుకొనుడి.

# 13 కుటుంబమునందు నీ వంతు బాధ్యతను నిర్వర్తించుట
## (కుటుంబములో ఇతరులకు నేనెలా సహాయము చేయగలను?)

ఒక శిశువు నడచుటకు మరియు మాటలాడటకు ప్రారంభించగానే ఇంటి చూట్టూ పరుగెత్తి సహాయం చేయవలెనని చూస్తాడు. ఇతరులకు సహాయం చేయుటకై చిన్న చిన్న పనులను చేస్తాడు. మొట్టమొదటిగా ఎలా సహాయం చేయాలో తెలియకున్ననూ, అతడు ప్రయత్నిస్తూనే ఉంటాడు. ఒకడికి సహాయం చేసే విషయమై తను ఏదైన చేసినటైతే చాలా గొప్పగా తలస్తాడు. దేవుని కుటుంబములోను ఇలాగే ఉండును. నూతన విశ్వాసి ప్రారంభములో ఎక్కువగా చేయలేడు, కాని వారేమైనా చేయగలరనే ఒక బలమైన కోరికను కలిగియుందడాలి. సాధ్యమైనంత వరకు ఏ విధముగానైననూ ఆత్మీయ కుటుంబమునకు సహాయము చేయవలెనని ఆశించుట సహజమే. ఇతరులకు సహాయం చేయవలెనని తలిదండ్రులు పిల్లలకు నేర్పిస్తారు. అలాగే ఇతరులకు సేవచేయుటకై దేవుడు తన బిడ్డలకు ఆత్మవరములను అనుగ్రహించును.

**ఆత్మవరములు**

రక్షింపబడిన సమయాన మనము పొందుకొనే అనేక ఆశీర్వాదములలో ఆత్మవరములు ఒకటి (1కొరి12). ఇవి ప్రతి ఒక్కరికి ఆత్మ అనుగ్రహించు సామర్థ్యములు. సాధారణంగా ప్రతి ఒక్కరు ప్రత్యేకముగా కొన్ని తలాంతులను కలిగియున్నట్టుగానే, ప్రతి విశ్వాసి కూడా కొన్ని ప్రత్యేకమైన ఆత్మవరములను కలిగియుంటాడు. ఇవి తలాంతులకు వేరుగా నున్నవి. క్రీస్తు శరీరములో ఇతరులకు సేవచేయునట్లు ప్రతి విశ్వాసికి పరిశుద్ధాత్ముడు ప్రత్యేకించి అనుగ్రహించు సామర్థ్యములు లేదా నైపుణ్యతలు (1కొరింథి 12:4-31). ఒకడి స్వప్రయోజనము కొరకు ఆత్మవరములు ఇవ్వబడలేదు. అవి క్రీస్తు

శరీరములో ఇతరులకు పరిచర్య చేయుటకై ఉద్దేశించబడినవి (ఎఫె. 4:2). మీ వరములను మీరు వాడనట్లైతే, మీ చుట్టునున్న క్రైస్తవులు పొందవలసినంతగా మేలు పొందలేరు.
ప్రతి విశ్వాసి ప్రత్యేకంగా జతచేయబడ్డ కొన్ని వరములను కలిగియున్నాడు. వేల కొలది వివిధ రంగులను పుట్టించుటకై పసుపు, ఎరుపు మరియు నీలియను మూడు రంగులను ఒక దానితో ఒకటి జత చేసినట్లుగా, విశ్వాసిలోను ఈ ప్రాధమిక వరములు ప్రత్యేకముగా జత చేయబడినవి. మనలో ఏ ఇద్దరును ఒకే ప్రమాణములో వరములను కలిగియుందరు.

**కాపరి:** ఒక విశ్వాసుల గుంపు యొక్క ఆధ్యాత్మిక జీవితమును కాయుటలో ధీర్ఘకాలం వ్యక్తిగత బాధ్యతను కలిగియుండుటకైన ప్రత్యేక సామర్ధ్యమునే కాపరి వరము అందురు.

**బోధించుట:** సంఘ క్షేమాభివృద్ధి కొరకైన పరిచర్యలను జరిగించుటకు కావలసిన సమాచారమును తెలియజేయుట వలన సభ్యులు ఇతరులకు సేవచేయ నేర్చుకొనునట్లు చేయు ప్రత్యేక సామర్ధ్యమునే బోధించు వరము అందురు.

**ప్రకటించుట:** ఆధ్యాత్మిక ఎదుగుదలకైన శిక్షణ మరియు బోధ కలుగునట్లు లిఖితములైన వాక్యమును విషదపరచి మరియు దానిని ఆయా పరిస్థితులకు అన్వయింపచేస్తూ దేవుని వాక్యమును ప్రకటించగల ప్రత్యేక సామర్ధ్యమునే ప్రకటించుట లేదా ప్రసంగించు వరము అందురు.

**నాయకత్వము:** దేవుని చిత్తానుసారముగా భవిష్యత్తు కొరకైన లక్ష్యాలను నిర్ణయించి, దేవుని మహిమార్ధమై ఈ లక్ష్యాలను ఇతరులు స్వచ్ఛంధంగా మరియు ఏకతాత్పర్యముతో సాధించగలిగే రీతిలో వాటిని వీరికి నేర్పించు

సామర్ధ్యమునే పరిచర్య వరము అందురు.
**కరుణించుట:** శారీరక, మానసిక మరియు నైతిక సమస్యలతో బాధపడుతున్న వారిపై జాలిపడి, సానుభూతిని తెలియజేస్తూ ఆ సమస్యల నిర్మూలనకై సంతోషముగా క్రీస్తు ప్రేమను క్రియలలో కనపరచగల ప్రత్యేక సామర్ధ్యమునే కరుణించు వరము అందురు.

**పంచిపెట్టుట:** ఇతరులు వారి ఆత్మవరములను ఫలవంతముగా వృద్ధి చేసుకొనునట్లు సంఘ సభ్యుల జీవితము మరియు పరిచర్యలో వారి తలాంతులు లేదా ఆస్తిపాస్తులను పెట్టుబడిగా కర్చుచేయగల ప్రత్యేక సామర్ధమునే పంచిపెట్టు వరము అందురు.

**ఇచ్చుట:** స్వచ్ఛందముగాను సంతోషముగాను ప్రభువు పనికై భౌతిక వనరులను సమకూర్చుటకైన ఒక ప్రత్యేక సామర్ధ్యమునే ఇచ్చుటయను వరము అందురు.

**ప్రోత్సహించుట:** సంఘమందు సభ్యులు సహాయము లేదా కుదుటుబాటు పొందునట్లు తగిన రీతిలో వారికి ఆధరణ, ఓదార్పు, ప్రోత్సాహము మరియు విమర్శతో కూడిన మాటలను అందించగల ప్రత్యేక సామర్ధ్యమునే ప్రోత్సహించు వరము అందురు.

**విశ్వాసము:** అసాధారణ రీతిలో దేవుని శక్తి సామర్యములను నమ్మగలుగుటకైన ప్రత్యేక సామర్ధ్యమునే విశ్వాసమను వరము అందురు. విజ్ఞాపన: ఒక సాధారణ విశ్వాసి చేయగలిగిన దానికంటెను మించి క్రమముగాను మరియు జవాబును పొందుకొను వరకు ధీర్ఘకాలంగా పదే పదే ప్రార్థించగల ప్రత్యేక సామర్ధ్యమునే విజ్ఞాపన వరము అందురు. వివేచన: ఏదైనా తలంపు, బోధ, సత్యము లేదా ప్రవర్తన వాస్తవమునకు

సామర్థ్యమునే పరిచర్య వరము అందురు.

**కరుణించుట:** శారీరక, మానసిక మరియు నైతిక సమస్యలతో బాధపడుతున్న వారిపై జాలిపడి, సానుభూతిని తెలియజేస్తూ ఆ సమస్యల నిర్మూలనకై సంతోషముగా క్రీస్తు ప్రేమను క్రియలలో కనపరచగల ప్రత్యేక సామర్థ్యమునే కరుణించు వరము అందురు.

**పంచిపెట్టుట:** ఇతరులు వారి ఆత్మవరములను ఫలవంతముగా వృద్ధి చేసుకొనునట్లు సంఘ సభ్యుల జీవితము మరియు పరిచర్యలో వారి తలాంతులు లేదా ఆస్తిపాస్తులను పెట్టుబడిగా కర్చుచేయగల ప్రత్యేక సామర్థమునే పంచిపెట్టు వరము అందురు.

**ఇచ్చుట:** స్వచ్ఛందముగాను సంతోషముగాను ప్రభువు పనికై భౌతిక వనరులను సమకూర్చుటకైన ఒక ప్రత్యేక సామర్థ్యమునే ఇచ్చుటయను వరము అందురు.

**ప్రోత్సహించుట:** సంఘమందు సభ్యులు సహాయము లేదా కుదుటుబాటు పొందునట్లు తగిన రీతిలో వారికి ఆధరణ, ఓదార్పు, ప్రోత్సాహము మరియు విమర్శతో కూడిన మాటలను అందించగల ప్రత్యేక సామర్థ్యమునే ప్రోత్సహించు వరము అందురు.

**విశ్వాసము:** అసాధారణ రీతిలో దేవుని శక్తి సామర్థ్యములను నమ్మగలుగుటకైన ప్రత్యేక సామర్థ్యమునే విశ్వాసమను వరము అందురు.

**విజ్ఞాపన:** ఒక సాధారణ విశ్వాసి చేయగలిగిన దానికంటెను మించి క్రమముగాను మరియు జవాబును పొందుకొను వరకు ధీర్ఘకాలంగా పదే పదే ప్రార్థించగల ప్రత్యేక సామర్థ్యమునే విజ్ఞాపన వరము అందురు.

వివేచన: ఏదైనా తలంపు, బోధ, సత్యము లేదా ప్రవర్తన వాస్తవమునకు

దేవుని నుండియా, మనుష్యుల నుండియా లేదా సాతాను నుండి కలిగినదనే నిశ్చయతను కలిగియుండే ప్రత్యేక సామర్థ్యమునే వివేచన వరము అందురు.

**అద్భుతములు:** సాతానుడి కృత్యాలను గ్రహించి మనుష్యుల జీవితాలలో దయ్యముల కృత్యాలను నివారించుటకై చేయు అసాధారణ చర్యల కొరకైన ప్రత్యేక సామర్థ్యమునే అద్భుతములు చేయు వరము అందురు.

**నీ వరములను కనుగొనుట ఎలా?**

నీవు ఇతరులకు ఏ విధంగా సహాయం లేదా పరిచర్య చేయగలవో మొదట ప్రారంభించుము. కొన్ని విషయాలలో నీవు ఆనందించునంతగా మరియు తేలికగా వాటిని చేయుట నీవు కనుగొందువు. నీవు కొన్ని విషయాలను జరిగించుటలో సమర్థుడవని కొందరు నిన్ను గుర్తించి పరిచర్యలను చేయుటకు వారు నిన్ను ప్రోత్సహించుటను నీవు చూసెదవు. నీవు ప్రతిది చేయలేవు. మరియు నీవు చేయు ప్రతిదానిలో సమర్థుడవని పించుకొనలేవు. కాని నీవు ఆనందంగా చేయుచున్న కొన్ని పరిచర్యలు మరియు నీ సమర్థతను ఋజువు పరచుకున్న పరిచర్యలే దేవుడు నీకు వరములుగా నిచ్చాడని గ్రహించుము. పైన బోధించబడిన వరముల కలయికతో ఇతరులకు భిన్నంగా ఒకొక్కకరికి వారివారి సామర్థ్యము కొలది వరములు ఇవ్వబడును.

సత్ఫలితాలను పొందగలిగే విషయాలలో నీవు సేవచేయగలుగుచున్నట్లుగా కనుగొనినపుడు, వాటిని గూర్చి ఎక్కువగా నేర్చుకొని వాటిని చేయుటకు ఎక్కువ అవకాశల కొరకు కనిపెట్టండి. నీవు చేస్తున్న పరిచర్యలలో నీవలె చేయుటకు ఆశగలిగి రానిస్తున్న వారిని కనుగొనుము. ఈ పరిచర్యలలో ఇంకా బాగుగా రాణించుటకై వారి నుండి నేర్చుకొనుము. ఈ సామర్థ్యాలను వాడుతూ దేవుని మహిమార్థమై వాటిని సమర్పించండి. దేవుని ఇంటిలో ఇతరులను మరియు

యేసును సేవిస్తుండగా జీవితాంతము నీవు వృద్ధిచెందుతూ కొనసాగెదవు. **ఈనాడు మనము అన్యభావలలో మాటలాడవలెనని దేవుడు కోరుతున్నాడా?**

ఆత్మవరములను గూర్చి మనము చర్చించుచుండగా క్రైస్తవుల మధ్య భేదాభిప్రాయములను పుట్టించుచున్న వరములను గూర్చి ప్రస్తావించవలసిన అవసరమున్నది. వాటిలో ఒకటైన వరము, నేటికి గాక ఆనాటి ఆదిసంఘమునకు ఇవ్వబడిన వరమే అన్యభాషలు మాటలాడు వరము. రక్షింపబడిన సమయాన ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మచేత నింపబడినాడని బైబిల్ తెలియజేస్తుంది (1కొరింది 12:3, 6:19 ఎఫె 44-5, రోమా 5:5). ఆత్మ ఒకడిలో నివసింపకుంటే వాడు రక్షింపబడలేదు (యోహాను 7:37-39, 4:16-17, 1కొరింధి 6:19-20). అప్పటి నుండి మనము అంతకంతకు పరిశుద్ధాత్మను ఎక్కువగా పొందుకొనుట కాదు గాని మనము అంతకంతకు మరి ఎక్కువగా పరిశుద్ధాత్ముని వశమున చేరుటయే! మనము సంపూర్ణముగా ఆయన కప్పగించుకొని పరిశుద్ధముగా జీవించిన కొలది ఆయన మనలను నింపి మన ద్వారా పని చేయును.

అట్లైనచో అపో. 2,8,10 మరియు 19 లో విశ్వాసులైన వారిపైననే పరిశుద్ధాత్మది గివచ్చెననిచెప్పబడుటనుగూర్చిఏ మి?తి రిగిసంభవించని, ఒక్కసారే చోటుచేసుకొన్న అనుభవమే (అపో 8,10,19 లో తిరిగి సంభవించలేదు) అపో 2లో చూస్తున్నాము. త్రిత్వములో రెండవ వాడైన దేవుని కుమారుడు కన్యగర్భము ద్వారా ఒక్కసారే ఈ లోకములో ప్రవేశించినట్లు, త్రిత్వములో మూడవ వ్యక్తియైన పరిశుద్ధాత్ముడు కూడా ఒక ప్రత్యేకమైన విధానంలో ఒక్కసారే ప్రవేశించెను. పునఃరుత్థానమైన తరువాత యేసు కొందరు స్త్రీలకు,

అపొస్తలులకు మరియు పౌలునకు లేదా పత్మాసులో యోహానుకు కలిగిన ప్రత్యక్షతయందు ఆయన కనబడినపుడు ఈ భూమిపైకి ఆయన మరలా తిరిగి కన్యగర్భాన ప్రవేశించి రాలేదు. అలాగుననే అపొ 2 లోని సంఘటన కూడా తిరిగి సంభవించలేని కార్యమే.

అపో 2, కొన్ని సమయాలలో కొందరి విశ్వాసులపైననే పరిశుద్ధాత్మ దిగివచ్చిన నాటి పాతనిబంధన ధర్మశాస్త్ర కాలము నుండి, రక్షణ తరువాత విశ్వాసులందరిపైన జీవితాంతమై పరిశుద్ధాత్మ దిగివచ్చిన క్రొత్తనిబంధన కృపా కాలనికి మార్పుచెందుతున్న సమయం. అపోస్తలులు అప్పటికే యేసు బోధనలను అంగీకరించి రక్షింపడిరి. అదే సత్యము అపో 8లో సమరయులకు, అపొ10లో పాలస్తీనాలోని అన్యులకు, మరియు అపో 19 లో పాలస్తీనా అవతలి దేశాలలోని అన్యులకును వర్తింప జేయబడినది. అపో 2 లోవలె వీరికిని సంభవించుట వలన క్రీస్తు శరీరమందు యూదులును అన్యులును సమాన వారసులని కనపరచబడినది. ఈ ప్రతి సందర్భములోను పాతనిబంధన నాటి ధర్మశాస్త్రము నుండి క్రొత్తనిబంధన నాటి కృపకు మార్చుచెందిరని కనపరచబడినది. మార్పిడి చోటు చేసుకొనినదని, మరియు విశ్వాసులు దానిని అంగీకరించిరని చూపగలిగే ఖచ్చితమైన మార్చ్పుచెందు కాల వ్యవధి ఉండవలవసినదే. అపో 2 లోని సంఘటన తిరిగి సంభవించినదని గాక సంభవించినది భిన్నంగా జరిగినదని చూపబడుచున్నది. అగ్ని జ్వాలలు కనబడలేదు లేదా బలమైన గాలి వీచలేదు. అపో 2 లో ఒకేసారి సంభవించినది తిరిగి చోటుచేసుకొనక, యెరూషలేము నుండి సువార్త విస్తరించుచుండగ ఈ ప్రతి సందర్భములో ఈ ప్రతి గుంపుపై ఒక్కసారే ఇలా జరిగినది, మిగతా వారందరూ రక్షింపబడిన సమాయాన్నే పరిశుద్ధాత్మను పొందిరి. ఆత్మ

బాప్తిస్మమునకు అన్యభాషలు ఋజువు కాదు. అనేకులు అన్యభాషలను గాక పరిశుద్ధాత్మను పొందిరి: పెంతెకోస్తు దినాన 3000 మంది (అపో 2:38-41),ఆ దిస౯ంఘపువి శ్వాసులు( అపో4 :31),స౯మరయులు (అపో 8:14-17), పౌలు (అపో 9:17-18), బాప్తీస్మమిచ్చు యోహాను (లూకా1:15-16), యేసుక్రీస్తు (లూకా 3:21-22) 4:14, 18,21) మరియు అనేకులెందరో (అపో 4:8,31, 6:5, 7:55, 11:24, 13:9,52). 1తిమోతి మరియు తీతులోని నాయకత్వపు లక్షణాల పట్టికలో భాషలు మాట్లాడుటను గూర్చిన ప్రస్తావనే లేదు. అన్యభాషలు గాక విధేయతే ఆత్మనింపుదలకు నిదర్శనమని బైబిల్ తెలియజేస్తుంది (ఎఫె 5:8).

**కొరింథీ మరియు అపోస్తలులకార్యములలోని అన్యభాషలు ఒకటే**

మనము గుర్తించగలిగే ఇతర దేశాల లేదా విదేశీ భాషలను సూచించుచున్న మాట, నాలుకలు, మాటలాడుట, భాష అను అర్థమిచ్చునట్టి గ్రీకు మాట “గోసి అను మాటయే యెరూషలేము (అపో 2:6-11, 10:46) మరియు కొరింథీ (1కొరింథీ 14:21, 12:10) సందర్భములలో వాదబడినది. ఇంతకు ముందెన్నడు నేర్చుకొనని లేదా పరిచయములేని భాషలను వారు మాటలాడు చుండగా, అపో 2 లో విన్నవారు వాటిని మనుష్యుల భాషలుగా అనగా తెలిసిన భాషలుగా గుర్తించిరని చదువుతున్నాము. కొరింథీలోని అనుభవము వేరని చెప్పుటకు మనకు సూచన ఏమి లేదు. కొరింథీలోని సంఘము మాత్రమే భాషలు అభ్యసిస్తున్నట్లుగా చెప్పబడగా, ఆ శరీరానుసారమైన సంఘాన్ని అనేక విధాలుగా సరిచేయుటయే ఆనాడు అవసరమైయుండెను (1కొరింథీ3: 1-3).

**భాషల ఉద్ధేశ్యము -** యూదులపై దేవుని తీర్పు నిలిచియున్నదని వారికి చూపటయ్యి వాటి ఉద్ధేశ్యమై యున్నది. అన్యుల మధ్య దేవుని వాక్యమును

వారు ప్రకటించవలసి యుండగా వారు విఫలమైరి. అన్యభాషల ద్వారా అన్యుల చేత ఆయన తన వాక్యమును తిరిగి వారికి ప్రకటింపజేయుట ద్వారా ఆయన వారిని శిక్షించుచున్నాడని దేవుడు వారికి కనపరిచెను. ఇది యెషయా 28:9–12,) 33:19, ద్వితి 28:49 మరియు యిర్మి 5:15 లో ప్రవచించబడినది. ఇపుడు భాషలు ఆ ప్రవచనములను నెరవేర్చెనని పౌలు తెలియజేసాడు (1కొరింధీ 14:21–22). ఈ సూచనను గ్రహించి యూదులు పశ్చాత్తాపపడనపుడు, క్రీ.శ. 70లో యెరూషలేము కూలగొట్టబడుట ద్వారా దేవుని తీర్పు వారి మీదకు వచ్చెను. క్రీ.శ. 70 తరువాత ఆది సంఘములో భాషల ప్రస్తావనే లిఖించభబడలేదు. ఒక సంఘటన జరిగిన తరువాత గాక దానికి ముదుగానే సూచన లివ్వబడును. భాషలు నిలిచిపోవునని పౌలు (1కొరింధీ 13:8–12) తెలియ జేసాడు. 'పావో' అను గ్రీకు మాట మధ్యస్థ స్వరములో వాడబడినది – అనగా భాషలు మరలా తిరిగి సంభవించకుండా తమంతటవే నిలిచిపోవునని దీని అర్ధము. అపోస్తలుల కార్యముల నాటి నుండి నేటి వరకు కొన్నిసార్లే, అడపాదడపా అక్కడ ఇక్కడ మాత్రమే భాషలు ప్రదర్శించబడినట్లు చరిత్ర లిఖించినది. భాషలను అభ్యసించిన ఈ గుంపులు వారి విశ్వాస విషయములో తరచుగా అబద్ధ బోధకులని చూపబడినది. భాషలు నిలిచిపోయెననుట స్పష్టమైన విషయము. వాటి ఉద్దేశ్యము నెరవేర్చబడగా, అవి మరలా సంభవించుననుటకు సూచన ఏమి లేదు. మహా శ్రమల కాలం తరువాత ఆత్మ మరల కృమ్మరించబడునని యోవేలు 2 లో ప్రవక్త మాటలాడినపుడు, భాషల ప్రస్థావనను అచ్చట చూడము!

**అయితే భాషల అర్థము చెప్పు వరమును గూర్చిన సంఘతేమిటి?**

మొదటిగా, తెలిసిన మనుష్యుల భాషలకు అర్థము చెప్పుటయనే అర్థానిచ్చే

గ్రీకు మాటయే ఇచట వాడబడినది ఉదా. ఇంగ్లీష్ నుండి తెలుగులోనికి. అచట కూడియున్న యూదులపై దేవుని తీర్పు నిలిచియున్నదని చూపుటకే విదేశీ భాషలు వాడబడినవి. యూదులు ప్రకటించవలసిన దేవుని సువార్తయే ఆ సందేశములోని విషయము. కూడియున్న అన్యులకు విదేశీ భాషలతో మాటలాడుటలో అర్థమేమి లేదు గనుక, ఆ వరమును అభ్యసిస్తునపుడు భాషలకు అర్థము చెప్పువాడు ఉండవలెనని పౌలు తెలియజేసాడు (14:26–28). దేవుని సత్యమును ఎరుగని అజ్ఞానులును, బలహీనులును మరియు పరిపక్వతలేని కొరింథీయులకు ఇది అవసరమై యున్నది (12:13). దానికి పరిమితులు విధించబడెను (14:6–12). ఎందుకనిన ఇది అల్పమైన వరము (1కొరింథీ 14:4). పౌలు భాషలు మాటలాడగల తన సామర్థ్యాన్ని కేవలం యూదుల మధ్యన జరిగెడి ఆరాధనలు లేదా ప్రార్థనలలో మాత్రమే వాడెను (1 కొరింథీ 14:36–39), ఇది ఇశ్రాయేలుపై దేవుని తీర్పుకు సూచనయని తెలియజేసాడు, యెషయా 28:9–2.

భాషలను గూర్చిన ఈ ప్రమాణాలను నేటికి అన్వయింపజేయుట (తెలిసిన విధేశీ భాషలు, యూదులపై దేవుని తీర్పును చూపుతున్న భాషలు, యూదుల మధ్య మాత్రమే అభ్యసించు భాషలు, పరిమితముగా అభ్యసించవలెనని చెప్పబడ్డ అల్పమైన వరము), ఇపుడు సంభవిస్తున్నది మరియు అప్పుడు సంభవించినది పూర్తిగా భిన్నమైనదని చూపుతున్నది.

అన్యభాషలు పరలోకపు భాష కాదు. అవి తెలిసిన మనుష్యుల భాషలేనని వాడబడిన గ్రీకు మాట స్పష్టము చేయుచున్నది (అపో 2:6–11 1కొరింథీ 14:21 12:10). రోమా 8:26 లో చదువుతున్న విజ్ఞాపన, అనగా ఆత్మ మూలుగుట దీనినుండి పూర్తిగా భిన్నమైనదిబీ అవి వశింపశక్యముకాని

మూలుగులని చెప్పబడెను. "దేవదూతల భాషలు అను మాట అతిశయోక్తిగా అలంకార భాషలో (ఒక విషయాన్ని నొక్కి చెప్పుటకై) "కొండలను పెకిలించగల విశ్వాసము" అన్నట్టే చెప్పబడినదని చూస్తున్నాము. అధనంగా, దూతలు మాటలాడదెనని బైబిల్‌లో చదువుతున్న ప్రతిసారి వారు ఎవరితో మాటలాడినను అవి తెలిసిన మనుష్యల భాషలేనని చెప్పబడినది.

**అన్యభాషలు వ్యక్తిగత ప్రార్థన భాష కాదు.** వరమును పొందుకున్నవారు తమకొరకే గాక సంఘములో ఇతరుల క్షేమాభివృద్ధి కొరకు వాడుటకే అన్ని వరములు ఉద్దేశించబడినవి (1కొరింథీ 12:7,12, 14:19,27), అందునిమిత్తమే కొరింథీలో భాషల అర్థము చెప్పువాడు ఎల్లపుడు అవసరమై యున్నది (1కొరింథీ 14:26-28). ఈ బైబిల్‌లో భాషల వరము ఇవ్వబడిన ప్రతిసారి, అది ఒక్క వ్యక్తికే గాక సంఘములో ఒక గుంపునకుఇ వ్వబడెను.అ దిఎ ప్పుడుగ ుంపులోనేగ ానివ ్యక్తిగతంగా చాటున అభ్యసించబడ్డట్లుగా లిఖించబడలేదు. నాలుక ఎపుడు మాటలాడుతున్నవాని అదుపులో ఉండవలసినదే గాని తన నియంత్రణకు మించినది కాదు (1కొరి14:26-33, గలతీ 5:23, యాకోబు 8:1-12). మరియు భాషలు విశ్వాసులకు గాక అవిశ్వాసులకే సూచనయై యున్నవి (1కొరింథీ 14:22). వ్యర్థమైన మాటలు వల్లిస్తూ ప్రార్థించకూడదని యేసే స్వయాన హెచ్చరించాడు (మత్తయి 6:7). భాషల్లో సహితము, ఆయన ప్రార్థించినపుడెల్లా పలుకుతున్న మాటలేమిటో గ్రహించితినని పౌలు చెప్పాడు (1కొరింథీ 14:15). ప్రార్థించుట ఎట్లో నేర్పమనగా, భాషలు కాదు, ప్రభువు ప్రార్థనను యేసు నేర్పించాడు.

**అన్యభాషలు మాటలాడుటలో నేటి ప్రమాదాలు.** నేడు ఇతర మతాలు మరియు మార్మిక శక్తుల అభ్యాసాలలో చేస్తున్నట్లుగానే, సాతానుడు దీనికి

బదులుగా నకిలీ వరమును సృష్టించగలడని పౌలు హెచ్చరించాడు (1కొరింథీ 12:2-38). ఇది అహం - కేంద్రీకృతమైనది గనుక భాషలు అల్పమైన వరముగా చెప్పబడినది (1కొరింథీ 14:4). ఇది ఉద్రేకముల యందు మనుష్యులను ప్రక్కదారి పట్టించునట్లు నడిపించును (2కొరింథీ 6:11-12) రోమా 16:17-18). మనము గ్రహింపు కలిగి ప్రార్థిస్తూ (1కొరింథీ 14:13-17), మన ఆత్మవరమును సాధు చేయవలెను (1కొరింథీ 14:26-33). ఎవరికి ఏ వరమునివ్వవలెనో పూర్తిగా దైవాధీనమందు ఆయనే నిర్ణయిస్తాడు (1కొరింథీ 12:17, 18,28). ఏ ఒక్కవరము ఇతర వరముల కంటే ఘనమైనది కాదు గనుక, వరములన్ని సమానమైనందున ఏ వరమును మనము వెదకకూడదని హెచ్చరింబడితిమి (1కొరింథీ 12:31 14: 1-5). భాషలు మాట్లాడుట ఆత్మీయతకు ప్రత్యామయముగా మారవచ్చును (1కొరింథీ 14:26-28). ఇంకా అధ్వాన్నమైన సంగతేమనగా భాషలు మాటలాడేవారు దేవుడు తమని ప్రేమించి అంగీకరించాడనుటకు ఇది ఒక ఋజువని తలస్తూ దానియందు విశ్వాసముంచుటకు భాషలు వారిలో ఒక తప్పుడు భద్రతను కలుగజేస్తుంది. భాషలు మాటలాదేవారు ఆ భాషలు మాటలాడుట వలన దేవుడుఎారినిఅ ంగీకరిస్తున్నాడనుటకుని దర్శనమనిత ౕలస్తారు.వ ఎన విశ్వాసం భాషలను మాటలాడగల సామర్థ్యంపైన గాక యేసు సిలువపై సంపూర్ణం చేసిన రక్షణ కార్యంపైననే నిలుపవలెను.

**నేడు అందరు స్వస్థతనొందుట దేవుని చిత్తమా?** స్వస్థతలు అని పిలువ బడుతున్న వరము ఈనాడు అనేక సమస్యలను కలుగజేయు మరొక ఆత్మవరము. యేసు సిలువపై మన పాపముల కొరకేగాక మన రోగముల నిమిత్తము కూడా మూల్యం చెల్లించాడని నమ్ము కొందరు ఈనాడు ఉన్నారు.

ప్రతి స్వస్థత విశ్వాసము ద్వారానే పొందుకొనబడును నీకు చాలినంత విశ్వాసం లేనపుడు స్వస్థతలను పొందుకోకుండా చేయును. కొందరు విశేషముగా స్వస్థత వరమును పొంది తమ యొద్దకు వచ్చువారిని స్వస్థత చేయుదురని చెప్పుకొందురు. దేవుడు బైబిల్‌లో అద్భుతములను చేసాడు, ఆయన నేడును అద్భుతములు చేయు దేవుడైయున్నాడు.

దీని సంగేమిటి? ఇది సత్యమా? ఇది పైపై సమస్యయే గాక మన రక్షణ మరియు క్రైస్తవ జీవితానికి కేంద్ర బిందువైన నమన్య దేవుని సార్వభౌమాధికారము లేదా మానవుని స్వచిత్తమే అంతిమ నిర్ణయాత్మక అంశమా? దేవుని సార్వభౌమాధికారమే అంతిమ నిర్ణయాత్మక అంశము. రక్షణను కోల్పోదుమేమోననే భయము యేసు కొరకు జీవించుటకు ప్రేరణ కాకూడదు. యేసు కొరకు జీవించుటలో సమస్యలులేని జీవితమే గురిగా బ్రతుకకూడదు. దేవుడు అన్నిటిని తొలగించగలడని తలంచి శ్రమ మరియు బాధను విశ్వాసమను కొరడాతో ఎదుర్కొనకూడదు. అది తొలగించబదనపుడు ఓటమి మరియు సిగ్గుతో బాధపడుతూ బ్రతుకవలసి యుండును. మరియు చాలినంత విశ్వాసము లేకపోవుట మన దోషముగా భావించెదము. అయితే ఈ విశ్వాసపు స్వస్థత చేయువారి వాదనల సంగేమిటి? బైబిల్ ఏమి తెలియజేస్తుంది?

స్వస్థత వరము నేటికి వర్తించునా? యేసు మరియు అపోస్తలులు స్వస్థతలు జరిగించిననూ, వారు దేవుని యొద్దనుండి పంపబడినారనుటకు అధికారికమైన సూచనగానే అవి జరిగించబడినవి (మత్తయి 12:39). మోసపూరితమైన అబద్ధికులను నమ్మక వీరి సందేశమును ప్రజలు నమ్ముసట్లు దేవుడు ఇలా జరిగించెను. వారి సేవలు పూర్తిగా ధృఢపరచబడిన తరువాత, ఈ సూచనలను

ఇంకా వెదకుటకు అవసరమేమి లేదు. క్రీ.శ. 35లో అందరు స్వస్థపరచబడ్డారు గాని క్రీ.శ. 60 నాటికి కొందరికి స్వస్థత కలుగలేదు (ఎఫఫ్రోదీతు స్వస్థపరచబడలేదు, పాలు ప్రక్కలోని ముల్లు తొలగించబడలేదు). ఇంకా క్రీ.శ. 67 నాటికి కొందరే స్వస్థత నొందిరి. త్రోఫీము మిలేతులో అస్వస్థతతో విడిచి పెట్టబడెను. ఆయన కోలుకున్నాడా? తెలియదు! తిమోతి కడుపు జబ్బు స్వస్థపరచబడలేదు. ప్రారంభములో అనేకమైన అద్భుతములకు కేంద్రమైన యెరూషలేములో స్తెఫెను మరణం తరువాత ఒక్కటైననూ చేయబడలేదు. ప్రజలకు అనేకమైన ఋజువులు కనపరచబడిననూ వారు తృణీకరించారు. క్రొత్తనిబంధనలోని ప్రారంభ పుస్తకమైన యాకోబు పత్రికలో – ఎవడైన రోగియైన యెడల వాడు ప్రార్థన చేయవలెనని చెప్పబడినది (యాకోబు 5:14).

**బైబిల్ కాలము నాటివలె నేడు మనము అద్భుతములను చూడగోరుదుమా?** నిజానికి, బైబిల్‌లో వ్రాయబడిన అద్భుతములన్నిటిని పట్టికలో చేరిస్తే అవన్నియూ కేవలం మూడు కాలములలోనే జరిగినవని గమనించెదరు. మోషే– యెహోషువలు, ఏలియా – ఎలీషాలు మరియు యేసుక్రీస్తు – అపోస్తలుల కాలములలో కుప్పలు కుప్పలుగా తప్ప చరిత్రంతటిలో లేదా అన్ని కాలములలో చెదరియున్నట్లుగా కనబడవు. ఈ ప్రతి కాలములో క్రొత్తగా సమస్యలు పుట్టుకొచ్చాయి గనుక క్రొత్త వర్తమానికుల ద్వారా కొత్త సందేశములను పంపి వారి సాక్ష్యమును దేవుడు అద్భుతముల (సూచక క్రియలు) ద్వారా ద ృఢపరిచెను. అద్భుతములు విరివిరిగా కనబడు మరొక కాలము – మహాశ్రమల కాలం రానైయున్నది.

**స్వస్థతకు విశ్వాసము అవశ్యమా?** స్వస్థతకు విశ్వాసము తప్పనిసరియని

యేసు కోరలేదు. ఆయన స్వస్థపరిచిన వారిలో అనేకులకు విశ్వాసము లేదు. కొలను దగ్గర బలహీనుడైయున్న మనుష్యునికి ఆయన ఎవరో కూడా తెలియదు. ఊచ చెయ్యిగలవాడు మరియు మూర్ఛ రోగము గలవాడు స్వస్థపరచబడుట అక్కడ నిలిచియున్న మతనాయకులకు సూచనగా జరిగించబడెను వారు స్వస్థతనొందుటకు అడుగలేదు. దేవాలయము అవరణములో పేతురు యోహానులు స్వస్థతపరచిన కుంటివాడు ఏ విశ్వాసాన్ని కనపరచలేదు. వాస్తవానికి దయ్యముల నుండి విడుదల పొందిన వారు మరియు చనిపోయి బ్రతికినవారు ఏ విశ్వాసాన్ని అభ్యసించలేదు. ఇంకా బలమైన విశ్వాసం కలిగియుండియూ స్వస్థతనొందని – స్తెఫెను, పౌలు, తిమోతి, యోబు, ఎలీషా మరియు దావీదు కుమారుడు మున్నగువారు ఉన్నారు.

**బైబిల్ కాలములో జరిగినట్టుగానే నేడు స్వస్థతలు జరుగుతున్నవా?**

యేసు మరియు అపోస్తలులవలెనే స్వస్థతలు చేయుచున్నామని వాదించువారు నేడు సరియైన ప్రమాణములను చూపించవలసియున్నది. యేసు మరియు అపోస్తలులు ఏ చోటనైనా మరియు ఏ సమయమందైనా మాట ద్వారాను చేతితో ముట్టుట ద్వారాను స్వస్థపరచిరి. ప్రత్యేకమైన స్వస్థత సభలు, శ్లోకాలు లేదా ఆలాపనలు, సంగీతము, తంత్రములను జరిగించలేదు. ఆసుపత్రి గదిలోనికి నడిచివెల్లి విశ్వాసపు అద్భుతములు మరియు స్వస్థతలు చేయువారు నేడు అందరిని స్వస్థపరచగలిగి ఆసుపత్రులను ఖాళీ చేస్తున్నారా? యేసు పేతురులు ఆలాగున లెక్కకు అనేకులను స్వస్థపరచిరి. బైబిల్‌లో స్వస్థతలు ఉన్నపాటున సంపూర్ణంగా జరిగించబడెనే గాని నెమ్మదిగా క్రమముగా చేయబడలేదు, మరియు ఆ స్వస్థత మరలా పోగొట్టుకొనలేదు. స్వస్థతను కొందరు పొందుకొని కొందరు పోగొట్టుకున్నారని చదువము. అందరు

స్వస్థతనొందారు. ఏ అవసరతయైననూ నూరు శాతము స్వస్థతనొందిరి. జన్యుసంబంధమైన వ్యాధులు స స్థపరచబడెనుబీ ఉన్నపాటున కాళ్ళు చేతులు పెరిగెను, నడువ గలిగే బలము పొందుకొనెను, పుట్టి గ్రుడ్డివారు చూపునొందారు, ఉన్నపాటున కుష్టు రోగము దూరమాయెను మరియు ఆరోగ్యవంతమైన కొత్త చర్మము కలిగెను, చనిపోయినవారు లేపబడిరి. ఈనాటి స్వస్థతలు ఈలాటి ప్రమాణాలను కనపరచలేవు.

**ఈ రోజు దేవుడు స్వస్థపరుస్తాడా?** అవును, సార్వభౌముడైన దేవుడు ఎల్లపుడు స్వస్థపరచగలడు. ఆయన ఎప్పుడైననూ స్వస్థపరచగల సమర్థుడైననూ ఎల్లప్పుడు స్వస్థపరచవలెనని యిచ్ఛయించుట లేదు. స్వస్థత ఎల్లపుడు వాగ్ధానం చేయబడలేదు. మనము తగినంత విశ్వాసం కలిగియుండుటపైన స్వస్థత ఆధారపడిలేదు. కనిపించని మన ఆత్మలను బాగుచేయువాడు దేవుదేయనే విశ్వాసాన్ని ధృఢపరచుటకై సూచనలుగా యేసు మరియు అపోస్తలుల చేతుల మీదుగా అద్భుతములు చేయబడినవి. దేవుడు స్వస్థపరుస్తాడు మరియు స్వస్థపరచగల సమర్థుడు. కాని ఈనాడు ఆయన స్వస్థపరచగల వరమును ఇతరులకివ్వడము లేదు, లేదా అందరు ఈనాడు స్వస్థతనొందెదరని చెప్పుటలేదు.

**మనకు స్వస్థత అవసరమైనపుడు ఏమి చేయాలి?** మనము ఆనారోగ్యానికి గురియైనపుడు అది మన పాపము లేదా అవిధేయత వలన కలుగలేదనుటకు మొదట రుఢీపరచుకొనుడి. ఒకవేళ పాపమున్నయెడల, బహుషా దానిని చూపించుటకే దేవుడు అనారోగ్యాన్ని వాడుకున్నాడేమో. దానిని ఒప్పుకొనుము అప్పుడు దేవుడు నిన్ను క్షమించుట ద్వారా ఆ అనారోగ్యాన్ని మేలుకొరకై మరల్చును (రోమా8:28). ఇది ఆయన చిత్తమైతే స్వస్థత చేయుమని దేవుని

ప్రార్థించుట సరియైనదే. మనము కోరునదే చేయవలెనని డిమాండ్ చేయకఎ ల్లపుడుఆ యనచి త్తమునకుఅ ప్పగించుకొనుము.వ ుగ్గురు హెబ్రీ యౌవనస్థుల వలెనే, దేవుడు ఎల్లపుడు విడిపించుటకు లేదా స్వస్థపరచుటకు సమర్థుడైననూ, మనకు బయలుపరచబడని కారణాలకై ఆయన ఎల్లవేళల విడిపించుటకు లేదా స్వస్థపరచుటకు చిత్తగించుటలేదు (దానియేలు 3:16–20). ఆయన అనుగ్రహము మరియు సమాధానము నందు తన గొప్పతనమును ఇతరులును మరియు మనమును చూచునట్లు ఈ బాధ మరియు శ్రమలను తన మహిమార్థమై వాడుకొనవలసినదని ఆయనను అడుగుడి. ఆయననే నమ్మి యేసువలె అంతకంతకు మారునట్లు అనారోగ్యమును మీ ఆధ్యాత్మిక అభివృద్ధిలో భాగముగా చేయమని ఆయనను అడుగుడి. అందుబాటులోనున్న మంచి వనరులు - పౌష్టికాహారము, విశ్రాంతి, వ్యాయామము మరియు వైద్య సహాయమును వాడుకొనుడి. అంతిమముగా ఏ మార్గముననైనా స్వస్థత దేవుని నుండే కలుగునని గుర్తించుము. ఫలితాలను మాత్రం ఆయన చిత్తానికి అప్పగించండి.

**గృహనిర్వాహకత్వము**

ఒకడు ఇల్లంతటిని లేదా మరొకిడి ఆస్తిపాస్తుల నన్నిటిని బాధ్యతగా నిర్వహించు పనినే 'గృహనిర్వాహకత్వము" అందురు. ఇతరుల వస్తు సామాగ్రిలన్నిటితో నిండియున్న ఒక ఓడ నావికుని గూర్చి ఆలోచించుడి. యజమానికోరినట్లుగానేఎాటినిఆ ాావికుడుఎాడవలెనువ ురియు పంచిపెట్టవలెను. తనకు కావలసినంత ఖర్చు చేయుటకును సెలవాయెను. తన యజమాని లాభము పొందునట్లు తెలివిగా ఆస్థిపాస్తులను నిర్వహించవలెనని (నడుపవలెనని) ఐగుప్తులో పోతీవరు ఇంటిపైన యోసేపు గృహనిర్వాహకుడుగా

నియమించబడెను – దేవుడు మనకు ఇచ్చిన వాటన్నిటిపైన మనము గృహనిర్వాహకులమే. మనకున్నవన్నియూ: డబ్బు, ఆస్తులు, తలాంతులు, నైపుణ్యతలు, సామర్థ్యములు, ఆరోగ్యము, సమయము మరియు కుటుంబము, సర్వము ఆయనకు చెందినవే. యజమానిగా సమస్తము ఆయన స్వాధీనమున ఆయన నడిపించినట్లు మనము వీటిని వాడవలెను.

గృహనిర్వాహకత్వము మన ఆస్తిపాస్తులకే గాక మన సమయము మరియు సామర్థ్యములకు గూడా వర్తించును. చక్కని శరీరాకృతిలో మంచి ఆరోగ్యము కలిగి జీవించునట్లు మన ఆరోగ్య విషయములలో జాగ్రత్త వహిస్తూ సరియైన విశ్రాంతి, తగిన వ్యాయామము మరియు పౌష్టికాహా రమును తీసుకొను ఈ విషయాలకు గూడా గృహనిర్వాహకత్వము వర్తించును. మనము బ్రతికినంత కాలము ఆయనను సేవించునట్లు ఈ భూమిపై జీవించునట్లు ఆయన మనకు ఒక శరీరమును అనుగ్రహించెను గనుక దానిని బాగుగా చూసుకొనవలెను. దేవాలయపు సేవలను మరియు యాజకులను పోషించునట్లు పాతనిబంధనలో ప్రజలు వారి ఆస్తి-సంపదల నుండి పదయవ భాగము నియ్యవలెనని ఆజ్ఞాపించబడ్డారు. క్రొత్తనిబంధనలో పదియవ భాగము గాక దేవుడు మనకిచ్చిన వాటన్నిటిలో నుండివ ఎనముువ ర్థిల్లినకొలదిఇ వ్వవలెననిఆ జ్ఞాపించబడ్డాము( ద్వితి 16:17 2కొరింథీ 8:1-7,11). కాబట్టి దేవునికిచ్చుటకై తన ప్రజలు కనీసం పదియవ భాగమైనా దాచిపెట్టవలెను. దేవుడు మనమెంత ఇచ్చామని గాక మన కొరకు ఎంత దాచుకున్నామనేదే చూస్తాడని ఒకాయన సూచించాడు! నేరారోపణతోనో లేదా భయముతోనో గాక మన హృదయాలలో ప్రేమతోను మరియు కృతజ్ఞతతోను ఇవ్వవలెను. ఆయన సర్వము మనకిచ్చెనని తనవాటిలోనుండే కొంత తిరిగి ఆయన

కిస్తున్నామనే వైఖరిని మనము కలిగియుండాలి. మనమిచ్చునట్టి సొమ్ము మొత్తము ఎంతో గాక దేవుడు మన హృదయ వైఖరిని చూస్తున్నాడు (మార్కు 12:41-44.

లేఖనానుసారముగా క్రైస్తవులు సంతోషముగా, క్రమముగా, మానక, వర్ధిల్లిన కొలది, మరియు స్వేచ్ఛగా భూమిమీద మన విమోచకుని మహిమార్థమై వారి ఆస్తులు -సంపదలను సమర్పించవలెను (ఆది14:20, లేవీ 27:30-32, ద్వితి 8:18, మలాకి 3:8-12) మత్తయి 6:1-4 19-21, 25:14-29, లూకా 12:16-21, 42, 16:1-19 అపో 2:44-47) 5:1-11, 17:24-25, 20:35, 1కొరింథీ 4:1-2 6:19-20, 16:1-4, 2 కొరింథీ 8-9 12:15) ఫిలి 4:10-19).

మరొకటి గుర్తించుకొనవలసిన విషయం – మనము అప్పుల్లో పడవలెనని బైబిల్ ఎప్పుడు బోధించుట లేదు (రోమా 18:8, సామెతలు 11:15) కీర్త 37:21). డబ్బులేనపుడు ఖర్చు చేయ ఆలోచించకూడదు! డబ్బు ఖర్చుచేయక ముందు తగిన జ్ఞానము కొరకై ప్రార్థించండి. మీ డబ్బు దేవుని నుండే పొందితిరి గనుక దానిని మొదట దేవుని మహిమార్థమై వాడవలెను. దానిని ఒక్కసారే ఖర్చుచేస్తారు గనుక జ్ఞానముతో ఖర్చుచేయుటకు జాగ్రత్తపడుడి. శివ్యరికము: నంఘములో ఇతరులకు సేవ చేయునట్లు నూతన క్రైస్తవులు తమ ఆత్మవరములను ఎలా అభివృద్ధి చేసుకొనగరో నేనెలా సహయం చేయగలను?

ఆత్మవరములు మరియు గృవానిర్వావాకత్వమును గూర్చిన ఈ సమాచార మంతటిని వారికి బోధించండి. ఇది ఎలా పని చేయునో మరియు వారే ఆత్మవరములు కలిగియున్నారో అర్ధము చేసుకొనుటకు సహాయం

చేయండి. దీనిని ప్రారంభించుటకు వారికి కొంత సమయం పట్టినా, అంశమును బోధించుటలోను మరియు అభ్యసించుటలోను నెమ్మదిని పాటించుము. నీ జీవితములో నుండి ఉదహరణలను బోధించుము. అవసరత యుంటేనే తప్ప అధనంగా ఇవ్వబడిన అంశములు – భాషలు మాటలాడుట మరియు స్వస్థతలు అను అంశములను నూతన క్రైస్తవులకు ప్రారంభములోనే ప్రస్తావించవలసిన అవసరము లేదు. ఎవరైనా ఈ విషయాలద్వారాఎారిని్ర పభావితముచ ేయవలెననిచ ూస్తున్నాల ేదా వారికి ఈ విషయాలు వేరుగా బోధించబడినచో ఈ అధ్యాయములో చేర్చిన భాషలు మరియు స్వస్థతలను ఈ అంశములను తప్పక బోధించుడి. అయినను తగు సమయం వరకు వేచియుండుడి. వీటికంటెను నేర్చుకొనగల ప్రాముఖ్యమైన అంశములెన్నో వారికి ఉన్నవి.

## 14. నీ ఉమ్మడి కుటుంబమును తెలుసుకొన ప్రయత్నించుట
### (నా సంఘము విశ్వసించునది మరియు అభ్యసించునది ఏమి?)

పరిపక్వత చెందిన పెద్దలు వారిని బాగుగా చూస్తూ శిక్షణ నివ్వవలెనని దేవుడు పిల్లలను కుటుంబాలలో చేరుస్తాడు. ఒక శిశువు తనంతట తానే జీవించలేడు, ఎదిగినవారు వారికి సహాయము చేయాలి. ఆధ్యాత్మిక విషయాలలోను ఇది వాస్తవము (హెబ్రీ 10:25). నూతన విశ్వాసులు సరిగా ఎదుగుటకై పాత విశ్వాసులు అవసరము. విశ్వాసులందరు ఎదుగుటకై ఒకరికొకరు అవసరమైయున్నారు. కుటుంబములో ఎదిగిన వయోజనులకు కూడా సహాయము, తోడు, భద్రత, ప్రోత్సాహము, సహవాసము మరియు ఆనందమునకై ఇతరులు అవసరము. ఈ లోక మరియు ఆధ్యాత్మిక కుటుంబములన్నిటిలో ఇది వాస్తవము. మన ఆధ్యాత్మిక కుటుంబములను దేవుడు ‘సంఘము” అని పిలుస్తున్నాడు.

**సార్వత్రిక సంవుము**

“సంఘము” అని తర్జుమా చేయబడిన గ్రీకు మాట ఎక్లేషియా అనగా ‘బయటకు పిలువబడిన గుంపు” అని అర్థము. జనులు కూడిరాగా లేదా ఒక స్థానిక కూడికకు ఈ మాట వాడబడినది. ఆయన పునఃరుత్థానము మొదలు సంఘము ఎత్తబడు కాలము నాటికి యేసును రక్షకుడిగా అంగీకరించిన వారికి వర్తించేటట్లుగా ఈ మాట క్రొత్త నిబంధనలో వాడబడినది. ఇది క్రీస్తునకు వధువు. యేసు పునఃరుత్థానమునకు ముందు లేదా సంఘము ఎత్తబడిన తరువాత యేసును అంగీకరించినవారు విమోచించబడిన ఇశ్రాయేలుతో చేర్చబడినవారే గాని క్రీస్తు శరీరములో భాగస్తులు కారు. దేవుని ప్రణాళిక

మరియు కార్యక్రమములోను సంఘమునకు నిజముగా ఒక ప్రత్యేక స్థానమున్నది. ఆయన శిరస్సై యుండగా మనము ఆయన శరీరమై యున్నాము. ఆయన వరుడైయుండగా మనము ఆయన వధువై యున్నాము. మనము దేవునికి ఒక ప్రత్యేక జనమైయున్నామే గాని, ఇశ్రాయేలుతో చేరిన వారము కాము లేదా దేవుని ప్రణాళికలో ఇశ్రాయేలు స్థానములో నిలిచిన వారము కాము. ప్రతి జాతి, ప్రతి యుగము, మరియు వృత్తాంతము నుండి, పునఃరుత్థానము నుండి సంఘము ఎత్తబడు వరకు తిరిగి జన్మించిన వారితో సంఘము కూర్చబడినది. సంఘమనగా ఒక కట్టడ (భవనము) నో, శాఖనో లేదా స్థానిక ప్రజల గుంపునో కాదు గాని కృపాయుగమందు రక్షణకై యేసునొద్దకు వచ్చిన ప్రతివారు సంఘమనబడును.

**స్థానిక సంఘము**

సార్వత్రిక సంఘముతో కూడ బైబిల్ ఒక స్థలమందలి కూటమి లేదా కూడికనుస్థానిక సంఘమని కూడా తెలియజేస్తున్నది. స్థానిక సంఘములన్ని సార్వత్రిక సంఘములో భాగమే. విశ్వాసుల కూడికనే మొదట స్థానిక సంఘము, తదుపరిగా దానిని ఒక భవనము లేదా శాఖగా వర్ణింపవచ్చును. సంఘము పాపులకు ఆసుపత్రి లాంటిదే కాని పరిశుద్ధుల ప్రదర్శన పెట్టె కాదని ఒకాయన ఉదహరించాడు. సంఘమనగా రక్షించుటకై ఎంపిక చేసిన కొందరితో కూడిన ఒక నావలాటిది కాదు లేదా పరలోకమను దరికి ప్రయాసపడని ప్రయాణికులను చేర్చునట్టి ఒక చిన్న పడవ లాంటిది కాదు. ఇది ఒక నిత్యజీవపు భీమా కంపెని కాదు, కొందరినే చేర్చుకొని ఇతరులను తృణీకరించే ఒక సామాజిక తెగ కాదు. పాపముతో ఓడ బద్దలై నశించే ఆత్మలను రక్షించగల జీవపు పడవయే సంఘము. ఇది ఒకరి నుండి ఒకరము ప్రేమ మరియు పరిచర్యను

ఆశించే ఒక కుటుంబము. తన చిత్తమునకు లోబడి తన ఆత్మను ప్రకాశింపజేస్తూ ఈ భూమిపై ఆయనకు ప్రతినిధిగా నిలిచిన క్రీస్తు శరీరము. స్థానిక సంఘము యొక్క ఉద్దేశ్యము రెండు విధాలుగా నున్నది. ప్రతి అవయవము ఆరోగ్యవంతముగా పనిచేయుటకుగాను ఒక శరీరము దాని ప్రతి అవయవపు అక్కరలను తీర్చవలసి యున్నది. ఇది ఆరాధన (మానవుడు దేవునితో సంభాషించుట), బోధ (దేవుడు మానవునితో సంభాషించుట) మరియు సహవాసము (మానవుడు మానవునితో సంభాషించుట) సమపాళ్ళలో జరిగినపుడు చోటుచేసుకుంటుంది. వారందరు కలసి రావాలి (అపో 2:42). అయిననూ బోధ మరియు. దేవుని వాక్యము నేర్చుకొనుట (దేవుని నుండి వినుటకు ప్రథమ స్థానమివ్వాలి. గొర్రెలను మేపుటయే కాపరి మరియు సంఘనాయకుల ప్రథమ కర్తవ్యం (ఎఫె 4:11-12, యోహాను 21:17, 1కొరింథీ 1:21). యేసు పరమునకు ఆరోహణమైన తరువాత ఆయన పంపిన పరిశుద్ధాత్ముడుస ంఘమునకుశ క్తివ నరులుగాఅ నుగ్రహించబడ్డాడు. దేవునికి పరిచర్య చేయునట్లు పరిశుద్ధాత్ముడు మనకు జ్ఞానము, శక్తి బలము, నడిపింపు, వరములు మరియు కృపను దయచేయును.

సంఘ పాలనను గూర్చిన ఖచ్చితమైన ఆజ్ఞలను బైబిల్ మనకు బోధించుట లేదు. బాధ్యతలను పంచుకొని సేవలు చేస్తున్న ఆత్మీయ నాయకులు కొందరు పెద్దలు/కాపరులు/అధ్యక్షులని మరియు సంఘ ఆస్తులు, కార్యక్రమములకైన ఏర్పాటులు మరియు ఆర్థిక లావాదేవీలను చూసే వారు పరిచారకులని రెండు విధాలైన నాయకత్వము సంఘమందుండెను.

**శిష్యరికము: సంపధుము మరియు దాని పాముఖ్యతను గూర్చి నేర్చుకొనునట్లు నూతన క్రైస్తవులకు నేనెలా సహాయము చేయగలను?**

నూతన విశ్వాసి ఎంత త్వరగా సంఘమునకు హాజరగుటకు పిలువబడితే అంత మంచిది. ఈ అధ్యాయమునకు మీరు వచ్చువరకు వారికి సంఘము మరియు అది పనిచేయు విధానము, సాధారణంగా ఈ సంగతులన్ని అర్ధమగును. అది ఎలా పనిచేస్తుందోననే అనేక ప్రశ్నలు వారికుండవచ్చును. ఈ అధ్యాయములో బోధించబడుతున్న సంగతులన్ని వారు అర్ధము చేసుకొనుటకు జాగ్రత్తపడుము. తెలియనట్లైతే వారిని సంఘ నాయకులకు పరిచయము చేయుడి. ఒక దైవీకమైన సంఘమందు పాల్గొనుట ఎంత ప్రాముఖ్యమో వారికి నొక్కి చెప్పండి. వారేదైనా సంఘమునకు వెళ్లకుండా ఉన్నట్లైతే లేదా క్రమముగా వెళ్లనట్లైతే, కారణాలేమిటో తెలుసుకొని క్రమముగా వెళ్లుటకై వారిని ప్రోత్సహించండి. తమకై తాము వెళ్ళని పక్షాణ మీతో కలిసి  సంఘానికి తీసికొని వెళ్లండి.

# 15. ఇతరులకు నూతన జీవితమును తెచ్చుట

## (ఇతరులు రక్షణను అర్థంచేసుకొనుటకు నేనెలా సహాయము చేయగలను?)

పిల్లలు పెరిగి వయోజనులై తరువాత వారును పిల్లలను కనెదరు. క్రైస్తవులు అధ్యాత్మికముగా ఎదుగుతుండగా నూతన జన్మకు నడిపించుట సాధారణమే. మన విశ్వాసమును గూర్చి హేతువడుగు ప్రతివానికి సాత్వికముతో సమాధానము చెప్పుటకు సిద్ధముగా నుండాలి (1పేతురు 3:15). మనము ఉప్పు వలెను మరియు వెలుగు వలెను ఉండాలి (మత్తయి 5:13-16). ఆయనయందలి పాపక్షమాపణను గూర్చిన సువార్తను ప్రకటించవలెన యేసు తన అనుచరులకు ఆజ్ఞాపించాడు (లూకా 24:45-49). ఇలాగే సువార్త ప్రకటించవలెనని పౌలు తన చదువరులకు బోధించాడు (2 తిమోతి 4:1-6). దీనిని చేయుచుండగా యేసు మనతో నుండి మనలను ఆశీర్వదించెదనని వాగ్దానము చేసాడు (మత్తయి 10:32, 1సమూ 2:30).

### ఇతరులతో సువార్తను మనము ఎలా పంచుకొనగలము?

యేసునుగ ూర్చితె లియజేయుటకుఇ దిస రియైనదిలే దాఅ దిత ప్పు మార్గమనేది ఏమిలేదుబీ మిగతా వాటికంటే ఈ ఒక్కటే మంచి మార్గమనేదేమి కూడా లేదు. నీ విశ్వాసమును గూర్చి ఇతరులతో పంచుకొను సులువైన మరియు ప్రభావవంతమైన మార్గమేమనగా, యేసు నీ కొరకై ఏమిచేసెనో ఇతరులతో చెప్పుటయే. ఇది నీకు తెలిసిన మరియు సులువైన సంగతి. వారు ఏమి చేయవలెనో నీవు సూచనలివ్వడము లేదు గనుక ఇతరులు తప్పక వింటారు. ఆయన వారికి అవసరమనే సంగతిని దేవుడు నీ జీవిత సాక్షము ద్వారా బయలు పరుస్తాడు. నీవు యేసునందు విశ్వాసముంచక మునుపు నీ

జీవితము ఎలాగుండెనో కొన్ని మాటలలో వారికి చెప్పుము. తరువాత ఆయనయందువి శ్వాసముంచుటకుకారణమేమిటోచెప్పుడి.చి వరిగా నీవు క్రైస్త్వవుడవైన నాటి నుండి నీ జీవితము ఎలా మార్పు చెందినదో తెలియ జేయుడి.

రక్షణను గూర్చి ఇతరులకు తెలియజేయుడానికి మరొక మార్గము వారిని రెండు ప్రశ్నలడుగుట. మొదటిగా, వారు ఈ రాత్రి చనిపోతే పరలోకము వెళ్ళగలరా యని నేను వారిని అడుగుదును. ఈ ప్రశ్నకు జవాబు చెప్పుటకు వారు ఎంత మాత్రమును భయపడరు గాని ఆధ్యాత్మికముగా వారు ఏ స్థితిలో నున్నారో నాకు తెలుస్తుంది. వారు పరలోకం వెళ్ళరని తలచినా లేదా పరలోకమే లేదని నమ్మినా, నేను వారితో మాటలాడబోయే విషయము ఇదే. ఒకవేళ వారు పరలోకము వెళ్ళగలరని నమ్ముతున్నటైతే నేను వారిని రెండవ ప్రశ్న అడుగుదును. నేనెందుకు మిమ్మల్ని పరలోకంలో చేర్చుకొనవలెనని దేవుడు మిమ్మల్ని అడిగినచో మీ సమాధానమేమిటని నేనడిగెదను. ఇది వారి విశ్వాసమెక్కడుందో తెలియజేస్తుంది. అప్పుడు నేను రక్షణ యేసునందు మాత్రమే దొరకునని బైబిల్ తెలియజేస్తుందని వారికి బోధిస్తాను. ఇలా ఆధ్యాత్మిక విషయాలను గూర్చి మాటలాడుటకు ఇది ఒక మంచి ఆరంభము.

**శివ్యరికము: ఇతరులను రక్షణలోనికి నడివించుటకు నూతన క్రైస్తవులకు నేనెలా సహాయం చేయగలను?**

నీవు బోధిస్తున్నవారికి ఈ అధ్యాయములోని సంగతులను తెలియజే యుము. ఇతరులకు యేసును గూర్చి ఎలా చెప్పవలెనో నీవు నేర్చుకున్న సంగతులను గూర్చి మరియు నీ జీవితపు ఉదాహరణలతో వారికి బోధించుడి. యేసునందలి

రక్షణను గూర్చి నీవు ఇతరులతో మాటాలాడుతున్నపుడు వీరిని వెంటతీసుకు వెళ్ళుము. మీ సంఘమందు ఎవరైన ఈ పనిచేయుటలో నేర్పరులై యుండవచ్చును. వారిని వీరితో మాటలాడమని అడగండి.

# 16. ఆధ్యాత్మిక సంరక్షణ

**(రక్షణానంతరము ఇతరులు ఎదుకుటకై నేనెలా సహాయం చేయగలను?)**

ఈ లోకమందు కన్న తమ పిల్లలు బాగుగా ఎదుగు నిమిత్తము వారిని సంరక్షించుట తలిదండ్రులకు సాధారణమైన పనియే. ఆధ్యాత్మికముగాను ఇది వాస్తవము. ఇతరులు, విశేషముగా యేసునందు విశ్వాసమునకై తను నడిపించినవారు ఎదుగునట్లు సహాయము చేయుటకై వీరికి బాధ్యత యున్నది. ఇతరులు తమకేమి చేయుదురాయని గాక ఇతరులకు నేనెలా సహాయం చేయగలనా యని ఆలోచించుట ఒకడు పరిణతి చెందుతున్నాడనుటకు సూచన. నేర్చుకొని ఎదుగుటయను ఈ మార్గము గుండా నీవు ప్రయాణించితివి గనుక ఇతరులకు ఈ సంగతులను నేర్పుతూ యేసునొద్దకు వచ్చిన తరువాత యేసును గూర్చి ఎక్కువగా నేర్చుకొనుచూ వారు ఆలోచించునది మరియు చేయునదంతటిలోను యేసువలెనుండుటకై వారికి సహాయము చేయుట చాలా ప్రాముఖ్యం. యేసు కొరకై జీవించుటలో నీవు నేర్చుకున్న విషయాలను – ఈ పుస్తకములో బోధించబడిన సంగతులను వారికి అందించుటయే నీవు చేయవలసిన పని. ఇతరులు నీకేమి బోధించిరో వారికి నేర్పించుము.

విశ్వాసములో నీకంటే తక్కువ అనుభవము గలవారిని వెదకుడి. ఎవరిని నీవు శిష్యులుగా చేయగలవో దేవున్ని అడగండి. వారిని తెలుసుకొనుటకు ప్రయత్నించండి. వారితో కలిసి వారి కొరకు ప్రార్థించండి. నమ్మకముగా నుండునట్లు వారిని ప్రోత్సహించండి. వారు శ్రమపడుతూ కష్టాలగుండా వెలుతున్నపుడు స్నేహ పూర్వకముగా వారిని ఆదరించండి. మీరు నేర్చుకున్న పాఠములను వారికి నేర్చుడి. వారు ముందుకు కొనసాగునట్లు సహాయం

చేస్తూ వారితో సమయము గడపండి. నీవు నూతన క్రైస్తవుడవై యున్నపుడు ఇతరులు నిన్నెలా చూడవలెనని కోరితివో అలాగే వీరిని చూడుడి (మత్తయి 7:12).

**శిష్యరికము: నేను శిష్యుడిగా చేస్తున్నవాడు ఇతరులను శిష్యులనుగా చేయుటకై నేనెలా వాడికి సహాయము చేయగలను?**

ఈ పద్ధతులన్నిటి గుండా వాడిని నడిపించితివి గనుక వాడును ఇతరులను ఈ పద్ధతుల గుండా తీసుకొని వెళ్ళుటకు ప్రోత్సహించుడి. నీవు శిష్యులుగా చేస్తున్న ప్రతివారు ఇతరులను శిష్యులనుగా చేస్తే వారు కూడా మరి కొందరిని శిష్యులనుగా చేస్తే నూతన విశ్వాసులందరు విశ్వాసములో స్థిరమైన పునాధిని కలిగియుంటారు. వీరందరూ నూతన విశ్వాసులను ఇదే పద్ధతుల గుండా తీసుకు వెళ్ళునట్లు వారికి నీవు ఈ సంగతులను బోధించుము. ఈ శిక్షణలో వారు నీముందు ఇతరులకు బోధించునట్లు అవకాశము కలిగించుము. ఒక సమయాన ఆ శిక్షణనంతటిని తమకు తాముగా నడిపించుటకై వారికే అప్పగించుము. ఆ తరువాతవ ంరికొంతవ ందితోఈ శి క్షణనుఆ రంభించుము.ఎారు ఇతరులను శిష్యులనుగా చేయుటకై నేర్పించుము. ఈ విధముగానే క్రైస్తవ్యము ఒక తరమునుండి మరొక తరమునకు విస్తరించినది, మరియు రాబోయే తరములకు మనము దీనిని ఇలాగే విస్తరింపజేయాలి (2 తిమోతి 2:2, రోమా 1:16-17, మత్తయి 24:14, 28:19-20, మార్కు 16:15).

## ముగింపు

క్రొత్తగా జన్మించిన శిశువును పోలి తిరిగి జన్మించినవారు నూతన జీవితమును ప్రారంభించెదరు. వారు ఆధ్యాత్మిక జీవితము కూడా శారీరక జీవితాన్ని పోలియున్నది. దేవుడే వృద్ధి కలుగజేయువాడని జ్ఞాపకముంచుకొనుము. మనకై మనము ఎదుగలేము గాని దేవుడు మనలను ఎదిగింపజేయునట్లు సరియైన పరిస్థితులను కలుగజేయగలము. రక్షణానంతరము మనము ఎదుగవలెనని సాధారణంగా ఆశించడమైనది రక్షణను సంపాదించుకొనవలెననిగాని లేదా కాపాడుకొనవలెనని గాని మనము యేసు కొరకు జీవించము, కాని ఉచితముగా మనకు దొరికిన విమోచనకు కృతజ్ఞులమై జీవింతుము. దేవుని ఉచిత రక్షణను అంగీకరించుట లేదా తృణీకరించుటయే మన మొదటి తీర్మానము. దీనికి మనం చెల్లించవలసినదేమి లేదు. యేసు సమస్తము మన కొరకు చెల్లించెను. మనము నిరంతరము క్షమించబడి మన పాపములు పూర్తిగా కొట్టివేయబడునట్లు కేవలము మనము దీనిని అంగీకరించవలెను. పరలోకములో మనము నిరంతరము దేవుని యొద్ద జీవించెదము. ఈ ఉచిత రక్షణను అంగీకరించిన తరువాత మనము చేయవలసిన మరొక తీర్మానమున్నది: ప్రతిదినము మనము ఎలా జీవించబోతున్నాము, రక్షణకు ముందున్నట్లు మన కొరకే జీవింతుమా? లేదా తన సేవకులమై మనలను మనము ఆయనకు అప్పగించుకొని యేసు కొరకు జీవింతుమా? భూమిపై మన జీవితాలను ప్రభావితం చేసే దీనికి మనము మూల్యం చెల్లించవలసియున్నది. దీనినే యేసు శిష్యరికము అని పిలిచాడు. రక్షణను మనము ఉచితముగా పొందెదము గాని యేసు కొరకు ప్రతిదినము జీవించుటకై మనలను మనము సమర్పణ చేసుకోవాలి. క్రైస్తవ జీవితమునకు

ఆధారమిదియే. ఈ సమర్పణ కలిగియుండు వరకు ఒకడు ఆధ్యాత్మికముగా ఎదుగలేడు. అయితే ఈ తీర్మానం చేసినపుడు, సమస్తము సరళముగాను లేదా సులువుగాను గడుచునని తలంచకూడదు. శ్రమలు మరియు పరీక్షలు మన విశ్వాసమును దృఢపరచి యేసువలే అంతకంతకు ఎదుగుటకు సహాయము చేయును. సహాయము మరియు ఆధరణకై ఎక్కువగా దేవునివైపు మరలుదుము. క్రీస్తు మాదిరిగా మన జీవన సంబంధమైన శ్రమలకు స్పందిస్తుండగా ఇతరులు దేవుని శక్తిని మనలో కనుగొనగలరు.

క్రైస్తవ జీవితమును వెంబడించుటయనగా ఇదే. ఇది గొప్ప ధన్యత మరియు బాధ్యత కూడాను. నీవు క్రైస్తవుడవు కాకుండా క్రైస్తవ జీవితము కొనసాగించలేవు. కేవలం నీవు క్రైస్తవుడవైనంత మాత్రాన దేవుని కుటుంబములో జన్మించుట నీవు క్రైస్తవ జీవితం కొనసాగించలేవు. నిన్ను నీవే పరీక్షించుకొనుము: నీవు ఆధ్యాత్మిక జీవితమును కలిగియున్నావా? నీ మట్టుకు నీవే గాక యేసు కొరకు జీవించుటకు సమర్పణ కలిగియున్నావా? ఈ జీవిత గురుతులు నీలో కనబడుచున్నవా? నీ ఆధ్యాత్మిక నడత, పోషణ, మరియు సంభాషణలో ఎదుగుతున్నావా? నీ జీవితాన్ని వ్యయం చేయుటలో మంచి మార్గం యేసుకొరకు జీవించుటయే. జీవించుటకు నీకు ఒక్క బ్రతుకే యున్నది, గనుక ఆయనకు ప్రయోజనకరముగా జీవించుము!

# రచయిత గురించి.....

1975లో రెవ. డా॥ జెర్రీ స్కోమయర్ గారు డల్లాస్ థియోలోజికల్ సెమినరీ నుండి మాస్టర్స్ డిగ్రీని, 2006లో డాక్టరేట్ డిగ్రీని పొందారు. ఆయన గత 50 సంవత్సరముల నుండి కాపరిగా తూర్పు, ఆగ్నేయ ఆసియా ఖండములో 2006 నుండి కాపరుల సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆయనను ఈ మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

Email: jerry@christiantrainingorganization.org